గృహ, వాహన అమ్మకం లేదా కొనుగోలు కోసం...
www.eenaduclassifieds.com
ప్రకటన ఉచితం.. సేవలు తక్షణం.

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY

మంచి చదువుల మార్గమిది
ఈనాడు చదువు

కరీంనగర్ 1-8-2019 గురువారం సిటీ సంపుటి 45 సంచిక 353
రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

దారుణం

కాఫీ డే సామ్రాజ్యాధినేత ఆత్మహత్య!

నేత్రావతి నదీ తీరంలో సిద్ధార్థ భౌతికకాయం

కొత్త రుచులకు కార్పొరేట్ సొగసులద్దిన సృజనశీలి జీవితం అర్ధంతరంగా.. విషాదంగా ముగిసింది. చిన్నవయసులోనే వ్యాపార మెలకువలను ఆకళింపుచేసుకుని అంతర్జాతీయ స్థాయికి ఎదిగి కార్పొరేట్ ప్రపంచంలో ఓ మెరుపు మెరిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కేఫ్ కాఫీ డే సామ్రాజ్యాధినేత- సిద్ధార్థ హెగ్డే బంధుబాంధవ్యులను, వేలమంది ఉద్యోగులను కన్నీటి సంద్రంలో ముంచి అనంతలోకాలకు తరలిపోయారు. మంగళూరు శివారు నేత్రావతి నది ఒడ్డున ఆయన మృతదేహం దొరికింది. నలుపు జీన్స్ ప్యాంటు, బూడ్లు ధరించిన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు జాలర్లు బుధవారం తెల్లవారుజామున పోలీసులకు సమాచారం అందించారు. అదృశ్యమవడానికి ముందు సిద్ధార్థ ధరించిన నల్ల రంగు టీ షర్టు ప్రవాహ తాకిడికి కొట్టుకుపోయిందని గుర్తించారు. జీన్స్ ప్యాంటుతోనే ఆయన పార్థివ శరీరం కనిపించింది.

...వివరాలు 2లో

మొత్తం అప్పులు:	రూ.6,500 కోట్లు
ఐటీపల తీర్చినవి:	3,000 కోట్లు
మిగిలిన అప్పు:	3,500 కోట్లు
ఆస్తుల విలువ:	8,600 కోట్లు

అప్పులు చంపేస్తున్నాయా?
వివరాలు బిజినెస్ పేజీలో

సిద్ధార్థ మరణంపై సందేహాలెన్నో.. 6లో
- ఒత్తిడే కారణమా? • సేవాభావమూ నష్టాలబాట పట్టించిందా?

కొత్త నీరొచ్చింది

- కృష్ణాలో నిలకడగా ప్రవాహం
- గోదావరిలో పెరిగిన వరద
- మేడిగడ్డ బ్యారేజీ 57 గేట్ల ఎత్తివేత
- జూరాల వద్ద 1.85 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- పోలవరం వద్ద 6.75 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద నిండుగా ప్రవహిస్తున్న గోదావరి 5లో

దిల్లీ నుంచి పల్లెకు

కేంద్ర ఖాతా నుంచే పంచాయతీ ఖర్చులు

- ఆర్థిక సంఘం నిధుల కేంద్రీకరణ దిశలో కేంద్రం
- రాష్ట్ర ఖజానాకు ఇక కాసులు రానట్లే
- ఇప్పటికే తెలంగాణ నిధులకు కొర్రీలు

ఈనాడు, హైదరాబాద్: కీలకమైన ఆర్థిక సంఘం నిధులు ఇక దిల్లీ గప్‌చుప్‌లోనే ఉండిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటిలా రాష్ట్రాలకు నిధులను పంపటం కాకుండా.. సర్పంచులు చేసే ఖర్చులను తన ఖాతా నుంచి చెల్లించాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో నిధులకు కేంద్రీకరణ విధానం అమల్లోకి వచ్చినట్లే.. రాష్ట్ర ఖజానాకు ఇక సొమ్ములూ అందబోవు. నిధుల వినియోగంలో అవకతవకలను అరికట్టడానికి, పారదర్శకతకు ఈ పద్ధతి దోహదపడుతుందని కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ చెబుతోంది. సంబంధిత ప్రతిపాదనలకు ఆమోద ముద్ర కోసం రాష్ట్రాలకు, కేంద్ర ఆర్థిక శాఖకు పంపింది. కీలకమైన ఆర్థిక సంఘం ఎప్పట్లాగేసారి చేసే సిఫార్సులకు అనుగుణంగా కేంద్రం ఏటా రాష్ట్రాల్లోని పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలకు నిధులను అందజేస్తుంది. ప్రస్తుతం 14వ ఆర్థిక సంఘం సిఫార్సులను అనుసరించి దిల్లీ నుంచి రాష్ట్ర ఖజానాకు నిధులు వస్తుండగా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వమే విభజించి ఆయా స్థానిక సంస్థల ఖాతాల్లో జమచేస్తోంది. 14వ ఆర్థిక సంఘం నిధులు 2015-16లో మొదలుకాగా.. అప్పటి నుంచి కేంద్రం రాష్ట్రాలకు రకరకాల నిబంధనలను విధిస్తూనే ఉంది.

...మిగతా 2లో

ఇంటింటికీ వెళ్లి అమిత్‌షా సభ్యత్వం

50 మందిని చేర్పించనున్న కమల దళపతి

తెలంగాణలో 'క్రియాశీల' సభ్యుడిగా భాజపా అధ్యక్షుడు

16 లేదా 17న రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఒకచోట 2లో

ఓటర్ల జాబితా సవరణకు శ్రీకారం

అక్టోబరు 10న ముసాయిదా.. జనవరిలో తుదిజాబితా 2లో

డిస్కంలకు అండగా ఉంటాం

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ పెయిడ్ మీటర్ల ఏర్పాటు

- లేఅవుట్లలో ఇక నుంచి విద్యుత్ అవసరాలకు స్థలాలు
- 1000 మెగావాట్ల సౌరవిద్యుత్ కొనుగోలుకు టెండర్లు
- వంగిన స్తంభాలు, లైన్లను సరిచేయడానికి వారం పాటు విద్యుత్ వారోత్సవాలు
- విద్యుత్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ సంపజీ సంస్థ(డిస్కం)లను ఆర్థిక విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. విద్యుదుత్పత్తి, సంపజీ, సరఫరాలో అద్భుత పనితీరుతో దేశానికే ఆదర్శంగా నిలిచిన విద్యుత్ సంస్థలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్‌శాఖపై బుధవారం ప్రగతిభవన్‌లో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉన్నతాధికారులు నర్సింగరావు, రామకృష్ణారావు,

...మిగతా 2లో

భద్రాద్రి జిల్లాలో ఎన్‌కౌంటర్

లింగన్న

- న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ జిల్లా కార్యదర్శి లింగన్న మృతి
- పోలీసులపై ప్రజల రాళ్ల దాడి, గాలిలోకి కాల్పులు
- మావోయిస్టుల ప్రధాన కొరియర్ అరెస్టు 3లో

కొత్త అసెంబ్లీ భవనం నిర్మిస్తే తప్పేంటి?

పిటిషనర్లను ప్రశ్నించిన హైకోర్టు

ఎర్రమంజిల్ కూల్చివేతపై కొనసాగుతున్న వాదనలు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత అసెంబ్లీ భవనం అవసరాలకు అనుగుణంగా లేదని, భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొత్త భవనాన్ని నిర్మించాలంటోందని, ఇందులో తప్పేముందో చెప్పాలని పిటిషనర్లను బుధవారం హైకోర్టు ప్రశ్నించింది.

...మిగతా 2లో

విద్యార్థినిని తరలించేందుకు గిచ్చుతున్న కానిస్టేబుల్ పరమేశ్

ఇతడే ఆ కానిస్టేబుల్

వైద్య విద్యార్థినిపై పోలీసు దుశ్చర్య

- ధర్నా చేస్తున్న యువతిని గిచ్చి, కాలితో తొక్కిన కానిస్టేబుల్
- వివాదం రేగడంతో చర్యలు తీసుకుంటామన్న ఉన్నతాధికారులు 2లో

ఇదీసంగతి!

సెల్ఫీతో.. సేవలు

- సరికొత్త ప్రయోగానికి సిద్ధమైన రవాణా శాఖ
- టీయాప్ ఫోలియోతో అనుసంధానానికి కసరత్తు
- తొలి దశలో 30 సేవలకు అమలు యోచన

ఈనాడు, హైదరాబాద్: డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలంటే రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లి పాటో దిగాలి. పాత వాహనం తాలూకు పత్రాలు మరో పేరు మీద బదిలీ చేయించుకోవాలన్నా ఇదే తంతు. ఈ అవస్థలకు ముగింపు పలకాలని, నేటి తరం ఆకాంక్షలకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. టీయాప్ ఫోలియో సాయంతో ఇంట్లో నుంచే పాటో అప్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించబోతోంది. రోజుకు సగటున పది వేల మంది వరకు వివిధ సేవల కోసం రవాణా శాఖ కార్యాలయాలకు వస్తుంటారు. ఈ క్రమంలో దళారులను ఆశ్రయిస్తున్నారు. పలితంగా శాఖలో అవినీతి వేళ్లూనుకుంది. ప్రజలు

...మిగతా 2లో

ప్యారాచూట్ శుద్ధత ఇప్పుడు మరింత విలువైనది
ఇక లూజ్ కొబ్బరి నూనె ఎందుకు?

లూజ్ కొబ్బరి నూనె 8/10 రేట్లు కలుషితంగా ఉండి, అపాయకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది*. మరియు 25 రాష్ట్రాలలో, ప్రభుత్వం ద్వారా నిషేధించడం జరిగింది^.

ప్యారాచూట్ అత్యుత్తమ కొబ్బరికాయలతో తయారుచేయబడుతుంది మరియు 27 నాణ్యమైన పరీక్షలతో కొనసాగి, ప్రతి సారి 100% స్వచ్ఛమైన కొబ్బరి నూనె అందిస్తుంది.

ఇప్పుడు ప్యారాచూట్ శుద్ధత మరింత ఆకర్షణీయంగా- ప్రతి 175 మి.లీల బాటిల్‌తో సంతూర్ సబ్బు ఉచితం^.

*15 రాష్ట్రాల నుంచి సేకరించిన సేంపల్స్ నుంచి 85% లూజ్ కొబ్బరి నూనె సేంపల్స్‌లో కలుషితాలు దొరికాయని కన్స్యూమర్ వాయిస్ ప్రచురించిన నివేదిక ఆధారంగా. ^ఎఫ్ఎస్ఎస్ (అమ్మకాల నిషేధం మరియు పరిమితులు) నియమావళి 2011 యొక్కనీయమావళి 2.3.15 (1) (బి) ప్రకారం, ఈ నిషేధాన్ని మహారాష్ట్ర, తమిళనాడు మొదలగు రాష్ట్రాలలో విధించడం జరిగింది. ^ఈ ఆఫర్ కేవలం 175 మి.లీల ప్యారాచూట్‌కే వర్తిస్తుంది- 48 గ్రా.ల సంతూర్ సబ్బు ఉచితంగా. 10 ఉచితంగా. ఎంపికచేయబడిన వ్యత్యాసాలు మరియు బిట్‌లెట్స్‌లో పరిమిత స్టాక్ ఆఫర్. ఈ ఆఫర్ లేకుండా కూడా ప్యాక్స్ దొరుకుతాయి.

దారుణం

మంగళూరు, చిక్కమగళూరు, న్యూస్‌టుడే: కేఫ్ కాఫీడే అధినేత వి.జి.సిద్ధార్థ బౌతికకాయం బుధవారం ఉదయం లభించింది. ఈ దుర్ఘటనను ఆత్మహత్యగా పోలీసులు నిర్ధరించారు. బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో నేత్రావతి నదిలో హొయ్గె బజార్ (మంగళాదేవి ముళిహిత్లు) బస్‌గద్దల తయారీ యూనిట్ సమీపంలో సిద్ధార్థ బౌతికకాయాన్ని జాలర్లు గుర్తించారు. ఈ విషయాన్ని వారు తమకు ఫోన్ చేసి చెప్పారని మంగళూరు నగర పోలీస్ కమిషనరు నందీప్ పాటిల్ వెల్లడించారు. పోలీసులు, జిల్లా యంత్రాంగం, మాజీ మంత్రి యు.టి.ఖాదర్ తదితరులు అక్కడికి చేరుకుని ఆ బౌతికకాయం సిద్ధార్థదేనని తేల్చారు. వెన్‌లాక్ ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం సిద్ధార్థ స్వస్థలం చిక్కమగళూరు జిల్లాకు తరలించారు.

బుధవారం ఉదయం నేత్రావతి నది ఒడ్డుకు కొట్టుకువచ్చిన సిద్ధార్థ బౌతికకాయం

సిద్ధార్థ మృతదేహం వద్ద రోదిస్తున్న ఆయన కుటుంబసభ్యులు

అలుపెరుగని గాలింపు

సోమవారం సాయంత్రం సిద్ధార్థ అదృశ్యమైన పుట్టి నుంచి వందల మందితో గాలింపు మొదలైంది. చీకటిపడటంతో ఆ రోజు రాత్రి గాలింపును నిలిపివేసిన పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు మంగళవారం ఉదయం నుంచి మళ్లీ వెతుకులాట ప్రారంభించారు. తొక్కిట్టు ప్రాంతం వద్ద నేత్రావతి నదిలో ఎని మిదో నెంబరు పిల్లర్ వద్ద సోమవారం రాత్రి ఎవరో వ్యక్తి సీటీలో దూకినట్లు ఓ జాలరి సమాచారం ఇవ్వడంతో ఆ ప్రాంతంలో గాలింపు కొన సాగించారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత గాలింపు ఆపేసి బుధవారం తెల్లవారుజామున తిరిగి ప్రారంభించారు. హొయ్గెబజార్ వద్ద సిద్ధార్థ బౌతికకాయం లభించిందనే సమాచారంతో వెయి కుటాల ముగిసింది.

చేతనహళ్లికి తరలింపు

మరణోత్తర పరీక్షల అనంతరం అభిమానుల ఆక్రందనాల నడుమ సిద్ధార్థ బౌతికకాయాన్ని చిక్కమగళూరు జిల్లా మూడిగెరె తాలూకా చేతనహళ్లికి తరలించారు. మార్గమధ్యలో వందలాది మంది ప్రజలు నివాళులు అర్పించారు. సిద్ధార్థ ఇక లేరనే విషయం తెలిసి కాఫీ యూనిట్లలో పనిచేసే సిబ్బంది నిర్ఘాంతపోయారు. తమకు ఉపాధి కల్పించిన ఆదర్శాంధవుడు ఇక లేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోయారు. సిద్ధార్థ మృతితో ఆయన సంస్థ లస్తొంటికే బుధవారం సెలవు ప్రకటించారు.

కన్నీటి వీడ్కోలు.. తరలివచ్చిన ప్రముఖులు

కాఫీకి అంతర్జాతీయంగా ప్రచారకర్తగా వ్యవహరించిన సిద్ధార్థ బౌతికకాయాన్ని చివరిసారిగా దీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మంగళూరు వెన్‌లాక్ ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం రోడ్డు మార్గంలో చిక్కమగళూరు తీసుకొచ్చారు. చిక్కమగళూరు- కడూరు మార్గంలో సిద్ధార్థకు చెందిన ఏటీసీ క్యూరింగ్ యూనిట్ ప్రాంగణంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. అప్పటికే సిద్ధార్థ భార్య మాళవిక, తనయులు అమర్త్య, ఇషాన్, మామ ఎస్.ఎం.కృష్ణ (మాజీ ముఖ్యమంత్రి), అయన భార్య (ప్రేమ, ఇతర కుటుంబసభ్యులు బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో చిక్కమగళూరు చేరుకున్నారు. అల్లుడి బౌతికకాయాన్ని మామగానే ఎస్.ఎం.కృష్ణ కన్నీరుమున్నీరుగా విలపించారు. మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ముఖ్యమంత్రి యడియూరప్ప వచ్చి సిద్ధార్థ బౌతికకాయానికి నివాళులర్పించారు. ఎస్.ఎం.కృష్ణకు సాంత్వన పలికేందుకు మాటలు రావడం లేదని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కుమార స్వామి, మాజీ ఉపముఖ్యమంత్రి ఆర్.అశోక్, మాజీ మంత్రులు డి.కె.శివకుమార్, కె.జె.జార్జ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. సిద్ధార్థను కడసారి చూసేందుకు తరలివచ్చిన వేలాది మంది అభిమానులు, వరునలో వంపుతూ మాజీ మంత్రి యు.టి.ఖాదర్ అక్కడ ఓ సుచ్చుంద కార్యక్రమాన్ని వ్యవహరించారు. సిద్ధార్థకు అత్యంత ఇష్టమైన పూర్వీజల నాటి ఐదిటి సమీపంలోనే ఆయన అంత్యక్రియల్ని నిర్వహించారు.

దర్యాప్తు జరగాలి: మనీష్ తివారీ

దిల్లీ: సిద్ధార్థ మరణం అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ బుధవారం లోక్‌సభలో ప్రస్తావించారు. ఆయన మరణానికి దారితీసిన పరిస్థితులపై విస్తృత దర్యాప్తు జరగాలని డిమాండ్‌చేశారు. ఆదాయపు పన్ను విభాగం అధికారుల వేధింపులే అందుకు కారణమై ఉండొచ్చని అన్నారు. ఇది చాలా సున్నితమైన, తీవ్రమైన అంశంగా ప్రభుత్వం గుర్తించాలని తివారీ కోరారు.

తనయుడి మరణవార్త తెలుసుకోలేని దైన్యం..

మైసూరు, న్యూస్‌టుడే: తనయుడి ఆకాల మరణం గురించి తెలియని దయనీయ స్థితి సిద్ధార్థ తండ్రి గంగయ్య హొగ్డేది. ఇటీవల ఆయన కిందపడటంతో తీవ్ర ఆనారోగ్యానికి గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మైసూరు లోని గోపాలగౌడ ఆసుపత్రిలో వసీయారో చిలిత్స చేయిస్తున్నారు. సిద్ధార్థ మరణం గురించి ఆయనకు తెలియడని కుటుంబసభ్యులు చెప్పారు.

వైద్య విద్యార్థినిపై పోలీసు దుశ్చర్య

ఈనాడు, హైదరాబాద్: ధార్మినాల్ వద్ద ఉన్న ఆయుర్వేద కళాశాలను తరలించవద్దంటూ ధర్నా చేస్తున్న విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు హద్దులు దాటి ప్రవర్తించారు. బుధవారం మధ్యాహ్నం ధార్మినాల్ సమీపంలో ధర్నా చేస్తున్న వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారని, ఆ సమయంలో ఓ విద్యార్థినిపై కానిస్టేబుల్ అనుచితంగా ప్రవర్తించారు. రోడ్డుపై పైరాయించిన విద్యార్థినులను చెదరగొట్టి వ్యాన్‌లో ఎక్కించేందుకు మహిళా కానిస్టేబుళ్లు లీవ్‌లుగా ప్రయత్నించారు. పలితం లేకపోవడంతో అక్కడే మఫ్టీలో ఉన్న కానిస్టేబుల్ పరమేశ్ ఒక విద్యార్థినిని కాలుతో తొక్కి.. గట్టిగా గిచ్చాడు. బాధతో విలవిలలాడుతూ ఆ విద్యార్థిని ఏడ్చింది. వెంటనే మహిళా కానిస్టేబుళ్లు ఆమెను అక్కడి నుంచి తరలించారు. కానిస్టేబుల్ విద్యార్థినిని గిచ్చుతున్నప్పుడు అక్కడున్న విద్యార్థులు తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తక్షణం ఆ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఘటనపై దక్షిణ మండలం డీసీపీ అంబర్ కిషోర్ ఝా స్పందించారు. వీడియోను పరిశీలించి తగిన వర్యలు తీసుకుంటామని వెలిక రులకు తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ వీడియోను చిత్రీకరించారని, మహిళలు, యువతులంటే పోలీసులకు ఎంతో గౌరవం ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీ భద్రత సందర్భంగా పోలీసులు కొన్ని సంద ర్భాల్లో ఇలా ప్రవర్తించే అవకాశాలుంటాయని, వాస్తవాలు తెలుసుకున్నాక చట్టపరమైన చర్యలు చేపడతామని వివరించారు. ఓ ఉన్నతాధికారి సైతంవిద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలొచ్చాయి.

దిల్లీ నుంచి పల్లెకు

(ముదిటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఖజానాకు సొమ్ము చేరిన 15 రోజుల్లోగా దానిని పంచాయతీలకు జమచేయాలంటూ తాజాగా నిబంధనను విధించిన కేంద్రం.. అలా 15రోజుల్లో ఇవ్వినట్లుగా తనకు ధ్రువీకరణపత్రాలను పంపలేదని 2016-17లో చాలారోజులు తెలంగాణకు రావాల్సిన నిధులను నిలిపివేసింది. ఇటువంటి నిబంధనను తెచ్చినప్పటికీ.. రాష్ట్రాలు తమ ఆవసరాలకు అర్థిక సంఘం సొమ్మును ఉపయోగించుకొంటున్నాయని కేంద్రం భావిస్తోంది. తాజాపత్రంలో రాష్ట్రాలకు పంపే బడులు నేరుగా తన ఖాతాలోనే ఆ సొమ్ము నంతా ఉంచాలని యోచిస్తోంది.

అమలయ్యేది ఇలా..

జనాభా, మరికొన్ని అంశాల ఆధారంగా ఏ పంచాయతీకి ఎంతమేర నిధులివ్వాలనేది ఇప్పటి మాదిరిగానే రాష్ట్ర ఆధికారులు లెక్కగట్టనున్నప్పటికీ.. సొమ్ము మాత్రం ఆయా పంచాయతీల ఖాతాలకు వారు జమచేయ లేరు. సొమ్ము కేంద్ర పంచాయతీరాజ్‌శాఖకు చెందిన నోడల్ ఖాతాలో ఉంటుంది. ఏ పంచాయతీకి ఎంత మొత్తమనేది ముందుగానే తెలుస్తుంది కనుక అక్కడి పాలకవర్గాలు తమకు నిర్దేశించిన పైకాన్ని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు. ఇలా వినియోగించేటప్పుడు కేంద్ర నోడల్ ఖాతాకు.. పంచాయతీల నుంచి ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ అనగరమవుతుంది. కేంద్రం తన నోడల్ ఖాతా నుంచి నిధులను అండజే నే విధానాన్ని ఇప్పటికే ఉపాది హామీ పనే సహా కొన్ని పథకాలు అమలు చేస్తోంది. వీటిలో మంచి ఫలితాలు వచ్చిన దనే ఆర్థిక సంఘం నిధులకూ ఇదే పద్ధతి చేపట్టాలని భావిస్తున్నట్లుగా ఇటీవల రాష్ట్రాలతో నిర్వహించిన సమావేశంలో కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ వెల్లడించింది. తద్వారా పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతా యని, పంచాయతీలు డిజిటల్ ప్రక్రియలోకి ప్రవేశించటం వల్ల అభివృద్ధి పనులు సత్వరం చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొంది. నోడల్‌ఖాతాలోని సొమ్ము ను వచ్చే వడ్డీని పంచాయతీలకు సమానంగా పంచడమనీ తెలిపింది. ఖజనాలో కొత్త పద్ధతికి అంగీకారాన్ని తెలపాలని.. అభిప్రాయాలూ చెప్పాలని రాష్ట్రాలకు సూచిం చింది. దీనిని ఆమోదముద్ర వేయాల్సిందిగా కేంద్ర ఆర్థిక శాఖమ కోరింది.

అర్థికసంఘం సిఫార్సులను వివిధ కారణాలతో ఇప్పటికే కేంద్రం తొక్కిపెడుతూనే ఉంది. తెలంగాణలోని పంచాయతీలకు 2015-20 మధ్య బడ్జెట్‌లో నూల, మనీలు ఆదరణ్రాంట్ల రూపంలో రూ.5,374కోట్లను ఇవ్వాలని 14వ ఆర్థిక సంఘం సిఫార్సు చేయగా ఇంతవరకు రూ.3,481 కోట్లు అందాయి.

సెల్ఫీతో.. సేవలు

(ముదిటి పేజీ తరువాయి)

కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేని విధానాన్ని అవిష్కరించడం ద్వారా మాత్రమే శాఖలో పారదర్శకత సాధించడంతోపాటు, అవినీతిని తగ్గించగలమని రహదారులు-భవనాలు, రవాణా శాఖల మంత్రి మేముల ప్రశాంత్‌రెడ్డి భావించారు. 'టీయాప్ పోలియో' పేరుతో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నూతన వ్యవస్థతో అనుసంధానం కావాలని అధికారులను ఆదేశించారు. దీనిపై అధ్యయనం చేయాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సునీశర్మకు సూచించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా దశల వారీగా అనుసంధానం చేయవచ్చు అని అధికారులు నిర్ధారించుకున్నారు.

"రెండు దశల్లో సేవలను టీయాప్ పోలియోతో అనుసంధానం చేయాలని నిర్ణయించాం. తొలి దశలో 30 సేవలను అనుసంధానిస్తాం. అధ్యయనం చేసిన మీదట రెండో దశలో వాహనాల రిజిస్ట్రేషన్, రుణంతో వాహనం తీసుకున్నప్పుడు జరిగే ప్రక్రియ (ప్రైవేటుకేసు) తదితర సేవలకు కూడా అమలు చేస్తాం" అని ఆ శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

అనుసంధానం ఇలా

- ఆ యాప్‌ను ప్లాస్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ఉన్న ఫోటు నుంచే యాప్‌లోని కెమెరా సాయంతో సెల్ఫీ తీసుకుని, దాన్ని దరఖాస్తుతో పాటు ఆప్‌లోడ్ చేయాలి.(గతంలో తీసుకున్న ఫొటోను కెమెరా ముందు ఉంచి క్లిక్ చేసేందుకు ప్రయత్నిస్తే యాప్ తిరస్కరిస్తుంది. అప్‌టిఖ్యుడు(ధ్రువీ) తీసుకుంటేనే అనుమతిస్తుంది)
- ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు సహా ఇతర సేవల కోసం గతంలో రవాణా శాఖ కార్యాలయంలో దిగిన ఫొటోలను, తాజా ఫొటోతో యాప్ సరిపోల్చుకుంటుంది. వయసు రీత్యా ముఖ కవళికల్లో వచ్చేమార్పులను కూడా యాప్ పరిశీలిస్తుంది. కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ విధానంలో ఇదంతా క్షణాల్లో జరిగిపోతుంది.
- అన్నీ సరిపోలితే తక్షణం దరఖాస్తుకు ఆమోదం తెలుపుతుంది.
- అన్ని అనుమతుల తర్వాత సంబంధిత ప్రువ పత్రం దరఖాస్తుదారులకు తొలుత ఆన్‌లైన్‌లో పంపుతారు. తర్వాత ఇంటికే పంపిస్తారు.

కార్యాలయాలకు రానక్కరలేదు

ఏ.రామేష్, రవాణా శాఖ సంయుక్త కమిషనర్

రవాణా శాఖలో ప్రస్తుతం 60 రకాల సేవలు అందుతున్నాయి. అందులో 50 సేవలకు ప్రస్తుతం ఆన్‌లైన్ విధానం అమల్లో ఉంది. అయినప్పటికీ ఫొటోలు దిగడం కోసం వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లక తప్పడం లేదు. రానున్న రోజుల్లో ఏ పని కోసమూ ప్రజలు కార్యాలయాలకు వెళ్లిన అవసరం లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే టీయాప్ పోలియో వ్యవస్థను వినియోగించుకునేందుకు కసరత్తు చేస్తున్నాం. సంబంధిత ప్రతిపాదనలను త్వరలోనే ప్రభుత్వానికి పంపేందుకు కసరత్తు చేస్తున్నాం.

ద.మ.రైల్వేకు 4 విభాగాల్లో జాతీయస్థాయి బహుమతులు

ఈనాడు, హైదరాబాద్: నాలుగు విభాగాల్లో సమర్థ పనితీరుతో దక్షిణమధ్య రైల్వే జోన్ 2018-19కి సంబంధించి జాతీయస్థాయి పురస్కారాలు గెలుచుకుంది. సరకు రవాణా, మానవ వనరుల నిర్వహణ, సివిల్ ఇంజినీరింగ్, స్టోర్స్ విభాగాల్లో ఈ మనక సాధించింది. అధికారుల తో ఆవార్డులను ముంబయిలో మంగళవారం జరిగిన 64వ రోర్యాడ్ ప్రదానం చేసింది. జోన్ చరిత్రలోనే ద.మ. రైల్వే అత్యధికంగా 122.51 మిలియన్ టన్నుల సరకు రవాణా చేసింది. 30 లక్షల మంది ప్రయాణికులిచ్చి గమ్యస్థానాలకు చేర్చి ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ షీల్డును సొంతం చేసుకుంది. రూ.340 కోట్ల మేరకు ప్రైవేట్ చిత్రకాలతో స్టోర్స్ విభాగంలోనూ ద.మ. రైల్వే జోన్ ముందు నిలిచింది. నిర్ణిత గడువు కంటే ముందుగానే, కావలా లేని లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడం ద్వారా ఇంజినీరింగ్‌లో కూడా షీల్డు అందుకుంది సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విదేశీ విద్యకు నేడు ఇంటర్వ్యూలు

ఈనాడు, హైదరాబాద్: అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో భాగంగా 2019-20 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ కేటగిరీ అభ్యర్థులకు గురువారం మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని ఎస్సీ సంక్షేమశాఖ సంచాలకుడు కరుణాకర్ తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణకు శ్రీకారం

- **అక్టోబరు 10న ముసాయిదా.. జనవరిలో తుది జాబితా**

ఈనాడు, హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. రెండు దశల్లో ఈ ప్రక్రియను చేపట్టాలని ఈసీ నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి రజత్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు..

- జాబితాలోని మృతిచెందిన ఓటర్లను తొలగించడంపైనా దోషాలను తెలిదశలో తొలగిస్తారు. ఈ ప్రక్రియ ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతుంది.
- జాబితాలో దోషాలను సరిచేయించుకునేందుకు ప్రువపత్రాలతో ఎన్వీఎస్పీ పోర్టల్, యాప్, ఓటర్ల సహాయ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్‌లలో దరఖాస్తు చేసుకోవచ్చు. వాటిని సెప్టెంబరు ఒకటి నుంచి 30వ తేదీ వరకు పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేస్తారు.
- రెండో దశలో సమీకృత ముసాయిదా ఓటర్ల జాబితాను అక్టోబరు 10న ప్రకటిస్తారు. ఆ రోజు నుంచి నవంబరు 30వ తేదీ వరకు మార్పులు, చేర్పులు, అభ్యంతరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- "డిసెంబరు 15వ తేదీలోగా పిర్యాదులను పరిష్కరిస్తాం. అదే నెల 28న ఎన్నికల సంఘం ఆమోదానికి పంపుతాం. డిసెంబరు 31న జాబితాను ముద్రిస్తాం. దీని ఓటర్ల జాబితాను జనవరి ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోగా ఎన్రికల సంఘం నిర్వహించిన మేరకు ప్రక టిస్తాం" అని రజత్‌కుమార్ పేర్కొన్నారు.

ఇంటింటికీ వెళ్లి అమిత్‌షా సభ్యత్వం

ఈనాడు, హైదరాబాద్: కమల దళపతి అమిత్‌షా తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా పటిష్ఠం చేయడంపై దృష్టి సారించారు. రాష్ట్రంలో బాజపా సభ్యత్వాల్ని భారీగా పెంచాలని ఇప్పటికే రాష్ట్ర పార్టీకి స్పష్టం చేసిన ఆయన స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. గుజరాత్‌లో సాధారణ సభ్యత్వం ఉండగా.. తెలంగాణ నుంచి పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సభ్యత్వం రావాలంటే ముందు 50 మందిని పార్టీలో చేర్పించాలి. దీనికోసం అమిత్‌షా ఈనెల 16 లేదా 17వతేదీన రాష్ట్ర పర్యటనకు రానున్నారు. రాష్ట్రంలో బాజపాకు 18 లక్షల సభ్యత్వం ఉంది. కొత్తగా 12 లక్షలమందిని చేర్పించి దాన్ని 30 లక్షలకు తీసుకెళ్లాలని పార్టీ తొలుత అనుకుంది. ఇప్పుడ బాజపా బలపడేందుకు ఈ లక్ష్యం చాలదని.. కొత్త సభ్యత్వాల్ని 18 లక్షలు చేయించాలని అమిత్‌షా రాష్ట్ర పార్టీకి నిర్దే శించారు. జులై 6న దేశవ్యాప్తంగా ప్రారంభమైన బాజపా సభ్యత్వ నమోదులో తొలిరోజునే హైద రాబాద్‌ను వదిగా కమలదళపతి తెలంగాణకు తాసిస్తున్న ప్రాధాన్యం పార్టి శ్రేణులకు సంకే తాలు పంపించాయి. తాజాగా రాష్ట్రంలో బాజపా క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని ఆయన నిర్ణ యించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంటిం టికీ వెళ్లి 50 మందిని బాజపాలో అమిత్‌షా చేర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత రూ.100 చెల్లించి క్రియాశీల సభ్యత్వం తీసుకుంటారు. ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఒకటో నిర్వహించేందుకు బాజపా రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి ధర్మారావు, సహ ఇన్‌చార్జి కాసం వెంకటేశ్వర్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇప్పటివరకు 6 లక్షలు

జులై 6 నుంచి 30 వరకు కొత్తగా 6 లక్షల మంది పార్టీలో చేరినట్లు బాజపా వర్గాలు సమాచారం. కరీంనగర్, అదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో అత్యధికంగా 45 వేల మంది చొప్పున కొత్త సభ్యులు చేరారు. మరో 12 లక్షల మందిని చేర్పించాలని పార్టీ నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆగస్టు 1-7 వరకు జరిగే ప్రత్యేక డ్రైవ్‌లో భారీగా సభ్యత్వాలు చేసేందుకు బాజపా ఏర్పాట్లు చేస్తోంది. పూర్తిగా వారంపాటు అందులో పాల్గొనేందుకు 7 వేల మంది పార్టీ విస్తారక్‌లు బాజపా రంగంలోకి దించబోతోంది. బుధవారం మొదలైన ప్రత్యేక సభ్యత్వ నమోదుపై రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ సమీక్షించారు.

సేవా కార్యక్రమం కాదు!

వివాహమంటే.. అది సేవా కార్యక్రమమేం కాదు. పెళ్లికి బప్పుకోవటమంటే సవరణలకు అంగీకరించటమూ కాదు. ఒక స్త్రీనీ, పురుషుడునీ తన కోసం తాను కొరుకునే సొకర్యం అది.

– మహాత్మా గాంధీ

గిరిజన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించే దిశగా తెలంగాణ సర్కార్ల కృషి చేపట్టింది. వెనుకబడిన ప్రాంతాల్లో ఎంపిక చేసిన గిరిజన విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ నేతృత్వంలో పారామెడికల్, నర్సింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. గిరిజన సంక్షేమ శాఖ అధ్యర్యంలో ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు. శిక్షణ కాలంలో వసతి, ఉపకార వేతనం, రవాణా తదితర సౌకర్యాలు కయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. కేంద్రీయ ఆర్గన్ కంబాల సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి, గిరిజన సంక్షేమ కమిషనర్ క్రిస్టినాఎ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

S.I & కానిస్టేబుల్స్
ఇంకొక సారి ఆఫర్మింగలో
NEW BATCH on 5-8-19
Separate Batch for TM/EM
G.S / Group-2 Faculty తో ప్రారంభము
ఆర్కే భట్ల
ఇంటర్నేషనల్స్ ఆకాడమీస్
3rd Floor, Near Signals, Above ANDHRA BANK, OSMN, HYD.
6305056616 / 6305054993

S.I & కానిస్టేబుల్స్
S.I. కానిస్టేబుల్స్ ఫలితాలలో అత్యధిక ర్యాంకులు, ఫలితాలు సాధించిన ప్రాంతమే భాగ్యనగర్ బ్రాంచ్ మొట్టమొదట
భాగ్యనగర్ బ్రాంచ్ ఎక్కడ ఉన్నది: ఫలక్‌నుమా, చంద్రాయణగుట్ట, హైదరాబాద్
చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
040-66338639, 040-24064477

కొత్త అసెంబ్లీ భవనం నిర్మిస్తే తప్పేంటి?

(ముదిటి పేజీ తరువాయి)

పంజాబ్-హరియాణా విభిపొయినప్పుడు అమృత్‌సర్, పాటియాలా వంటి నగరాలున్నప్పటికీ కొత్తగా చండీగఢ్ నిర్మాణాన్ని చేపట్టారన్న విషయాన్ని ప్రస్తావించింది. హోపాల్‌లోనే మనంగా ఉండాలన్న లక్ష్యంతో జయవురలో గోపురం ఆకారంలో ఆసెంబ్లీని అద్భుతంగా నిర్మించారని వ్యాఖ్యానించింది. తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటాన్ని స్వాతంత్ర్య పోరాటంతో పోల్చలేంగానీ, ప్రత్యేక గుర్తింపు కోసం ఆ స్ఫూర్తితోనే పోరాటం జరిగిందని వ్యాఖ్యానించింది. పోరాడి సాధించుకున్న కొత్త రాష్ట్రంలో తెలంగాణ గౌరవానికి ప్రతీకగా కొత్త భవనం నిర్మించుకుంటే తప్పు ముందని వ్యాఖ్యానించింది. కొత్త రాష్ట్రం కొత్త భవనాన్ని ఎందుకు నిర్మించకూడదో చెప్పాలని ప్రశ్నించింది. దీనిపై పిటిషనర్ తరపు న్యాయవాదులో ఒక దైన బి.నళినికుమార్ సమాధానమిస్తూ కొత్త భవనాన్ని ఖాళీ స్థలాల్లో నిర్మించుకోవచ్చని, వారసత్వ కట్టడాలను కూల్చి నిర్మించడంపై అభ్యంతరాలున్నాయన్నారు. చట్టసభల సూతన సముదాయం నిమిత్తం ఎర్రమంజిల్ భవనాన్ని కూల్చివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ కొనసాగించింది. పిటిషనర్‌లో ఒకరైన డెక్కన్ ఆర్కియలాజికల్ అండ్ కల్చరల్ రీసర్చ్ అన్ స్టిట్యూట్ ప్రతినిధి కె.జితేంద్రబాబు తరపు న్యాయవాది వాదనలు కొనసాగిస్తూ.. హెచ్‌ఎండీయే చట్టం ప్రకారం ఎర్రమంజిల్ భవనాలు వారసత్వ కట్టడాల పరిధిలోకే వస్తాయన్నారు. వారసత్వ కట్టడాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రాజ్యాంగంలోనే స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఒకే అంశానికి సంబంధించి రెండు భిన్నమైన చట్టాలున్నప్పుడు ఏ చట్టాన్ని అనుసరించాల్సి ఉంటుందని ప్రశ్నించింది. న్యాయవాది సమాధానమిస్తూ.. సాధారణ చట్టం, ప్రత్యేక చట్టం ఉన్నప్పుడు ప్రత్యేక చట్టాన్నే అనుసరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పుడు ఇవ్వ వ్యాజ్యంగా ఉన్న వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని, హెచ్ ఎండీయే చట్టం తన పరిధిలోని కట్టడాలకే వర్తిస్తుందన్నారు. హెచ్‌ఎండీయే ప్రత్యేక చట్టం ఉన్నందున దీని కింద ఎర్రమంజిల్‌కు రక్షణ ఉంటుందని, దానికి సంబంధించి ఏవైనా పనులు చేపట్టాలంటే ముందస్తు అనుమతి అవసరమని తెలిపారు. తన వాదనలను సమర్థించేలా పలు సుప్రీం తీర్పులను అందజేశారు. దీనిపై తదుపరి విచారణ గురువారం కొనసాగనుంది.

సమూనా చిత్రం

తేలియాడే ఫలకాలు.. సౌర వెలుగులు

హైదరాబాద్, న్యూస్‌టుడే: దక్షిణ భారతావనికి విద్యుత్తు వెలుగులు పంచుతున్న పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ పరిశుమ ప్రత్యూమ్నాయ ఇంధన వనరుల దినియోగంలో మరో ముందడుగు వేయనుంది. ఇప్పటికే పరిశుమ సమీపంలో రాజీవ్ రహదారి పక్కన 10 మెగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేస్తుండగా, ఇటీవల 100 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మరో కేంద్రానికి టెండరు దశ పూర్తయింది. పరిశ్రమను ఆనుకొని ఉన్న జలాశయంలో తేలియాడే సౌర పలకాలతో విద్యుదుత్పత్తి చేయనున్నారు. రూ.400 కోట్లతో ఎన్టీపీసీ యాజమాన్యం ఈ సౌర విద్యుత్తు కేంద్రాన్ని నిర్మించనుంది. టెండరు దక్కించుకున్న బీహెచ్ఈఎల్ సంస్థ అధ్యర్యంలో తేలియాడే సౌర పలకాలతో నిర్మాణం చేపట్టనున్నారు. ఏడాది కాలంలో నిర్మాణం పూర్తి చేసేలా ఎన్టీపీసీ యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఎన్టీపీసీ పరిశ్రమ అవసరాల కోసం పాంటు పక్కనే దాదాపు వెయ్యి ఎకరాల బీర్తరులో జలాశయం నిర్మించారు. అందులో దాదాపు 300 ఎకరాల్లో నీటిపై తేలియాడే పలకాలు ఏర్పాటు చేయనున్నారు.

డిస్కంలకు అండగా ఉంటాం

ముస్సిపాలిటీల్లో వైర్‌మన్లకి, కమిషనర్లపై వేటు తప్పదు. పాత బకాయిల్ని ప్రభుత్వమే ఏకమొత్తం పరిష్కారం కింద చెల్లిస్తుంది. ఇక నుంచి ప్రభుత్వ శాఖల కరెంటు బిల్లులను ఆ శాఖలకు

సమస్యల్లేవనే విపక్షాల ఏడుపు

- అరిచి గీపెట్టినా వాటిని పట్టించుకోం
- తెరాస పటిష్ఠ నిర్మాణం, శిక్షణపైనే మా దృష్టి
- రాష్ట్రంలోని 50 లక్షల మంది కార్యకర్తలకు బీమా
- తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- రూ.11.21 కోట్ల ప్రీమియం చెల్లింపు

యునైటెడ్ ఇండియా బీమా సంస్థ అధికారులకు ప్రీమియం తాలూకా చెక్కు అందిస్తున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి తదితరులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మాట్లాడడానికి సమస్యలు లేవని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. అవి ఎంతగా అరిచి గీపెట్టినా పట్టించుకోమన్నారు. తెరాస పటిష్ఠ నిర్మాణం, కార్యకర్తలను సంక్షేమంలను చేయడం, దేశంలోనే అత్యంత క్రమశిక్షణ గల పార్టీగా తీర్చిదిద్దడం తమ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలోని 50 లక్షల మంది తెరాస కార్యకర్తలకు రూ.2లక్షల చొప్పున బీమా చేశామని, బుధవారం నుంచే ఇది అమలులోకి వస్తుందని చెప్పారు. కార్యకర్తలలో ఏ కష్టం రాకుండా ఆదుకుంటామన్నారు. తెరాస కార్యకర్తల జీవిత బీమా ప్రీమియానికి సంబంధించి రూ.11.21 కోట్ల చెక్కును బుధవారం తెలంగాణ భవన్‌లో యునైటెడ్ ఇండియా బీమా సంస్థ అధికారులకు కేటీఆర్ అందజేశారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, పార్టీ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఇతర నేతలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జోగురామన్న, వినయ్ భాస్కర్, ధర్మారెడ్డి, పాంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "ప్రభుత్వాన్ని సీఎం కేసీఆర్ ప్రభావంగా నడుపుతున్నారు. ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ఒక్క విపక్షానికే ఏడుపు ఉంది. మాట్లాడడానికి ఏమీ లేదు. ఎలాంటి ఎన్నికలు వచ్చినా తెరాసదే గెలుపు అని వాటికి అర్థమయింది. గతంలో కొందరు పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కొందరు గడ్డాలు కూడా తీసేది లేదంటూ శపథాలు చేశారు. చివరికి ఏం జరిగిందో చూశాం. మా పార్టీ గ్రామ, మండల కమిటీలను పటిష్ఠం చేస్తున్నాం. కమిటీల ఏర్పాటు తర్వాత కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించబోతున్నాం. త్వరలో పురపాలక సంఘాల ఎన్నికలు రాబోతున్నాయి. వాటి కోసం పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిపక్షాలకు ఏమీ పాలుపోవడం లేదు. ఎన్నికల్లోనే వాటికి సరైన సమాధానం చెబుతాం' అని కేటీఆర్ చెప్పారు.

గవర్నర్‌తో భేటీ

కేటీఆర్ బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయ్యారు. దాదాపు గంట సేపు వీరి మధ్య సమావేశం జరిగింది. గవర్నర్‌ను మర్యాదపూర్వకంగానే కలిశానని కేటీఆర్ చెప్పారు. ఆయన తమకు తండ్రి లాంటి వారని, తరచూ కలుస్తుంటానని అన్నారు.

సిద్ధార్థ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడు వీజీ సిద్ధార్థ మృతి చెందిన తీరు తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. 'కొన్నేళ్ల క్రితం ఆయనను ఓ సందర్భంలో కలిశాను. చాలా స్నేహశీలురుడమైన వ్యక్తి. మృదు స్వభావి. సామ్యుయు' అని ట్విటర్‌లో తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన జీఎస్ఎన్ఎల్ ఉద్యోగి, తండ్రి ఆంజనేయులు తల్లి లక్ష్మిని సన్మానిస్తున్న హేమలత, శేఖర్ గౌడ్ దంపతులు

తండ్రి ఉద్యోగ విరమణ వేడుకకు
కుమార్తె ముఖ్య అతిథి

మెదక్ జడ్పీ అధ్యక్షురాలికి అరుదైన గౌరవం

తూప్రాన్, న్యూస్‌టుడే: తండ్రి పదవీ విరమణ కార్యక్రమానికి కుమార్తె ముఖ్య అతిథిగా హాజరైన అరుదైన సంఘటన బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్‌లో చోటు చేసుకుంది. మెదక్ జడ్పీ అధ్యక్షురాలు హేమలత గౌడ్ తండ్రి ఆంజనేయులు గౌడ్ తూప్రాన్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి. బుధవారం ఆయన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్‌లో ఆ శాఖ ఉద్యోగులు ఆయన సన్మానికి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన కుమార్తె జడ్పీ అధ్యక్షురాలు హేమలత గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచి కంటికి రెప్పలా పెంచిన తండ్రి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావడం జీవితంలో మరచిపోలేనన్నారు. సీఎం జోక్యే ఆశ్చర్యంతోనే ఇలాంటి అరుదైన గౌరవం దక్కిందన్నారు. అనంతరం జడ్పీ అధ్యక్షురాలితో పాటు అది కాయలు, బంధువులు ఆంజనేయులు, లక్ష్మి దంపతులను సన్మానించారు.

వైద్య ఆరోగ్య శాఖలో 1466 పోస్టుల భర్తీకి అనుమతి

ఈనాడు, హైదరాబాద్: వైద్య ఆరోగ్య శాఖలో 1466 పోస్టులకు నేరుగా నియామకాలు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతించింది. గతంలో శాఖాపరమైన నియామక కమిటీ ఆధ్వర్యంలో జర్గ్ చేయడానికి ఇచ్చిన అనుమతుల స్థానంలో కొత్తగా ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సేవల నియామక సంస్థ' ద్వారా భర్తీకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులు, రిజర్వేషన్లు, ఇతర నిబంధనలను అనుసరించాలని స్పష్టం చేశారు.

- మొత్తం పోస్టులే 1364.. వైద్య విద్య సంచాలకులు, ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో ఉన్నాయి. ఇందులో సహాయ ఆచార్యుల పోస్టులు 132, స్పెషల్ గ్రేడుల 656 ఉండగా.. మిగిలినవి పారామెడికల్, ఇతర పోస్టులు.
- ఆయుష్ విభాగంలో 66 పోస్టులకు అనుమతి ఇచ్చారు. ఇందులో 54 యునానీ వైద్యాధికారుల పోస్టులు, 12 ఆయుర్వేద లెక్చరర్ పోస్టులు ఉన్నాయి.
- ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో 36 పోస్టులకు అనుమతించారు. ఆస్పి, చేర్చాల వైద్య విభాగాలకు చెందిన సహాయ, సహ ఆచార్యులు, ఆచార్యులు, సీనియర్ రెసిడెంట్ వంటి అధ్యాపక పోస్టులే ఉన్నాయి.

వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణంలో
మరిన్ని ఆధారాల గుర్తింపు

హైదరాబాద్ గ్రూప్‌లో సోదాలతో వెలుగులోకి..

దిల్లీ: అగస్టావెస్ట్‌లాండ్ వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణంలో ఆదాయపన్ను శాఖ తాజా ఆధారాల్ని గుర్తించింది. ఈ కేసులో ఇంతకుముందే అరెస్టయిన రాజీవ్ సక్సేనాతో సంబంధాలున్న హైదరాబాద్‌కు చెందిన గ్రూప్‌పై చేపట్టిన సోదాల్లో ఈ ఆధారాలు లభించినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) తెలిపింది. సదరు గ్రూప్ ప్రధాన్యంలో యూఏఈ, మాజీ వాయుసేన అధికారులు చేపట్టిన సోదాల్లో స్విట్జర్లాండ్‌లోని యూబీఎస్ బ్యాంకు, సింగపూర్‌లోని డీబీఎస్ బ్యాంకు, అమెరికాలోని సిటిజన్స్ బ్యాంకు, సెయింట్‌కిట్స్‌లోని బ్యాంక్ ఆఫ్ నెవిస్ ఇంటర్నేషనల్ వంటి నాలుగు గుర్తుతెలియని విదేశీ బ్యాంకు ఖాతాల వివరాలను, ప్రీబ్రేక్ వర్ధిన్ బలాంఛ్డ్ నెవిస్ బలాంఛ్డ్ సింగపూర్ వంటి దేశాల్లోని మూడు గుర్తుతెలియని కంపెనీల వివరాలను సేకరించామని, లెక్కతెలియని రూ.45 లక్షల నగదును ఇప్పు చేసి, రూ.3.1 కోట్ల విలువైన ఆభరణాల్ని గుర్తించామని తెలిపింది. హైదరాబాద్‌కు చెందిన ఆ కంపెనీ ఆల్ఫాజియోగా, ప్రమోటర్, సీఏండీ దినేష్ ఆళ్లగా అధికార వర్గాలు పేర్కొన్నాయి. తాజా పరిణామాలపై సదరు కంపెనీ స్పందించలేదు. వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న దుబాయికి చెందిన ఆవరేల్ సక్సేనా ద్వారా సదరు గ్రూప్ దిగుమతుల విషయంలో భారీ స్థాయిలో అధిక ఇన్వాయిస్‌లు చూపినట్లు సీబీడీటీ తెలిపింది. వాటి ద్వారా ఉన్నతమైన హైదరాబాద్ సంస్థకు చెందిన 6 మిలియన్ డాలర్లకు పైగా మిగులు నిధులను సక్సేనాకు చెందిన దుబాయి ఖాతాల్లో బదిలీ చేసినట్లు తెలిపింది. వీటికి సంబంధించిన ఆధారాలు సోదాల్లో లభ్యమైనట్లు వివరించింది. వీవీఐపీ హెలికాప్టర్ల కుంభకోణంలో సంబంధం ఉన్న రాజీవ్ సక్సేనాను ఈ ఏడాది ప్రారంభంలో దుబాయి నుంచి తీసుకొచ్చారు. ఆనంతరం తిహడ్ జైలుకు చేసింది. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

'ఈడబ్ల్యూఎస్' పిటిషన్ రాజ్యాంగ ధర్మాసనానికి!

- సిఫార్సు చేయడానికి తగిన అంశాలు ఉన్నాయని అభిప్రాయపడిన ధర్మాసనం
- రిజర్వులో ఆదేశాలు

ఈనాడు, దిల్లీ: ఆర్థికంగా వెనకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్)కు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి పంపాలా? వద్దా? అనే అంశంపై సుప్రీంకోర్టు తన ఆదేశాలను రిజర్వు చేసింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపై జనహిత అభియాన్, యూత్ ఫర్ ఈక్వాలిటీ, జస్టిస్ ఈశ్వరయ్య, ఆర్.కృష్ణయ్య తదితరులు పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై బుధవారం జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఎల్.నాగేశ్వర్‌రెడ్డి, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్ గల ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లకు 50 శాతం దాటుకోవడనే రాజ్యాంగంలో లేదని, ఆర్టికల్15, ఆర్టికల్ 16 సవరింపు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం తెచ్చిందని తెలిపారు. జస్టిస్ ఈశ్వరయ్య తరఫున సీనియర్ న్యాయవాది ఎంఎన్ రావు వాదనలు వినిపిస్తూ.. ఈ రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ప్రతికూలమని, దీన్ని రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు రాకేష్ ధవన్, గోపాల శంకర్‌నారాయణ్ కూడా రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని వాదించారు. రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేయడానికి తగిన అంశాలు ఉన్నాయని అభిప్రాయపడిన ధర్మాసనం ఆదేశాల రిజర్వులో ఉంచింది. రిజర్వేషన్ల అమలుపై స్టే విధించడంపై వాదనలుమింటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

రేపు వనపర్తికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాక

వనపర్తి, ఈనాడు డిజిటల్: ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం వనపర్తికి రానున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తల్లి సింగిరెడ్డి తారకమ్మ జులై 22న మృతిచెందారు. శుక్రవారం నిర్వహించే దశదిన కర్మ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో వనపర్తిలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. భద్రత నిమిత్తం పట్టణంలో బారీగా పోలీసులను మోహరిస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వచ్చి నిరంజన్‌రెడ్డిని పరామర్శించారు.

నేటి నుంచి హాజరు మాసోత్సవం

ఈనాడు, హైదరాబాద్: విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును గురువారం నుంచి ప్రతి రోజూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీకరించి పంపాలని విద్యాశాఖ కమిషనర్ విజయకుమార్ ఆదేశించారు. ఆగస్టు నెలను హాజరు మాసోత్సవంగా పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన నేపథ్యంలో ఈ చర్య చేపట్టారు. జులైలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సగటు హాజరు శాతాన్ని కూడా పంపించాలని ఆదేశించారు. దీంతో ఆగస్టులో హాజరు శాతం ఎంత పెరిగిందో లెక్కిస్తారు. ప్రధానోపాధ్యాయుల క్లస్టర్ రిసోర్సు పర్సన్లకు (సీఆర్‌పీ) ఈ సమీకరణం పంపితే, వారు ఎంఈఓల ద్వారా డీఈఓలకు, అక్కడి నుంచి కమిషనర్‌కు పంపుతారు.

ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో చేరికకు 2 వరకు అవకాశం

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్ ద్వారా ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి బుధవారంతో గడువు ముగియగా దాన్ని ఈ నెల 1 వరకు పొడిగించారు. కళాశాలల్లో చేరేందుకు గడువును ఈ నెల 2వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ నవీన్ మిత్తల్ తెలిపారు.

- దోస్త్ ద్వారా డిగ్రీ సీట్లు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి, కళాశాలల్లో చేరడానికి ఈ నెల 2 వరకు గడువు పొడిగించినట్లు కన్వీనర్ ఆచార్య ఆర్.లింబాద్రి తెలిపారు.

నల్లమలలో యురేనియం తవ్వకాలకు అనుమతులొద్దు: తమ్మినేని

వాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: నల్లమల అరణ్యల్లో యురేనియం తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వరాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అనుమతులను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో వామపక్ష పార్టీలు, పర్యావరణ వేత్తలు, మేధావులతో కలిసి నల్లమలలో యురేనియం తవ్వకాలకు అనుమతులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యురేనియం తవ్వకాలతో ఆదవులు సర్వనాశనం కావడంతోపాటు పర్యావరణం దెబ్బతింటుందన్నారు. నల్లమల రక్షణకు వ్యక్తి ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు. పర్యావరణవేత్త డి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. అణువిద్యుత్తు రియాక్టర్ల కోసం నల్లమలలో యురేనియం తవ్వకాలను చేపట్టడం వల్ల నాగసాకి, హిరోషిమా మాదలను పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు తదితరులు మాట్లాడారు.

మరికొందరికి శ్రీముఖాలు!

- తెలుగు వ్యాపారి సతీష్‌బాబును విచారిస్తున్న ఈడీ
- ఆయన చెప్పే వివరాలతో పలువురు వ్యాపారులకు నోటీసులు ఇచ్చే అవకాశం

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర దర్యాప్తు సంస్థ (ఈడీ)లో చిక్కుకు కారణమైన తెలుగు వ్యాపారి సానా సతీష్‌బాబు ఎసిపోర్ట్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల విచారణలో ఏమి చెబుతున్నారన్నది వ్యాపార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మాంసం ఎగుమతిదారు మొయిన్ ఖురేషి కేసులో ఈడీ అధికారులు ఆయన్ను అరెస్టు చేసి విచారిస్తున్నారు. వారిద్దరికీ ఇతర వ్యాపారులతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. అనేక మంది పారిశ్రామికవేత్తలు, అధికారులు, రాజకీయ నాయకులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని విచారణలో సతీష్ అంగీకరించినట్లు తెలుస్తోంది. సీబీఐలో తనకు పలుకుబడి ఉందని, కేసులు మాఫీ చేయిస్తానన్న ఖురేషి మాటలు నమ్మి పలువురు తెలుగు పారిశ్రామికవేత్తలు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు సతీష్‌ను విచారిస్తున్న సందర్భంగా ఈడీ అధికారులు గుర్తించారని సమాచారం. దీని ద్వారా హైదరాబాద్‌కు చెందిన మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

నాడు సీబీఐని వదిలేసిన సతీష్ అరెస్టులు

సెర్బియా విమానాశ్రయంలో పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ అరెస్టుకు కారణమైన వాన్‌పిక్ ప్రాజెక్టులో కొంతకాలం సానా సతీష్‌బాబు డైరెక్టర్‌గా పనిచేశారు. ఇంకా 24 వ్యాపార సంస్థలలో వివిధ హోదాలలో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన ఓ ఉన్నతాధికారికి దగ్గరి బంధువైన సతీష్ అనతికాలంలోనే అనేక వ్యాపార సంస్థల్లో డైరెక్టర్‌గా పనిచేశారు. ఖురేషి వ్యవహారంలో ఆయన పేరు బయటకు వచ్చింది. ఆక్రమంగా నిధులను విదేశాలకు మళ్లిస్తున్నారన్న ఆరోపణలతో ఖురేషిపై తొలుత సీబీఐ, తర్వాత ఈడీ కేసులు నమోదు చేశాయి. దర్యాప్తు సందర్భంగా ఖురేషితో సతీష్‌కు సంబంధాలు ఉన్నట్లు వెల్లడయింది. దాంతో ఆయనను అరెస్టు చేసి ఈడీ విచారిస్తోంది. 2011లో ఖురేషీ సతీష్‌బాబు రూ.11 లక్షలు ఇచ్చినట్లు అధికారులు గుర్తించి, దానిపై గుచ్చిగుచ్చి ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు చెందిన నగల వ్యాపారి సుజేష్ గుప్తాపై సీబీఐ కేసు నమోదవగా ఆతనికి బెయిల్ ఇప్పించేందుకే ఖురేషీ సతీష్ దఫ్ఫు వెల్లించారనేది అధికారుల ఆరోపణ. సతీష్ దాన్ని ఖండిస్తున్నారు. ఆయన ఆప్తుడ్ సీబీఐ డీఎస్పీ దేవేందర్‌కుమార్‌పై ఫిర్యాదు చేయడం, తదనంతర పరిణామాల్లో సీబీఐ పెద్ద తలకాయల్నే కేంద్రం మార్చడం వంటివి చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సతీష్‌బాబు వ్యవహారాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోంది.

తప్పుడు మార్గాల్లో విదేశాలకు నిధుల మళ్లింపు

- మాక్ సాఫ్ట్ టెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వాకం
- గుట్టురట్టు చేసిన ఈడీ
- రూ.86.38 కోట్ల విలువైన భవనం జప్తు

ఈడీ జప్తు చేసిన భవనం ఇదే

మోసపూరిత లావాదేవీలతో విదేశాలకు నిధులు మళ్లించిన నేరంపై ఎసిపోర్ట్‌మెంట్ (ఈడీ) అధికారులు గట్టిచర్యలు తీసుకున్నారు. మాక్ సాఫ్ట్ టెక్ సాఫ్ట్‌వేర్ సంస్థ జప్తు చేశారు. దీని విలువ రూ.86.38 కోట్లుగా అంచనా వేశారు. ఈ మేరకు ఈడీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ వ్యవహారం సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో కలకలం రేపుతోంది.

మాక్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గచ్చిబౌలిలోని నానక్‌రామ్‌గూడలో సర్వే నంబరు 109,110,111/2లలో 2,500 చదరపు గజాల్లో కమ్మర్షియల్ టెక్‌పార్క్ పేరుతో భారీ భవనాన్ని నిర్మించింది. ఇందులో 2,45,000 చదరపు అడుగుల కార్యాలయ స్థలం అందుబాటులో ఉంది. సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలు నిర్వహించే ఈ సంస్థ నిధులను విదేశాలకు మళ్లించే క్రమంలో అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ సమాచారం అందింది. దర్యాప్తు చేసిన అధికారులు నిధుల మళ్లింపు గుట్టు రట్టు చేశారు. అసలు ఉనికిలోనే లేని సాఫ్ట్‌వేర్ లైసెన్సులు కొనుగోలు చేసినట్లు చూపి హాంకాంగ్‌లోని ఒరియంట్ ఐన్వెస్టిమెంట్స్ లిమిటెడ్ సంస్థకు రూ.62.08 కోట్ల విలువైన ఎమిరేట్ దాలర్లు బదిలీ చేసినట్లు తేల్చారు. తమకు న్యాయసేవలు అందించారని పేర్కొంటూ 2011 నవంబరు-2016 డిసెంబరు మధ్య కాలంలో యూఏఈలోని సెనాట్ లీగల్ కన్సల్టెన్సీ ట్రస్టీ లీగల్ కన్సల్టెన్సీల పేరు మీద మరోమారు రూ.24.30 కోట్ల విలువైన అమెరికా దాలర్లు బదిలీ చేసినట్లు గుర్తించారు. "తప్పుడు లావాదేవీలతో నిధులు విదేశాలకు మళ్లించి ఆఖుడ ఆస్తులు కూడబెట్టుకోవడం సిగ్గుచేటు. ఇది హేమా సిబంధనలు ఉల్లంఘించడమే. ఈ కారణంతోనే మాక్ సాఫ్ట్ టెక్ సంస్థనే కేసు నమోదు చేశాం. జప్తు సిటీ టెక్‌పార్క్‌నూ జప్తుచేశాం" అని ఈడీ అధికారులు వెల్లడించారు.

ADMISSION GUIDANCE
NEET Low Rank? No Problem Join
MBBS B.D.S B.V.Sc
B.A.M.S B.H.M.S AG.B.Sc
AT VERY LOWEST PACKAGE
VIGNAN EDUCATIONAL SERVICES
@ 91215 17645 / 91215 17647

భద్రాద్రి జిల్లాలో ఎన్‌కౌంటర్

- న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ జిల్లా కార్యదర్శి లింగన్న మృతి
- పోలీసులపై ప్రజల రాళ్ల దాడి, గాలిలో కాల్పులు

ఈనాడు, ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ జిల్లా కార్యదర్శి లింగన్న మరణించారు. రేళ్లగడ్ద- దేవలగూడెం గ్రామాల సమీపంలోని పండుగుట్టవద్ద లింగన్న దళం ఉందన్న వక్రా సమాచారంతో పోలీసులు గాలింపు ప్రారంభించారు. ఆరు బృందాలుగా విడిపోయిన పోలీసులు దళం సేదతీరుతున్న ప్రాంతాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. తర్వాత ఆ ప్రాంతాన్ని పరిశీలించగా.. లింగన్న(40) మృతి చెంది నట్లు గుర్తించారు. ఇక్కడ సమావేశం అయిన వారిలో బయ్యక్కారం దళనాయకుడు వీరి, గుండాల దళనాయకుడు నరేశ్‌తోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసుల రాకను గమనించిన వారంతా పరారైనట్లు సమాచారం.

పోలీసులపైకి రాళ్లు రువ్వుతున్న కార్యకర్తలు. స్థానికులు. (అంతరచిత్రంలో లింగన్న భౌతిక దేహం

పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ

లింగన్న మృతిచెందాడన్న సమాచారం తెలుసుకుని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పండుగుట్టకు చేరుకున్నారు. ఎన్‌కౌంటర్ ప్రదేశానికి వెళ్లడానికి పోలీసులు నిరాకరించడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అఖుడే వేచి ఉన్నారు. సమీపంలోనే వారు ఒఖుసారిగా దూసుకుపోయి మృతదేహం ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. అప్పటికే లింగన్న మృతదేహాన్ని చాపలో చుట్టి కొత్తగూడెానికి తరలిస్తుండగా గుర్తించి, తమ నాయకుణ్ని మాసిపించాలంటూ వేడుకున్నారు. పోలీసులు నిరాకరించడంతో ఆగ్రహానికి గుర్తై వారిపై రాళ్లదాడికి దిగారు. పరిస్థితిని ఆదుపులోకి తేవడానికి పోలీసులు 43 రౌండు గాల్లోకి కాల్పులు జరిపి, లాఠీఛార్జి చేశారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ లింగన్న మృతదేహాన్ని గుండాలకు, అక్కడి నుంచి భద్రాద్రి కొత్తగూడెానికి తరలించారు.

★ లింగన్న ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ, సహాయ కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు.

మావోయిస్టుల ప్రధాన కొరియర్ అరెస్టు

ముత్తు నాగరాజు

చర్ల, న్యూస్‌టుడే: చత్తీస్‌గఢ్, తెలంగాణ మావోయిస్టులకు ప్రధాన కొరియర్‌గా పని చేస్తున్న మమాబాద్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన ముత్తు నాగరాజును అరెస్టు చేసినట్లు బుధవారం భద్రాచలం ఏఎస్పీ రాజేశ్‌చంద్ర వెల్లడించారు. చత్తీస్‌గఢ్ మావోయిస్టు బెటాలియన్‌కు ఇతను ప్రధాన కొరియర్‌గా పని చేస్తున్నట్లు రూఢి అయిందన్నారు. మావోయిస్టులకు మందుగుండు సామగ్రితో పాటు నిత్యావసరాలు సరవరా చేస్తుండే వాడని ఏఎస్పీ వెల్లడించారు.

రాళ్లు రువ్వి దళ సభ్యులను తీసుకెళ్లారు: ఎస్పీ

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: పండుగ గుట్ట ఎదురుకాల్పుల్లో న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ జిల్లా కార్యదర్శి లింగయ్య అలియాస్ లింగన్న మృతి చెందగా, దళసభ్యులు రామకృష్ణ, మహేశ్‌లను అదుపులోకి తీసుకున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ సునీల్‌దత్ తెలిపారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన కొందరు సానుభూతిపరులు రాళ్లు రువ్వి పోలీసుల అదుపులో ఉన్న ఆ ఇద్దరినీ అపహరించుకుపోయారని తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తప్పించుకున్న దళ సభ్యులు లొంగిపోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు. మృతి చెందిన లింగన్నపై జిల్లాలో అనేక కేసులున్నాయని వెల్లడించారు.

మందుపాతర పేలి జవాను మృతి

రాయపూర్: చత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో బుధవారం ఉదయం మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి ఒక సీఆర్‌పీఎఫ్ జవాను మరణించగా, 19వఎ బెటాలియన్‌కు చెందిన జవాన్లు గాలింపు చర్యలు ముగించుకుని తిరిగివస్తున్న సమయంలో బొజ్జి గ్రామం వద్ద ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో బేహర్‌కు చెందిన రోషన్‌కుమార్ (23) మృతిచెందారు.

MALLA REDDY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous Institution – UGC, Govt. of India)
Accredited by NBA & NAAC with 'A' Grade, Maisammaguda, Dhulapally, Secunderabad-500 100.
Ph: 7207024237 / 9133555162 EAMCET CODE : MLRD
ORIENTATION PROGRAMME 2019
B.TECH - 1ST YEAR STUDENTS & PARENTS
Friday, August 02, 2019 at 9.30 a.m
The Management, Principal & Staff cordially invite Students who got admitted in Malla Reddy College of Engineering & Technology (MRCET) for the Academic Year 2019-20 along with the Parents to the ORIENTATION PROGRAMME 2019, on Friday, August 2, 2019 at 9.30 a.m.
MRCET is the Leader in Campus Placements. Dr. VSK Reddy, Principal

VARDHAMAN COLLEGE OF ENGINEERING, HYDERABAD
Autonomous institute affiliated to JNTUH
ORIENTATION PROGRAM AND COMMENCEMENT OF CLASS WORK FOR FIRST YEAR

ఈనాడు
తలాక్ భూస్థాపితం

జల వివాదాలకిక చెల్లుచీటీ?


వెరుకూరి వీరయ్య

- అంతర్రాష్ట్ర నదీజలాల జిల్లుకు లోక్‌సభ ఆమోదం
- సత్వర పరిష్కారాలకు ఏకైక ట్రైబ్యునల్
- స్వతంత్రంగా వ్యవహరిస్తేనే లక్ష్యసిద్ధి

అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారానికి ఒకే ఒక్క ట్రైబ్యునల్ ఉండేందుకు కేంద్రప్రభుత్వం వారం క్రితం ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించింది. సంబంధిత రాష్ట్రాలను సంప్రతించకుండానే బిల్లును తీసుకొచ్చారంటూ ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తీకరించాయి. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ప్రతిస్పందిస్తూ.. 2019లో ఆన్ని రాష్ట్రాలను అపుడే కేంద్రప్రభుత్వం సంప్రతించిందని, ఆ మేరకు 2017లో లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టామని గుర్తుచేశారు. అప్పట్లో బిల్లును స్థాయీసంఘానికి పంపినా, లోక్‌సభ గడువు ముగిసిపోవడంతో ముసాయిదా బిల్లుకు కాలపరిమితి పడ్డని విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు చట్టమైతే, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి వివిధ ధర్మాసనాలతో కూడిన ఏకైక ట్రైబ్యునల్ ఏర్పాటవుతుంది. అయా ధర్మాసనాలు పరిమిత కాలంలోపు కచ్చితంగా సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఈ ట్రైబ్యునల్‌కు నేతృత్వం వహిస్తారు.

రాష్ట్రాలకు ఉపశమనం

దేశంలో రాష్ట్రాల మధ్య తలెత్తే నదీజల వివాదాలను గతంలో మాదిరిగా దశాబ్దాల తరబడి కొనసాగనివ్వరాదని, వివాదం ట్రైబ్యునల్ వద్దకు వెళ్లిన తరవాత గరిష్ఠంగా నాలుగున్నర ఏళ్లలోపే వాటిని పరిష్కరించాలన్నది ప్రతిపాదిత బిల్లు లక్ష్యమని చెబుతున్నారు. ఒకసారి ట్రైబ్యునల్ తీర్పును వెలువరిస్తే సంబంధిత రాష్ట్రాల్లో తప్పనిసరిగా దాన్ని శిరసా వహించాల్సి వస్తుంది. ఇప్పటిలాగా తీర్పును అధికార రాజపత్రంలో ప్రచురించిన అనంతరం ఉండదు. బిల్లు అమలులోకి వచ్చిన నాటినుంచి ప్రస్తుతం పనిచేస్తున్న ట్రైబ్యునళ్లన్నీ రద్దవుతాయి. వాటిముందున్న కేసులన్నీ కొత్త ట్రైబ్యునల్‌కు బదిలీ అవుతాయి. జలవివాదంపై విచారణ జరపడానికి ట్రైబ్యునల్‌లో బెంచ్ ఏర్పాటవుతుంది. ఆ బెంచ్ కేంద్రప్రభుత్వానికి రెండేళ్లలో పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలి. కాలపరిమితిలోపు నివేదిక ఇవ్వడం సాధ్యంకాకపోతే మరో ఏడాది గడువు పొడిగిస్తారు. అప్పటికీ వీలుకాకపోతే, మరో ఆరు నెలలు సమయదిస్తారు. తుదితీర్పు వెలువడిన తరవాత ఇంకా ఏమైనా అభ్యంతరాలను లేదా కొత్త అంశాలను బెంచ్ దృష్టికి తీసుకువెళ్ళడానికి ఏడాది సమయం ఉంటుంది.

కొత్త ట్రైబ్యునల్‌లో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, ఆరుగురు సభ్యులు ఉంటారు. సభ్యుల్లో ముగ్గురు న్యాయవ్యవస్థకు, ముగ్గురు జలవనరుల రంగానికి చెందిన నిపుణులు ఉంటారు. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌ల గరిష్ఠ పదవీ కాలం అయిదేళ్లు. లేదా 75 ఏళ్ల వయసు వరకు ఉంటారు. మిగతా సభ్యులు 67 ఏళ్ల వయసు తరవాత కొనసాగడానికి వీల్లేదు. ట్రైబ్యునల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, సభ్యులను ప్రధాన న్యాయమూర్తి, లేదా వారి ప్రతినిధులు, కేంద్ర న్యాయశాఖమంత్రి, జలవనరుల శాఖ మంత్రి నేతృత్వంలోని బృందం ఎంపిక చేస్తుంది. కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో పనిచేసినవారు, జాతీయ, అంతర్రాష్ట్రీయ జలవివాదాల పరిష్కరణలో విశేషానుభవంగల వ్యక్తులను నైపుణ్య సభ్యులుగా తీసుకుంటారు. ఈ నేపథ్యంలో గతంలో ఏర్పాటైన జలవివాదాల ట్రైబ్యునళ్ల పనితీరును సమీక్షించుకోవాలి.

బ్రహ్మపుత్ర, గంగ, గోదావరి, కృష్ణ, కావేరి, నర్మద తదితర నదుల పరీవాహక ప్రాంతాలు రెండు, అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు విస్తరించి ఉన్నందువల్ల వాటిని అంతర్రాష్ట్ర నదులుగా పరిగణిస్తారు. నదీజల వివాదాలను సుబంధించి తలెత్తే వివాదాల పరిష్కారానికి ట్రైబ్యునళ్ల ఏర్పాటుకు వీలు కల్పిస్తూ, 1956లో పార్లమెంట్ ఒక చట్టాన్ని ఆమోదించింది. నదీజల వివాదాన్ని ఎదుర్కొంటున్న ఏ ఒక్క రాష్ట్రం అభ్యర్థించినా, ఈ చట్టం ప్రకారం కేంద్రం ట్రైబ్యునల్ని ఏర్పాటు చేయవచ్చు. కృష్ణ, గోదావరి, నర్మద, కావేరి, రావి, బియాస్ నదీజలాల విభజనకు ఈ చట్టం వీలు కల్పించింది. ట్రైబ్యునల్ నియామకంలో కేంద్ర ప్రభుత్వానికి తీర్పు ఇవ్వడంలో ట్రైబ్యునళ్లకు ఇచ్చినం చేస్తుండటంవల్ల, రాష్ట్రాలమధ్య ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. దాంతో వివాదాలు నమసిపోకుండా మరింత జటిలమవుతున్నాయి. రాష్ట్రాలు తరచుగా న్యాయస్థానాలను ఆశ్రయించడంవల్ల, సమ

స్యలు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండిపోతున్నాయి.

అధిక, అల్ప వార్షిక నదీప్రవాహ సరళిని కచ్చితంగా అంచనా వేసుకొని నికర జలాల్ని నిర్ధారించడానికి ఏటికొనల ఎక్కువ కాలావధిని పరిగణనలోకి తీసుకోవడం అవసరమని భావించిన బచావత్ ట్రైబ్యునల్ (కృష్ణ ట్రైబ్యునల్-1) కృష్ణ నదిలో 1894-95 నుంచి 1971-72 నరకు పూర్తిగా అందుబాటులో ఉన్న 78 సంవత్సరాల జల గణాంకాలను పరిగణనలోకి తీసుకుంది. జగిగేషన్ మిషన్ 1972లో సూచించిన విధంగా 75 శాతం విశ్వసనీయతతో కృష్ణానదిలో వార్షిక నికర జలాల లభ్యతను 2060 శతకోటి మనఘటుడు గులు(టీఎంసీలు)గా లెక్కించి, సంబంధిత రాష్ట్రాలకు కేటాయించింది.

అంతర్రాష్ట్ర నదీ వివాదాలచట్టం (1956) ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునళ్లు - వాటి వివరాలు

నది పేరు	సంబంధిత రాష్ట్రాలు	ఏర్పాటైన నెల	తీర్పు ప్రకటన
కృష్ణ (బచావత్ ట్రైబ్యునల్)	మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్	1969 ఏప్రిల్	1976 మే 27
గోదావరి	మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా	1969 ఏప్రిల్	1980 జులై
నర్మద	రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర	1969 అక్టోబరు	1979 డిసెంబరు
కావేరి	కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి	1990 జూన్	2007, ఏప్రిల్ 5
కృష్ణానది (బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్)	మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్	2004 ఏప్రిల్	2013 నవంబరు
వంశధార	ఆంధ్రప్రదేశ్, ఒడిశా	2010 ఫిబ్రవరి	2017 సెప్టెంబరు

అడుగడుగునా ఉల్లంఘనలు

కృష్ణా జలాల్లో సముచిత వాటా పొందే విషయంలో నది విడుదల రూపున్న ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను రక్షించాలంటే భీమ, తుంగభద్ర నదుల నుంచి కృష్ణానదికి జలప్రవాహం నిరంతరం కొనసాగాలని, అందుకోసం భీమ, తుంగభద్ర, వేదవతి నదుల జేసుల్లో విచ్ఛిన్నరహిత తంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించరాదని కృష్ణా-గోదావరి కమిషన్ 1961లోనే సూచించింది. ఈ సూచనను పరిగణనలోకి తీసుకొని బచావత్ ట్రైబ్యునల్ ముటద్దు, ఎగువబీమ సబ్‌బేసిన్లలో నీటి వినియోగానికి నిబంధనలు విధించింది. మహారాష్ట్ర కొన్ని నియంత్రణలను విధించింది. తుంగభద్ర, వేదవతి, దిగువబీమ నదీజలాలను వినియోగించే విషయంలోనూ కొన్ని పరిమితులు విధించింది. వాటిని ఎగువ రాష్ట్రాలు జేశాతరు చేస్తున్నాయి. మహారాష్ట్ర అధిక నిల్వ సామర్థ్యంతో భీమ నదిపై ఉజ్జయినీ ధ్యాను తదితర ప్రాజెక్టులను నిర్మించింది. భీమా సబ్‌బేసిన్‌లో ట్రైబ్యునల్ తేటాయించిన 300 శ.కి.మ.లకంటే 40 శ.కి.మ.ల టీటిని ఎక్కువగా వినియోగించుకొంటోంది. ఆలాగే, ఎగువ కృష్ణ ప్రాజెక్టు పరిధిలో మరిన్ని ఎత్తిపోత పథకాలను, వీమ, తుంగభద్ర, ముటద్రల, మలప్రభ, కృష్ణ నదిపై అధిక సంఖ్యలో బ్యారేజీలు నిర్మాణాన్ని చేపట్టిన కర్ణాటక సైతం తమకు కేటాయించిన వాటాకుటే అధిక పరిమాణంలో నీటిని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. గోదావరిపై శ్రీరాంసాగర్ జలాశయ పరిధిలో మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ డ్యామ్ నిర్మించినా, కేంద్రప్రభుత్వం అభ్యంతరం పెట్టకపుండా మౌనం దాల్చింది. ఎగువ రాష్ట్రాల అక్రమాలకు వల్ల విడుద ట్రైబ్యునళ్ల ఇచ్చిన తీర్పులు ఆచరణలో నీరుగారిపోతున్నాయన్నది నిష్ఠుర సత్యం. కాబట్టి, ట్రైబ్యునల్ ఇచ్చే తీర్పును విశేషాధికారంతో అమలు చేసే పూర్తి బాధ్యత తమదేనన్న వాస్తవాన్ని కేంద్రం గుర్తించి ఆ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం అన్ని జల వివాదాల పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికపై ఏకైక ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఆహ్వానించదగినదే. దానివల్ల ఆ ట్రైబ్యునల్ ఇచ్చే తీర్పులో సారుపత్వత ఉంటుంది. రాష్ట్రాల మధ్య సామరస్యత నెలకొనే అవకాశం ఉంటుంది. ట్రైబ్యునల్ తీర్పు వెలువడగానే, దాన్ని కచ్చితంగా అమలుపరచేందుకు సంబంధిత రాష్ట్రాలు తగు చర్యలను తీసుకోవాలి. ఏదైనా ఒక రాష్ట్రం తీర్పును ఉల్లంఘిస్తే, కేంద్రం రక్షణ రంగంలోకి దిగి దాన్ని సరిదిద్దాలి. అప్పుడే రాష్ట్రాల మధ్య ఉత్పన్నమయ్యే నదీజల వివాదాలు సత్వరం పరిష్కార మవుతాయి. కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అవరోధాలు తొలగిపోయి, ప్రజాసంక్షేమం దృష్టికి కాకుండా, రాజకీయ స్వప్రయోజనాలే ప్రాధాన్యమిస్తూ, ట్రైబ్యునల్ తీర్పులను ఉల్లంఘించినవారిపై కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి. ట్రైబ్యునల్ తీర్పుల అమలుకు ధర్మాసనాలను ఏర్పాటు చేసినా, అవి కేంద్రప్రభుత్వం అభిమతాలకు అనుగుణంగా కాక- స్వతంత్రంగా పనిచేయాలి. తీర్పులను కచ్చితంగా అమలు పరచగలిగి. దుర్విపక్షతతో వ్యవహరిస్తే ఏకైక ట్రైబ్యునల్ ఏర్పాటు సైతం ఆచరణలో నిష్ఫలమయ్యే ప్రమాదముంది.

(రచయిత- సాగునీటి రంగ నిపుణులు)

బ్రెక్సిట్‌పై మల్లగుల్లాలు

ఐరోపా సమాఖ్య (ఈయూ) నుంచి ఎలా నిష్క్రమించాలనే అంశంపై బ్రిటన్‌కు ఇప్పటికీ స్పష్టత లేక అయోమయంలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవల ప్రధాన మంత్రి పదవి నుంచి తెరెసా మే వైదొలగి, బోరిస్ జాన్సన్ పగ్గాలు చేపట్టిన తరవాత కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈయూ నుంచి బ్రిటన్ వైదొలగటానికి మొదటి నుంచీ యూగీ చేసిన వ్యక్తి బోరిస్ జాన్సన్. ఇదే జరిగితే బ్రిటన్ జాతీయాదాయం అయిదు శాతం పడిపోతుందని, ఆహార ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందిపడతారని ఖర్చిత వేత్తలు పెచ్చరిస్తున్నారు. అయినా సరే అక్టోబరు 31 కల్లా ఈయూ నుంచి బ్రిటన్‌ను బయటకు తీసుకొస్తానని జాన్సన్ బరోసా ఇస్తున్నారు. కానీ, ఆయన పార్టీ అయిన పాలక కన్సర్వేటివ్ పార్టీకి పార్లమెంటు దిగువ సభలో పూర్తి మెజారిటీ లేకపోవడంతో జాన్సన్ మాట నెగ్గడం సందేహమే. ఉత్తర ఐర్లాండ్ పార్టీ డీయూపీని కలుపుకొని కన్సర్వేటివ్‌లకు కేవలం మూడు సీట్ల ఆధిక్యం ఉంది. ఈయూతో లాంచనంగా విడాకుల ఒప్పందం కుదుర్చుకోకుండా విడిపోవాలన్న జాన్సన్ పంథాను 40 మంది కన్సర్వేటివ్ ఎంపీలు ప్రతిఘటిస్తున్నారు. వారిలో ఇద్దరు జాన్సన్ ప్రతిపాదిస్తున్న ఒప్పంద రహిత విధానానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే- ప్రభుత్వం పడిపోతుంది. ఏదో ఒకవిధమైన బ్రెక్సిట్ ఒప్పందం కుదరకుండానే ఎన్నికలు వస్తే జాన్సన్ ఓడిపోవడం ఖాయం. ఈ సందర్భంగా ఈయూ నుంచి బ్రిటన్ నిష్క్రమణ (బ్రెక్సిట్)కు మూడు మార్గాలు ఉన్నాయని గమనించాలి. అవి- కఠిన బ్రెక్సిట్, ఒప్పంద రహిత బ్రెక్సిట్, మృదువైన బ్రెక్సిట్. గత ప్రధాని తెరెసా మే ఈయూ ఒప్పందంలోని 50వ అధిక రణ కింద బ్రెక్సిట్‌కు నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి, నిష్క్రమణ ప్రక్రియ ఏ విధంగా సాగాలనేదానిపై తర్జనభర్జనలు ఉపందుకున్నాయి.

కఠిన బ్రెక్సిట్: దీనికింద ఈయూతో పూర్తిగా తెగితెంపులు చేసుకుని ఈయూ సభ్య దేశాలతో విడివిడిగా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాల్సి ఉంటుంది. దీన్ని మంటే ఈ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి చాలాకాలం పడుతుంది. ఆలోపు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనల ప్రకారం వ్యాపారం చేసుకోవలసి ఉంటుంది. ఈయూ సభ్యదేశంగా బ్రిటన్‌కు ఉండే ప్రత్యేక హక్కులు, సౌకర్యాలు డబ్ల్యూటీఓ పరిధిలో లభించవు. ప్రస్తుతం బ్రిటన్ మొత్తం ఎగుమతుల్లో 45 శాతం ఈయూకి వెళ్తుండగా, దిగుమతుల్లో 50 శాతం ఈయూ నుంచే వస్తున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఈయూతో తెగితెంపులు చేసుకుంటే (కఠిన బ్రెక్సిట్) బ్రిటిష్ ప్రజలకు వివిధ మస్తువులు ఖరీదైపోతాయి. కంపెనీలకు వ్యాపార అవకాశాలు కుదించుకుపోతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని 21 నెలల్లో బ్రెక్సిట్‌ను పూర్తి చేస్తే ప్రత్యామ్నాయ వ్యాపార ఏర్పాట్లు, సర్దుబాట్లు చేసుకోగలుగుతామని తెరెసా మే ప్రతిపాదించారు. కానీ, బ్రిటిష్ పార్లమెంటు దాన్ని పదేపదే తోసిపుచ్చింది.

ఒప్పంద రహిత బ్రెక్సిట్: ఈయూ నుంచి ఎలా నిష్క్రమించాలనేదానిపై బ్రిటిష్ రాజకీయ నాయకుల్లో ఏకాభిప్రాయం కుదరకపోతే, ఈ ఏడాది అక్టోబరు 31న అసలు ఒప్పందమే లేకుండా బ్రెక్సిట్ జరిగిపోతుంది. ఈ ఒప్పంద రహిత నిష్క్రమణకన్నా కఠిన బ్రెక్సిట్ కాస్త

బ్రిటన్ ఇరకాట స్థితి

మేలు. ఎందుకంటే, నిష్క్రమణకు నిర్దిష్ట ప్రణాళిక, కొంత కాలావధి ఉంటాయి. ఈయూ సభ్య దేశాలతో వేర్వేరు వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కొంత వెసులుబాటు లభిస్తుంది. కొత్త ప్రధాని బోరిస్ జాన్సన్ ప్రతిపాదిస్తున్న ఒప్పంద రహిత (నో డీల్) బ్రెక్సిట్‌కు అలా గుళ్ళితిగిన్నే వీలు ఉండదు. ఎగుమతులు, దిగుమతులపై సుంకాలు పెరిగిపోతాయి. పెట్టుబడుల ప్రవాహం దెబ్బతింటుంది. ఏరోస్పేస్ ఫైనాన్స్, మీడియా, ఔషధ పరిశ్రమ, ఆటో రంగాల్లో బ్రిటన్ వ్యాపారం కుంటువడుతుంది. పలితంగా బ్రిటిష్ ఆర్థిక వృద్ధి ఒక్క ఏడాదిలోనే ఎనిమిది శాతం కుంచించుకుపోతుందని, ఇళ్ల ధరలు మూడోవంతు కోసుకుపోతాయని సాక్షాత్తూ బ్రిటిష్ రిజర్వు బ్యాంకు అయిన బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ హెచ్చరించింది.

మృదు బ్రెక్సిట్: అన్నింటికన్నా ఇదే మెరుగని ఆర్థికవేత్తలు, పాత్రికేయులు హితవు చెబుతున్నారు. దీని కింద ఈయూ ముద్దమి విషయాలతో బ్రిటన్ వ్యాపార సంబంధాలు ఏదోవిధంగా కొనసాగుతాయి. కానీ, అది జరగాలంటే ఈయూ, బ్రిటన్‌ల మధ్య ప్రజలు స్వేచ్ఛగా వలస రావడానికి, పోవడానికి వెసులుబాటు ఉండాలని, ఇంకా ఇతర ఉమ్మడి సూత్రాలను పాటించాలని ఈయూ పట్టుబడుతోంది. అసలు తూర్పు ఐరోపా దేశాల నుంచి జనం బ్రిటన్‌లోకి పల్లి పడుతున్నారనే ఆక్రోశం బోరిస్ జాన్సన్ వంటివారి ఆవిర్భావానికి ఊపిరిపోసిందని మరచిపోకూడదు. జాన్సన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త వలస విధానాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించిన ఇందుకే!

పొరుగు దేశమైన ఐరండ్‌లో ఉత్తర భాగం బ్రిటన్ మూలభాగం కిందకు వస్తే, మిగిలినది ప్రత్యేక దేశంగా ఉంది. రెండు దేశాల ఈయూలో సభ్యులుగా ఉన్నంత కాలం మస్తువులు, మనుషుల రాకపోకలకు అడ్డు ఉండేది కాదు. కానీ, ఈయూ నుంచి బ్రిటన్ వైదొలగిన మరుక్షణం చెక్‌పోస్టులు వస్తాయి, సుంకాలు పెరుగుతాయి. ఈయూ, ఐరండ్‌మధ్య సరకులతో తిరిగే లారీలు ఉత్తర ఐరండ్‌లో తనిఖీలను ఎదుర్కోవలసి ఉంటుంది. వీటిని నివారించడానికి తెరెసా మే ప్రయత్నం, ఈయూ మధ్య ఒప్పందం కుదిరినా, ఇది డొద్దిరాని కార

జూరాల జలాశయం 24 గేట్లు ఎత్తడంతో ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ ★ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సమీపంలోని గౌమ్మూరు ర్యాంపు నుంచి కనిపిస్తున్న గోదావరి వరద

కొనసాగుతున్న వరద

కృష్ణాలో నిలకడగా, గోదావరిలో పెరుగుదల ◆ మేడిగడ్డ బ్యారేజీ 57 గేట్ల ఎత్తివేత

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే యంత్రాంగం: కృష్ణా, గోదావరి బేసిన్లలో కురుస్తున్న భారీ వర్షాలతో రెండు నదులోనూ వరద ఉద్ధృతి కొనసాగుతోంది. గోదావరిలో ఎగువన ఉన్న రిజర్వాయర్లలోకి ప్రవాహం లేకపోయినా, దిగువన భారీ ప్రవాహం ఉంది. బుధవారం మేడిగడ్డ బ్యారేజీ 57 గేట్లు ఎత్తి నీటిని వదిలారు. పోలవరం వద్ద 6.75 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అధికం. ప్రాణహిత, ఇంద్రావతి, శబరి నదుల నుంచి ఎక్కువగా ప్రవాహం ఉంది. ఈ నీటిని వచ్చింది వచ్చినట్లుగా సముద్రంలోకి వదులుతున్నారు. కృష్ణా నదిలో వరద నిలకడగా ఉండగా గోదావరిలో పెరుగుతోంది. అలమట్టి లోకి లక్ష 76 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి 2.11 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. జూరాలలోకి లక్ష 80 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, శ్రీశైలంలోకి 2,16,346 క్యూసెక్కులు ఉంది. జూరాల నుంచి కాలువలకు నీటిని విడుదల చేయడంతోపాటు నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా కూడా విడుదల చేస్తున్నారు. కృష్ణా, భీమా నదీ ప్రాంతాల్లో మంగళవారం అత్యధిక వర్షపాతం నమోదైనందున ఈ ప్రవాహం ఇంకా పెరిగే అవకాశం ఉంది. గోదావరిలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరామసాగర్‌లోకి ఎలాంటి ప్రవాహం లేదు. దిగువన కడెంలోకి 20 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, 13 వేల క్యూసెక్కులు ఎల్లంపల్లికి వదిలారు. ప్రాణహిత నుంచి వస్తున్న ప్రవాహం కాళేశ్వరం దగ్గర 3.84 లక్షల క్యూసెక్కులు ఉండగా మేడిగడ్డ గేట్లు ఎత్తి 5.31 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. ఇంద్రావతి నుంచి 40వేల క్యూసెక్కులతోపాటు శబరి నుంచి ఎక్కువ ప్రవాహం రావడంతో పోలవరం వద్ద 6.75 లక్షల క్యూసెక్కుల వరద ఉంది. పోలవరం స్పిల్‌వే రివర్‌స్లూయిస్ గేట్ల ద్వారా వరద నీటిని బయటకు వదులుతున్నారు. గోదావరికి వరద ఉద్ధృతి ఇంకా పెరిగే అవకాశం ఉంది.

మేడిగడ్డ వద్ద అవుట్ ఫ్లో 5,31,200 లక్షల క్యూసెక్కులు

తెలంగాణ, మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరిలో వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. గోదావరి, ప్రాణహిత నదులు ఒడానికి ఒకటి మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద బుధవారం ఉదయం ఎగువ మువ్వొని గేట్లు మాత్రమే తెరచి ఉంచగా సాయంత్రం వరకు భారీగా వరద నీరు చేరడంతో 57 గేట్లను ఎత్తారు. వరద క్రమంలోని 28 నుంచి 80 వరకు గేట్లను నాలుగు మీటర్ల మేర తెరిచి ఉంచారు. ఇన్‌ఫ్లో 3,84,800 లక్షల క్యూసెక్కులు ఉండగా 5,31,200 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు పంపుతున్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీ వద్ద 7.0 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కన్నెపల్లి పంపుహౌస్ పంపులు మంగళవారం నుంచి నిలిచిపోయే ఉన్నాయి. కాళేశ్వరం వద్ద ఉదయానుదుల ప్రవాహం పెరగడంతో పంపులను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 9 మీటర్ల (29 అడుగులు)మేర ప్రవాహం ఉంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 39 అడుగులు దాటింది.

జూరాల 24 గేట్లు ఎత్తివేత

కర్ణాటక ప్రాజెక్టుల నుంచి జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం 24 గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయానికి నీటిని వదిలారు. జూరాల ఎగువ, దిగువ జల విద్యుదుత్పత్తి కేంద్రాలకు 19,609 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రెండు విద్యుత్తు కేంద్రాల ద్వారా 11 యూనిట్లలో 299 మెగావాట్ల విద్యుత్తుత్పత్తిని కొనసాగిస్తున్నారు. బుధవారం వరకు ఎత్తిపోతల పథకాలతోపాటు శ్రీశైలం జలాశయానికి 1.759 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు జూరాల ప్రాజెక్టు ఈఈ శ్రీధర్ తెలిపారు. ఈ నీరు గురువారం ఉదయానికి శ్రీశైలం చేరుతుందని అంచనా.

బుధవారం కృష్ణా, గోదావరి బేసిన్లలోని రిజర్వాయర్లలో నీటినిల్వలు

ప్రాజెక్టు	పూర్తి స్థాయి నీటిమట్టం (టీఎంసీలలో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీలలో)	మధ్యన్న వరద (క్యూసెక్కులలో)	బయటకు వదులుతున్న వరద (క్యూసెక్కులలో)
ఆలమట్టి	129.72	115.91	176570	176570
నారాయణపూర్	37.64	31.97	211884	185000
జూరాల	9.66	8.61	180000	185116
తుంగభద్ర	100.86	26.69	22954	0
శ్రీశైలం	215.807	31.04	216346	45
నాగార్జునసాగర్	312.045	126.47	957	957
ఫలితించల	45.77	0.98	144	0
ప్రకాశం బ్యారేజీ	3.07	2.98	5202	5202
సింగూరు	29.91	0.44	15	15
నిజాంసాగర్	17.803	0.11	37	11
శ్రీరామసాగర్	90.313	5.66	675	232
మధ్యమానేరుదాగ్యం	25.873	3.38	0	83
దిగువమానేరుదాగ్యం	24.07	3.33	0	204
కడెం ప్రాజెక్టు	7.6	6.05	20919	13483
ఎల్లంపల్లి	20.175	7.63	19096	596
దమశ్వేరం	2.93	2.84	729000	729000

గోవిందాల పంపుహౌస్ నుంచి ఒకటో పంపు ద్వారా ఎల్లంపల్లి జలాశయంలోకి చేరుతున్న కాళేశ్వరం జలాలు

ఎల్లంపల్లిలోకి కాళేశ్వర జలాలు

గోలివాడ పంపుహౌస్‌లో వెట్ రన్ విజయవంతం

రామగుండం, న్యూస్‌టుడే: ఎట్టకేలకు కాళేశ్వరం పథకం ద్వారా గోదావరి జలాలు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరాయి. జులై 6న మేడిగడ్డ వద్ద ఎత్తిపోతల పథకం ప్రారంభం కాగా బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడలోని సుందిళ్ల పంపుహౌస్ నుంచి నీటిని ఎల్లంపల్లి జలాశయంలోకి ఎత్తిపోశారు. రాత్రి 7.20 గంటలకు పంపుహౌస్‌లో మొదటి పంపుమోటార్‌ను ప్రారంభించి ఎల్లంపల్లి జలాశయ సమీపంలోని కెలిపర్ ఛాంబర్‌లోకి నీటిని విడుదల చేశారు. 40 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మోటార్ 2,600 క్యూసెక్కుల నీటిని ఎల్లంపల్లి జలాశయంలోకి ఎత్తిపోస్తోంది. కాళేశ్వర పథకం జలాలు జులై 29న సుందిళ్ల పంపుహౌస్‌లోని సెవ్ రెగ్యులేటర్ ఛాంబర్ వద్దకు హుస్తి స్థాయిలో చేరాయి. మంగళవారం నుంచి ఒకటో పంపుమోటార్ ప్రారంభించేందుకు ప్రొజెక్టు అధికారులు సన్నాహాలు చేపట్టి బుధవారం ఉదయం సెవ్ రెగ్యులేటర్ ఛాంబర్ నుంచి పోరేజ్ సంపులోకి 128 మీటర్లకు నీటిని విడుదల చేశారు. మధ్యాహ్నం నుంచి పంపుహౌస్ వెట్ రన్ ప్రక్రియను నిర్వహించారు. రాత్రి మోటారును ప్రారంభించగా ఎల్లంపల్లి జలాశయంలోకి నీటిని ఎత్తిపోస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సంహారాధారు పెంటారెడ్డి, కాళేశ్వరం పథకం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు ఆధర్యంలో ప్రొజెక్టు నిర్మాణ కంపెనీ ఇంజనీరింగ్ అధికారులు సన్నాహాలు చేపట్టి బుధవారం ఉదయం సెవ్ రెగ్యులేటర్ ఛాంబర్ నుంచి పోరేజ్ సంపులోకి 128 మీటర్లకు నీటిని విడుదల చేశారు. మధ్యాహ్నం నుంచి పంపుహౌస్ వెట్ రన్ ప్రక్రియను నిర్వహించారు. రాత్రి మోటారును ప్రారంభించగా ఎల్లంపల్లి జలాశయంలోకి నీటిని ఎత్తిపోస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సంహారాధారు పెంటారెడ్డి, కాళేశ్వరం పథకం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు ఆధర్యంలో ప్రొజెక్టు

సిద్ధార్థ మరణంపై సందేహాలెన్నో..

- తెలియని ఒత్తిడే కారణమా?
- సేవాభావము నష్టాలబాట పట్టించిందా?

ఈనాడు డిజిటల్ - బెంగళూరు

కన్నడనాట నవ్య పారిశ్రామిక, వ్యాపారోన్నతికి బాటలు వేసిన వి.జి.సిద్ధార్థ ఆత్మహత్య ఉదంతం కార్పొరేట్ వ్యాపార ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆయన బలవన్మరణం వార్త వినగానే వ్యాపారంలో నష్టాలేమోనన్న అభిప్రాయాలు తొలత వ్యక్తమైనా.. ఆ వెంటనే ఆనేక అనుమానాలు మొదలయ్యాయి. కేఫ్ కాఫీ డే గత మార్చిలో వెల్లడించిన వార్షిక నివేదిక ప్రకారం సిద్ధార్థ పేరిట ఉన్నాయని చెబుతున్న అప్పులు రూ.6,500 కోట్లకుపైనే. ఇందులో సిద్ధార్థకు చెందిన ఐటీ కంపెనీ 'మైండ్ ట్రీ' షేరును కూడా విక్రయించి అప్పుల్లో దాదాపు రూ.3 వేల కోట్లను తీర్చారు. ఇక మిగిలిన అప్పు తీర్చడంలో ఆయనకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో ఆయన తన చాలే ఆస్తులిచ్చి సమాధానం అని నిర్ణయించుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సిద్ధార్థ కని పించకుండా పోయారని తెలిసిన క్షణంలోనే ఆయనపై ఏదో తెలియని ఒత్తిడి ఉందని రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు బహిరంగంగానే సందేహాలు వ్యక్తం చేయడం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం.

వ్యాపారంలో దిట్ట

కర్ణాటకలో లక్షలాది ఎకరాల్లో కాఫీ తోటలున్నా దీటైపై ఆధారపడిన వారి జీవితాలు మాత్రం మెరుగుపడలేదు. అంతర్జాతీయ మార్కెట్లో కాఫీ గింజల ధర కిలో రూ.90 పలుకుతుంటే రైతులకు కాఫీ బోర్డు చెల్లించేది రూ.10 మాత్రమేనని, ఈ పరిస్థితిలో మార్పు రావాలంటూ 1994లోనే సిద్ధార్థ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాఫీ రైతుల వాస్తవిక ఆదాయానికి అద్దంగా ఉన్న పద్ధతులను మార్చాలని పట్టుబట్టి మరీ రైతులే నేరుగా కాఫీ ఉత్పత్తులు ఎగుమతి చేసే వెసులుబాటు కల్పించడం. అదే తెగువతో కర్ణాటకలో అమాల్గామేటెడ్ కాఫీ బీన్స్ను స్థాపించి ప్రపంచ ప్రఖ్యాత 'స్టార్‌బక్స్' సరసన తన సంస్థను నిలిపారు. 1400కు పైగా దేశ విదేశీ కాఫీ డే శాఖల్లో 50 వేల మందికి ఉపాధి కల్పించారు. 'మైండ్ ట్రీ' పేరిట ఐటీ సంస్థనూ ఆరంభించారు. ఇన్ఫోసిస్ సంస్థపై అంతగా గురి లేని రోజుల్లోనే ఆ తక్కువ ధర (ఒక్కొటి రూ.95)కు షేర్లు కొని బడితల లాబానికి విక్రయించారు.

తన మానసపుత్రిక కాఫీ డేలో సిద్ధార్థ

నష్టపోతానని తెలిసినా..

పదో తరగతి, డిగ్రీలు చదివి ఉపాధి లేని గ్రామీణ నిరుద్యోగులకు తన కంపెనీలో ఉపాధి కల్పిస్తే బాగుంటుందని భావించి 'గ్రామ తరంగ్' అనే సేవా కార్యక్రమానికి సిద్ధార్థ శ్రీకారం చుట్టారు. గ్రామాల నుంచి అతి తక్కువ విద్యార్హతతో వచ్చిన వారికి ఆంగ్ల భాషపై పట్టు, కమ్యూనికేషన్, కంప్యూటర్ నైపుణ్యం నేర్పించి మరీ ఉద్యోగాలు ఇప్పించారు. ఇలా శిక్షణ కోసం రూ.కోట్లు వ్యయం చేస్తే కష్టమని తోటి వాళ్లు సలహా ఇచ్చినా పట్టించుకోలేదు. కాఫీ డేలో సాధారణ ఉద్యోగి జీతాన్ని, జీవితాన్ని మార్చేశారు. ఇక్కడే డిమాండ్, సరఫరా మధ్య సంబంధం తెగిపోయిందని, ఆయన సేవాభావం కూడా కాఫీ డే సంస్థల నష్టానికి ఓ కారణమైందని సిద్ధార్థ వ్యాపార జీవితాన్ని దగ్గరగా గమనిస్తున్న వారు అభిప్రాయపడుతుంటారు. చనిపోవడానికి మూడు రోజుల ముందు సిద్ధార్థ తన కంపెనీ సీఏఓలకు ఓ ఉత్తరం రాశారు. ఐదులో తానొక వివల వ్యాపారినంటూ ప్రకటించుకున్న సిద్ధార్థ.. తనపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా ప్రస్తావించారు. ఈ ఒత్తిడి ఒక్క సిద్ధార్థకు మాత్రమే కాదని- ఇన్ఫోసిస్ మాజీ సీఏఓ బాలకృష్ణన్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ వంటి వ్యాపార దిగ్గజాలు అభిప్రాయపడుతున్నారు. ఐదేళ్లుగా నిజాయతీగా వ్యాపారాలు చేయలేని పరిస్థితి మొదలైందని పీరి వాదన. ఈక్విటీ ఫండ్ మేనేజర్ తనపై ఒత్తిడి తెచ్చారని సిద్ధార్థ ప్రస్తావించడాన్ని నిగ్గు తేల్చాలని కిరణ్ మజుందార్ షా డిమాండ్ చేస్తుండగా- ట్యాక్స్ ఉగ్రవాదం వ్యాపారులను బీభగోలుపుతోందని ఇండియా ఫౌండ్ ప్రాజెక్ట్ సంస్థ వ్యవస్థాపకులు అనురాగ్ సక్సేనా ఆరోపించటం గమనార్హం. బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, ఐదేళ్లుగా దేశంలో వ్యాపారాలు స్తంభించేందుకు ఇదే ఒత్తిడి కారణమని వ్యాపార రంగ దిగ్గజాలు అరో పిస్తున్నారు. కాంగ్రెస్ నేతల్లో మరో అడుగు ముందుకేసి దీన్ని రాజకీయ హత్యగానే భావించాల్సి వస్తుందంటూ ట్వీట్లు చేశారు.

సిద్ధార్థ మరణం వెనుక అదృశ్య శక్తులు: దేవేగౌడ

కాఫీడే యజమాని సిద్ధార్థ మృతిపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించాలని మాజీ ప్రధానమంత్రి హెచ్.డి.దేవేగౌడ సూచించారు. సిద్ధార్థ మృతి కర్ణాటకకే కాదు.. దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు. వేల మందికి ఉపాధి చూపిన సిద్ధార్థతో తనకు 33 సంవత్సరాలుగా పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మహత్య చేసుకున్నారంటే నమ్మశక్యంగా లేదన్నారు.

నమ్మలేక పోతున్నా

కాఫీడే సిద్ధార్థ.. కర్ణాటక ఆస్తి. ఆయన మృతి చెందారంటే నమ్మలేకపోతున్నానని మాజీ మంత్రి డీకే శివకుమార్ (కాంగ్రెస్) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేలమందికి కన్నడిగులకు ఉద్యోగాలిచ్చి, అందరినీ తనవారిగా చూసుకున్నారన్నారు. సిద్ధార్థ విషయంలో ఆదాయపు పన్ను శాఖ వ్యవహారంపై తాను ఇవ్వుడే ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనన్నారు.

విచారణ జరిపించాల్సిందే

సిద్ధార్థ మృతి వెనక అదృశ్య హస్తాలు న్నాయనే సందేహంపై విచారణకు ఆదేశించాలని మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య డిమాండ్ చేశారు. ఆయనను పలువురు వేధించారనే అంశం సిద్ధార్థ లేఖ ఆధారంగా గుర్తించవల్సున్నారు.

విషణ్ణ వదనాలతో సిద్ధార్థ మామ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ, అత్త ప్రేమ

సిద్ధార్థ మృతదేహానికి బుధవారం చిక్కమగళూరులో నివాళులు అర్పిస్తున్న కర్ణాటక ముఖ్యమంత్రి యడియూరప్ప

కన్నీరు మున్నీరైన కార్మికులు

న్యూస్‌టుడే యంత్రాంగం: చిక్కమగళూరు జిల్లా మూడబిద్రి సమీపంలోని చేతగుళ్లిలోని తోటలో 'కాఫీ కింగ్' సిద్ధార్థ భౌతికకాయానికి బుధవారం సాయంత్రం అంత్యక్రియలు ముగిసే సమయానికి.. కట్టలు తెగిన శోకసంద్రాలు ఎన్నో! ఆయన ఇద్దరి కుమారులూ ఏకకాలంలో చితికి నిప్పంటించే వేళ అక్కడి వారి వేదన వర్ణనాతీతం. కాఫీ డే వ్యవస్థాపకునిగా గుర్తింపు దక్కించుకున్న సిద్ధార్థ కన్నడిగులకు ఉద్యోగాలు ఇప్పిస్తూ కార్మిక లోకానికి ప్రత్యక్ష దైవంగా మారారు. తన మామ ఎస్.ఎం.కృష్ణ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలోనూ ఏటువంటి సిఫార్సులు లేకుండానే వ్యాపారాన్ని నిర్వహించిన విలువలు ఆయన సొంతం. వి.జి.సిద్ధార్థ పెళ్లి (60) పోస్ట్ షష్టిపూర్తి శ్రీమంతుల జాబితాలోనే కాదు.. భారతదేశంలోని మొదటి 100 మంది కోటీశ్వరుల్లో ఒకరిగానూ గుర్తింపు దక్కించుకున్నారు. అలాంటి వ్యక్తి అనుమానాస్పద రీతిలో బలవన్మరణానికి పాల్పడటంతో కాఫీ డేలో పని చేస్తున్న 30 వేల మందితో పాటు, ఆయన 12 వేల ఎకరాల కాఫీ తోటల్లోని పాతిక వేల మంది కార్మికులు తామూ ఒంటరి వాళ్లమయ్యామంటూ విలపించారు.

కాఫీయే కాదు.. ఇంకా చాలా!

'కాఫీతో పాటు ఇంకా చాలా జరగొచ్చు' అన్నది కాఫీడే నినాదం. దానికి తగ్గట్టుగానే అక్కడ కేవలం కాఫీయే కాక.. ఇంకా చాలా దొరుకుతాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. వర్తమాన సమస్యల దగ్గర్నుంచి, భవిష్యత్తు ప్రణాళికల వరకు చర్చలకు వేదికగా యువత మెచ్చే చోటది. టీ, కాఫీ, నమోసాతో పాటు.. ఇంకా బ్రౌనీస్, స్మూతీస్, స్లషెస్, బిర్యానీ, ఫ్రెంచ్ ఫ్రైస్.. ఇలా యువత మెచ్చిపి అక్కడ చాలా దొరుకుతాయి. 25 ఏళ్లలోపు వయసున్న భారతీయుల్లో 40% మంది ఆహ్లాదంగా గడిపేందుకు దాన్నే ఎంచుకుంటున్నారు.

చిన్ననాటి స్నేహితులను కలవాలన్నా, కాసేపు ప్రశాంతంగా కూర్చుని ఏదైనా ప్రాజెక్టు గురించి నెట్‌లో వెతకాలన్నా, అమ్మా నాన్నలను తీసుకెళ్లి వాళ్లకి మంచి బిర్యానీ పెట్టించాలన్నా, పెళ్లిచూపుల తర్వాత అమ్మాయితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నా.. నేటి సాఫ్ట్‌వేర్ తరానికి వెంటనే గుర్తుకొచ్చే స్థలం కాఫీడేనే. ఒకప్పుడు కేవలం టీ మాత్రమే తాగే భారతీయ యువతను రూ. 150 వెచ్చించి కప్పు కాఫీ తాగే స్థాయికి తీసుకొచ్చినది కచ్చితంగా సీసీడీనే. స్టార్‌బక్స్ లాంటి బహుళజాతి కాఫీ అవుట్‌లెట్లు రావడాలకి ముందే సుమారు గంటన్నర పాటు వేచిచూసి మరీ కాఫీ తాగిన అనుభవాలు ఎన్నో. ఇలా ఒక్కటేమిటి.. ఎన్నో రకాలుగా ఈ కాఫీ డే సంస్థ యువతకు చేరువైంది. ఇప్పుడు ఈ సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలిసి ఎంతోమంది ఆవేదన చెందుతున్నారు. ఇది కేవలం ఒక సంస్థ కాదు.. ఒక భావోద్వేగం అని చెప్పడానికి ఇవే నిదర్శనాలు.

కళ్ల ముందు అద్భుతం

అంతర్జాతీయంగా స్టార్‌బక్స్ ఏం చేసిందో భారతదేశంలో కేఫ్ కాఫీడే అదే చేసిందని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఒకరు చెప్పారు. బెంగళూరు బ్రిగేడ్ రోడ్డులో 1996లో ఒళ్లు కేఫ్‌లో మొదలైన ఈ ఔట్‌లెట్లు ఇపుడు దేశవ్యాప్తంగా 243 నగరాల్లో 1,843 కేఫెలతో పాటు ఆరు దేశాల్లో కూడా విస్తరించాయి. కాఫీని అన్ని రకాలుగా చేయొచ్చని తనకు అభ్యుదయ బాటలో తొలినాళ్లలో తోటలో 'కాఫీ కింగ్' సిద్ధార్థ భౌతికకాయానికి బెంగళూరుకు చెందిన ఒక కంపెనీ షెఫ్‌లతో ట్రైనింగ్ ఇచ్చి చెప్పారు. అప్పటివరకు సినిమాల్లో మాత్రమే చూసిన వాతావరణాన్ని తొలినాళ్లలో కళ్లకు చూసినప్పుడు ఆ అద్భుతం వల్ల తనకు నోట మాట రాలేదని, అప్పటి కప్పుడే కాఫీడేతో ప్రేమలో పడిపోయానని ముంబయికి చెందిన కన్నబ్లెంటు అన్నారు. కాఫీడేలో దొరికే హాట్ చాకెట్ అంటే తాను పడిచస్తానన్నది హైదరాబాదీ బీటెక్ విద్యార్థి అభిప్రాయం. తన అన్నకు ఉద్యోగం వచ్చినపుడు తొలి జీతంతో కాఫీడేలో స్నేహితులకు పార్టీ ఇవ్వాడని, దానికి తననూ తీసుకెళ్లగా ఇంటర్నేషనల్ నుంచే తాను ఆ మధుర స్మృతులను ఆస్వాదించగలిగానని మరో యువకుడు చెప్పారు. ఇంకొందరిని ప్రేమాపతం చేసిన వీజీ సిద్ధార్థ వనపోయారంటే యువత జీర్ణించుకోలేకపోతోంది.

చెన్నైన తెలిసాళ్లలో సమీపంలో మళ్లవిరతో..

తల్లిదండ్రులతో..

రైతుకు సూర్యానుగ్రహం

- సొంతంగా పాలాల్లో సౌరవిద్యుత్ కేంద్రాలు పెట్టుకోవచ్చు
- 10 ఎకరాల్లో 2 మెగావాట్ల ఉత్పత్తికి అవకాశం
- ఆ సౌరవిద్యుత్‌ను రాష్ట్ర డిస్కంలు కొనుగోలు చేయాలి
- వ్యవసాయ బోర్లకు ఏర్పాటుచేసుకుంటే 30 శాతం రాయితీ
- మరో 30 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి
- కుసుమ్ పథకం మార్గదర్శకాలు జారీచేసిన కేంద్రం

మహబూబ్‌నగర్ జిల్లా పడకల్ గ్రామంలో సౌరపాయ బోరుకు ఏర్పాటుచేసిన సౌరవిద్యుత్ ఫలకాలు

"మీ కు సొంత భూమి పదెకరాలుందా ఉంటే అందులో మీరే సొంతంగా 2 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యమున్న సౌరవిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చు. అది ఏర్పాటుచేసేంత ఆర్థికశక్తి మీకు లేకుంటే ఏడైనా ప్రైవేటు కంపెనితో ఏర్పాటు చేయించవచ్చు. అక్కడ ఉత్పత్తి చేసే సౌరవిద్యుత్‌ను తప్పనిసరిగా రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) కొనాలి" అని కేంద్ర నూతన, సంప్రదాయేతర ఇంధన మనరుల మంత్రి తృశ్రా ఆదేశాలు జారీచేసింది. దేశంలో వ్యవసాయ బోర్లకు సౌరవిద్యుత్ ఏర్పాటుకు కేంద్రం 'ప్రధానమంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఎవం ఉత్థాన్ మహాభియాన్'(కుసుమ్) పథకం ఆమలుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీచేసింది. ఇందులో రైతుల బోర్లకు సౌరవిద్యుత్ ఒక్కటే కాకుండా సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తికి అవకాశమున్నది ఏదీ ఏర్పాటుచేసుకున్నా 30 శాతం రాయితీ ఇస్తామని స్పష్టం చేసింది. ఈ పథకం కింద రాయితీలకు 2022లోగా రూ.34,422 కోట్లను విడుదల చేస్తామని అన్ని రాష్ట్రాలకు తెలిపింది.

ముఖ్యాంశాలు...

- దేశంలో మొత్తం 17.50 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సౌరవిద్యుత్ ఏర్పాటు చేయాలి. ఒక్కో బోరుకయ్యే వ్యయంలో 30 శాతం సొమ్మును కేంద్రం రాయితీగా ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరో 30 శాతం రాయితీగా ఇవ్వాలని సూచించింది. మిగిలిన 40 శాతం సొమ్ములోనూ 30 శాతం బ్యాంకు నుంచి రుణంగా ఇప్పించి మిగిలిన 10 శాతాన్ని రైతు పెట్టేలా చూడాలి.
- ఈ పథకం కింద ఒక వ్యవసాయ బోరుకు గరిష్ఠంగా 7.5 అశ్వికశక్తి(హెచ్‌పీ) సామర్థ్యమున్న మోటారుకు సౌర విద్యుత్ ఏర్పాటుచేసుకోవచ్చు.
- రైతులు సొంతంగా వ్యవసాయ బోర్లకు సౌరవిద్యుత్ పెట్టుకునే అవకాశాలు లేకపోతే మరో మార్గం ఉంది.
- కొందరు రైతుల సహకార సంఘంగా ఏర్పడి లేదంటే ఇప్పటికే ఉన్న సంఘాల ఆధ్వర్యంలో ఖాళీ భూముల్లో గరిష్ఠంగా 500 కిలోవాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు ఉత్పత్తి సామర్థ్యమున్న సౌరవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటుచేసుకోవచ్చు. పీటిని ఎక్కడెక్కడ ఏర్పాటు చేసుకోవచ్చు అనేది తెలుపుతూ ప్రతి సబ్‌స్టేషన్ వారీగా డిస్కం వెబ్‌సైట్‌లో వివరాలు ప్రదటించాలి. వాటి ప్రకారం ముందుకొచ్చే రైతు లేదా రైతుల సంఘానికి పాంటు ఏర్పాటుచేసుకునే స్థలం వరకు విద్యుత్ లైను ఏర్పాటుచేయాలి. అక్కడ ఉత్పత్తి అయిన సౌరవిద్యుత్‌ను డిస్కం కొని రైతులకు సొమ్ము చెల్లించాలి. ఇలా కొన్నందుకు డిస్కంకు సైతం యూనిట్‌కు 40 పైసలు లేదంటే మెగావాట్‌ ఏడాదికి గరిష్ఠంగా రూ.6.60 లక్షలను కేంద్రం ప్రోత్సాహకంగా చెల్లిస్తుంది. ఇలా వరసగా అయిదేళ్ల పాటు మొత్తం రూ.33 లక్షల చొప్పున డిస్కంకు కేంద్రం ఇస్తుంది. ఈ పాంత్ర ఏర్పాటు వల్ల వాటి పరిధిలో బోర్లకు సౌరవిద్యుత్ లభిస్తుంది. తద్వారా సాధారణ విద్యుత్ సరఫరా భారం డిస్కంలకు తగ్గుతుంది.
- రైతుకు సొంతంగా 2 మెగావాట్ల వరకు పాంయి ఏర్పాటుచేసుకునే శక్తి లేకుంటే ఏదైనా కంపెనీకి భూమిని కౌలుకిచ్చి పాంయి ఏర్పాటు చేయించవచ్చు. కౌలుకింద ఏకరానికింత అని లేదంటే ఆఫ్రుడ ఉత్పత్తయ్యే విద్యుత్ యూనిట్‌లో కొంత అని రైతుకు చెల్లించాలి.
- కుసుమ్ కింద 17.50 లక్షల బోర్లకు సౌరవిద్యుత్ అమర్చితే ఏటా 8 వేల మెగావాట్ల వరకు ఉత్పత్తి అవుతుంది అంచనా.

తెలంగాణలో కష్టమే...

రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నందున రైతులు సొంత ఖర్చు కొంత పెట్టి సౌరవిద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రాకపోవచ్చని విద్యుత్ అధికారులు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం బోరుల మాదిరి సౌరవిద్యుత్ ఏర్పాటుచేయిస్తే సొరణ కరెంటు కొనుగోలు, సరఫరా భారం తగ్గుతుంది. దీనివల్ల ఏటా రూ.5 వేల కోట్ల వరకు వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు ఇస్తున్న రాయితీ భారం తగ్గుతుందని వారు వివరించారు. రైతులు ఖాళీ భూముల్లో సౌరవిద్యుత్ కేంద్రాలు ఏర్పాటుచేసుకుంటే 25 ఏళ్ల పాటు డిస్కం నుంచి నిరంతర ఆదాయం వస్తుందని వారు చెప్పారు.

- ఈనాడు, హైదరాబాద్

వరంగల్ ఆర్జేడీ కార్యాలయం హైదరాబాద్‌కు

ఈనాడు, హైదరాబాద్: కళాకాల విద్యాశాఖకు చెందిన వరంగల్ ఆర్జేడీ కార్యాలయాన్ని హైదరాబాద్ కేంద్ర కార్యాలయానికి తరలించాలని ఆ శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ నిర్ణయించారు. రాష్ట్రంలో 5, 6 జోన్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పర్యవేక్షణకు వరంగల్‌లో ఆర్జేడీ కార్యాలయం ఉండగా.. హైదరాబాద్ నగర కేంద్ర కోసం హైదరాబాద్‌లో ఒక ఆర్జేడీ పనిచేస్తున్నారు. వరంగల్ ఆర్జేడీ కార్యాలయం కూడా హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఉంటే సమన్వయం బాగుంటుందని నవీన్ మిత్తల్ భావిస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఆద్దె భవనంలో నడుస్తున్న కార్యాలయాన్ని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. వరంగల్ ఆర్జేడీ దర్శన్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో సీతాఫలమండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయభాస్కర్‌కు పూర్తిస్థాయి అదనపు ఆర్జేడీగా నియమించనున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో తొలి మహిళా పీసీసీఎఫ్

ఈనాడు, హైదరాబాద్: కళ్ల పీసీసీఎఫ్‌గా టీఫ్ ప్రైవేట్‌లైఫ్ వార్డెన్ (1986 బ్యాచ్) ఆర్.శోభకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ పోస్టులో నియామకమైన తొలి మహిళా అధికారిణి ఆమే కావడం గమనార్హం.

మధ్యమానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో పాదయాత్ర

సిరిసిల్లపట్టణం, న్యూస్‌టుడే: దింతమదకలో ఇంటింటికీ రూ.10లక్షలు ఇస్తున్నారని, మధ్యమానేరు ప్రాజెక్టు నిర్వాసితులో ఇంటికో కుటీరు తయారు చేశారని ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. దింతమదక ప్రజలు ఏం త్యాగం చేశారు.. మధ్యమానేరు నిర్వాసితులు ఏం పాపం చేశారో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం చేపట్టిన దీక్షానిర్వాసితుల ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టిన దొరికి న్యాయం చేసిన కేసీఆర్ ఆత్మగారి దొరికి ఎందుకు అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. కొడుపాకలో కేసీఆర్ బందువులకు ప్యాకేజీ ఇచ్చిన ప్రభుత్వం నిర్వాసితులందరికీ ఆలాగే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పద్దెని మిదేళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ రూ.2లక్షల ప్యాకేజీ ఇవ్వాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇన్ని రోజులు మేముంటామా శాసనసభ్యుడు రమేశ్‌బాబు నిర్వాసితుల సమస్యలు కనిపించలేదని, తాము పాదయాత్ర చేస్తామని చెప్పడంతోనే రాత్రికి రాత్రి కలెక్టరేట్‌ను కలిసి భూనిర్వాసితుల సమస్యలపై చర్చించారన్నారు. నియోజకవర్గంపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ఎంతటిదో ఈ విషయాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. దర్నాలో ఆఖిలపక్ష నేతలు పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, ప్రతాప రామకృష్ణ, బొడిగె శోభ, కేకే మహేందర్‌రెడ్డి ముంపుగ్రామాల బాధితుల అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

చేములవాడ మండలం అగ్రహారం నుంచి సిరిసిల్లకు పాదయాత్రగా వస్తున్న మధ్యమానేరు ముంపు నిర్వాసితులు

గళమెత్తిన వైద్యులు

- ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు
- ప్రైవేటులో 80శాతానికిపైగా నిలిచిన వైద్యసేవలు
- సర్కారు దవాఖానాల్లో ఆలస్యంగా ఓపీ సేవలు

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు గళమెత్తారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. సర్కారు ఆసుపత్రుల్లో ఓపీ, ముందే నిర్ణయించిన శస్త్రచికిత్సల విధులను బాహాటంగా బహిష్కరించారు. అత్యవసర సేవలకు మాత్రం హాజరయ్యారు. ప్రభుత్వ వైద్యులు విధులకే వెళ్లడానికి ముందే సుమారు గంటన్నర పాటు వేచిచూసి మరీ కాఫీ తాగిన అనుభవాలు ఎన్నో. ఇలా ఒక్కటేమిటి.. ఎన్నో రకాలుగా ఈ కాఫీ డే సంస్థ యువతకు చేరువైంది. ఇప్పుడు ఈ సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలిసి ఎంతోమంది ఆవేదన చెందుతున్నారు. ఇది కేవలం ఒక సంస్థ కాదు.. ఒక భావోద్వేగం అని చెప్పడానికి ఇవే నిదర్శనాలు.

నిమ్స్‌లో ఆందోళన చేస్తున్న వైద్యులు

ప్రభుత్వం ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఎన్ఎంసీ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఎన్ఎంసీని రద్దు చేసి వైద్యవిద్యను, ప్రజారోగ్యాన్ని కాపాడాలని వైద్యవిద్యార్థులు డిమాండ్ చేశారు. కరీంనగర్, ఖమ్మం తదితర జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల్లోనూ వైద్యులు నిరసనల వ్యక్తంచేశారు. సాయంత్రం దాకా ఓపీనాసుపత్రుల్లో ఆందోళనలు కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ విజయవంతమైందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో ఓపీసేవలు ఆలస్యంగా ప్రారంభమవడంతో రోగులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు.

రెరాలో నమోదు కాని ప్రాజెక్టులపై చర్యలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్థిరాస్తి నియంత్రణ సంస్థ (రెరా) కొన చర్యలకు సిద్ధమైంది. ఈ చట్టం కింద నమోదు కాని స్థిరాస్తి సంస్థల ప్రాజెక్టులపై లేఅవుట్ ప్లాట్లు, విల్లాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల క్రయవిక్రయాలు జరగకుండా హెచ్చరిక నోటీసులు జారీ చేయనుంది. స్థిరాస్తి నియంత్రణ చట్టం అమలోకి వచ్చినప్పటి నుంచి (2017 జనవరి 1) రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల వివరాలను నియంత్రణ సంస్థ వద్ద తప్పని సరిగా నమోదు చేయాలి. 2017 జనవరి 1 నుంచి 2018 ఆగస్టు 31 వరకు ఆసుపత్రులనుంచి ప్రాజెక్టుల నమోదుకు.. ఉచితంగా, ఆపరాద రుసుముతో పలు మార్లు గడువు పెంచారు. రెరాలో నమోదు అయిన సంస్థల ప్రాజెక్టుల క్రయవిక్రయాలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అయినప్పటికీ కొన్ని సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోలేదు. వాటికి మరోసారి గడువు పొడిగించి అవకాశం ఇవ్వకూడదని రెరా నిర్ణయించింది. నమోదు కాని ప్రాజెక్టుల వివరాలను బహిరంగంగా ప్రకటించనుంది.

మకరందం

మా చిరునామా: **మకరందం**, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501 512
makarandam@enadu.in

మహోన్నతమైన శక్తికి...
అంతులేని భక్తికి ప్రతీక గరుడుడు.
ప్రహ్లాదశ్చామి దైత్యానాం
కాలః కలయతామహం ।
మృగాణాంచ మృగేంద్రోహం
వైనతేయశ్చ పక్షిణాం ॥
'పక్షుల్లో గరుత్మంతుడు నేనే' - శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో స్వయంగా చెప్పిన మాట ఇది.
ఇంతకుమించి గరుత్మంతుడి ఘనత చెప్పడానికి మరొక ఉదాహరణ అవసరం లేదు.

వేద వీధుల్లో విహంగుడు!

మనెర్సరితో పోల్చలేనంత బలం గరుత్మంతుడి సొంతం. వేలం తన రెక్కలు విసిరి రాక్షసుల ప్రాణాలు సంహరించే మహత్తరశక్తి ఆతనికి ఉంది. గరుడదేగం అందుకోవడం మరే ఇతర ప్రాణికీ సాధ్యం కాలేదని పురాణవచనం. శ్రీహరి వాహనంగా, ధ్వజుడిగా మాత్రమే కాదు... తల్లిని దాస్యం నుంచి విడిపించిన గొప్ప పుత్రుడిగా గరుత్మంతుడు నేటికరనికి మార్గదర్శకుడు. శ్రావణ శుద్ధ పంచమి గరుత్మంతుడు పుట్టిన రోజు. ఆ రోజును గరుడ పంచమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆయనను అర్చించిన వారికి సర్పబాధల నుంచి విముక్తి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

గరుత్మంతుడి పేరుతో ఆదర్శనవేదంలో ప్రత్యేకంగా 'గరుడోపనిషత్' ఉంది. ఇందులో గరుత్మంతుడిని 'విషదహారి' అనే పేరుతో ప్రత్యేకంగా వివరించారు. గరుత్మంతుడి విగ్రహ స్వరూపం కూడా ఇందులో ఉంది. దీని ప్రకారం... గరుత్మంతుడు తన కుడిచేతిని స్వస్తికంగా, ఎడమపాదాన్ని కుంచితంగా ఉంచి విష్ణుపుకు నమస్కరిస్తున్న భంగిమలో ఉంటాడు. ఆభరణాలుగా శ్రేష్ఠమైన జాతికి చెందిన నాగుల్ని ధరిస్తాడు. వాసుకి అనే సర్పాన్ని యజ్ఞోపవీతంగా, తక్షకుడిని నడుముకు సూత్రంగా, కర్కోటకుడిని మెడలో హారంగా ధరిస్తాడు. కుడిచెవికి పద్మమిని, ఎడమచెవికి మహాపద్మమిని కుండలాలుగా పెట్టుకుంటాడు. శిరస్సుపై శంఖుము, ఋజాల మధ్య గుళ్ళకుము అలంకారాలుగా ఉంటారు. ఇతర ఆభరణాలు కూడా సర్పాలే. ఆతడికి పొడవైన బాహువులు, పెద్ద ముఖం, మంద చంద్రుల కాంతివంతమైన ముఖం ఉంటాయి. గరుత్మంతుడిని ధ్యానించడం, అర్చించడం వల్ల కలిగే ఫలితాలు ఈ ఉపనిషత్తులో ఉన్నాయి.

● పక్షిజాతిలో మనవెంటనే దళ్ళనిది, గరుత్మంతుడికి మాత్రమే దక్కిన ఘనత అతని పేరుతోనే ఒక పురాణం ఏర్పడటం. వ్యాసమహర్షి రాసిన 18 పురాణాల్లో గరుడ పురాణం ఒకటి. శ్రీమహావిష్ణువు స్వయంగా గరుత్మంతుడికి ఉపదేశించిన ధర్మ రహస్యాలన్నీ ఇందులో ఉంటాయి. ఇలా ఒక సేవకుడు, పక్షిజాతికి చెందిన వ్యక్తి పేరుతో ఉన్న ఒకే ఒక పురాణం ఇది.

● గరుత్మంతుడి పరాక్రమానికి, శక్తికి ప్రతీకగా నిలిచే మట్టం రామాయణంలో ఉంది. ఇంద్రజిత్తు నాగాస్త్ర ప్రయోగంతో రామలక్ష్మణులిద్దరూ మూర్ఛపోతారు. నాగపాశాల నుంచి వారిని విడిపించటం ఎవరివల్ల కాలేదు. ఇంతలో గరుత్మంతుడు మహాప్రభంజనంగా దేవలోకం నుంచి వస్తాడు. అతడు వస్తున్నప్పుడు వీచిన గాలికి సముద్రం ఆల్లకల్లోలమవుతుంది. అతడు రామలక్ష్మణులను సమీపించటంతోనే వారిని బంధించిన నాగపాశాల్నీ విడిపోతాయి. గరుడుడి స్పర్శతో క్షణకాలంలో గాయాలు మాని, వారిద్దరికీ దివ్యతేజస్సు కలుగుతుంది. గరుత్మంతుడే ఆయుకోలేకపోతే రామాయణం ఏ మలుపు తిరిగేదో!

● తిరుమల కొండపై శ్రీవారికి జరిగే ప్రాత్యూషార్చాల్లో అగ్రతాంబూలం గరుత్మంతుడిదే. శ్రీహరి ఉత్సవాల ప్రారంభసూచకంగా గరుడ చిత్రం ఉన్న పతాకాన్ని అర్చకస్వాములు ఎగురవేస్తారు. ఉత్సవాలకు రావాల్సిందిగా ముక్కోటి దేవతల్ని ఆయనే ఆహ్వానిస్తాడు. ఆలాగే, బ్రహ్మోత్సవాల్లో జరిగే వాహనసేవల్లో గరుడ వాహనసేవకే ఎంతో ప్రత్యేకమైంది. దాసుడిగా, మిత్రుడిగా, విసనకర్రగా, ఆసనంగా, ఆవాసంగా, ధ్వజంగా... ఇలా తన జీవిత సర్వస్వాన్నీ శ్రీహరి సేవకు అంకితం చేసిన దాసోత్తముడైన ఆయనను వైష్ణవ సంప్రదాయంలో గరుడాళ్వార్ పేరుతో కొలుస్తారు.

● అన్నమాచార్యులు తన సంకీర్తనల్లో అనేక చోట్ల ఈ పక్షీశ్వరుని స్తుతిస్తాడు. 'గరుడదివ్యాల వెర్రె కమలాక్షు పెండ్లికి పురుషులిచే వచ్చి పై పై సేవించెను' అంటూ నల్లనిస్వామి వివాహ వేడుకల వైభవానికి ఆయన కూడా ఓ కారణమంటాడు అన్నమయ్య.

– కప్పగంతు రామకృష్ణ

ప్రతి వ్యక్తీ రాత్రి నిద్రపోయే ముందు
రామం స్కందం హనూమంతం
వైనతేయం వృకోదరం ।
శయనే యఃస్మరేన్నిత్యం
దుస్వప్నం తస్య నశ్యతి ॥
శ్లోకాన్ని చదువుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి. రాముడు, సుబ్రహ్మణ్యస్వామి, హనుమంతుడు, గరుత్మంతుడు, భీముడు - వీరిని తలుచుకుంటే దుస్వప్నాలు కలగవని దీని భావం. మనిషికి కలిగే బాధను తీర్చే శక్తి పక్షికి ఉండటం గమనించదగిన విశేషం.

థాయ్‌లాండ్ దేశంలో శతాబ్దాల కాలంగా గరుత్మంతుడి ఆరాధన వ్యాప్తిలో ఉంది. ఇప్పటికీ అక్కడి అనేక చిత్రాల్లో గరుత్మంతుడి ఆకారం ప్రతిబింబిస్తూ ఉంటుంది. ప్రత్యేకించి అక్కడి ప్రభుత్వం తమ జాతీయచిహ్నంగా గరుత్మంతుడి చిత్రాన్ని ఎంపిక చేసుకుంది. థాయ్‌లాండ్ విమానయాన సంస్థలు తమ విమానాలకు 'గరుడ' అనే పేరు పెట్టుకున్నాయి.

ఈనెల 5 గరుడ పంచమి

రామయ్యా... నేనున్నానయ్యా!

ఎంత వెతికినా సీతమ్మ జాడ తెలియకపోవటంతో నిరాశకు గురైన హనుమంతుడి బృందం ప్రాయోపవేశం చేయాలని నిశ్చయించుకుంటుంది. వారి మాటల మధ్యలో జటాయువు ప్రస్తావన వస్తుంది. ఇదంతా గమనిస్తూ ఆ పక్కనే ఉన్న సంపాతి తన తమ్ముడు జటాయువు మరణవార్త విని ఒక్కసారిగా బోరున విలపిస్తాడు. రెక్కలు తెగిన కారణంగా ఎగరలేని స్థితిలో ఉన్న సంపాతి వానరులను తన వద్దకు పిలిపించుకుని జరిగిన విషయమంతా తెలుసుకుంటాడు. ఉత్తమశ్రేణి పక్షిజాతికి చెందిన తాను చాలా దూరం చూడగలనని మెలుకా, లంకలో సీతమ్మ తనకు కనిపిస్తోందని, అక్కడకు చేరుకుని సీతమ్మకు ధైర్యం చెప్పాలని అనేక సూచనలు చేస్తాడు. దీంతో వానరులకు ఉత్సాహం కలుగుతుంది. ఏం చెయ్యాలో తెలియని పరిస్థితి నుంచి కార్యసాధనకు మార్గం దొరుకుతుంది. రామకార్యంలో భాగం పంచుకున్న పుణ్యానికి సంపాతికి రెక్కలు వస్తాయి. మానవుడు చెయ్యలేని మహత్కార్యమైన పనిలో పక్షిజాతి భాగం పంచుకుంది.

శ్రావణ మాసమంటే
గోపురం
పసుపు పాడి
మరియు కుంకుమ
Shop Online @ www.gopuramproducts.com
Email : yvs@gopuramproducts.com

చిలుక చెప్పిన వేదం

వేదవ్యాస మహర్షి తపస్సుకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై అతడికి గొప్ప జ్ఞాన సంపన్నుడైన పుత్రుడు జన్మిస్తాడని వరమిస్తాడు. ఒకసారి వ్యాసుడు అరణ్యంలో మధిస్తున్న సమయంలో అటుగా వచ్చిన మృతాచి అనే అప్సరసను చూసి ఆమెను తీవ్రంగా కోరుకుంటాడు. మహర్షి తనని శపిస్తాడేమోనని భయపడిన మృతాచి చిలుక రూపం ధరించి ఎగిరిపోతుంది. ఆ సమయంలో స్కలించిన వేదవ్యాసుడి వీర్యం నుంచి చిలుక ముఖంతో శుకమహర్షి జన్మిస్తాడు. పుట్టుకతోనే వేదాంతిగా ఉన్న శుకుడు తర్వాతి కాలంలో భాగవతాన్ని ఏడురోజుల్లో పరీక్షిత్తుకు ఉపదేశించి అతడు మోక్షాన్ని పొందేలా చేస్తాడు. మానవజాతి తరించే సులభమార్గాన్ని ఉపదేశించటానికి కారణమైంది పక్షిజాతికి చెందిన చిలుక.

త్రిగయల్లో కుక్కుట ధ్వజం!

గయాసురుడిని సంహరించడం కోసం బ్రహ్మదేవుడు ఆడికి శరీరాన్నే వేదికగా చేసుకుని గొప్ప యజ్ఞం ప్రారంభిస్తాడు. ముందుగా చేసుకున్న నియమం ప్రకారం యజ్ఞం పూర్తికావడం కలిగితే ఆ రాక్షసుడిని త్రిమూర్తులు సంహరిస్తారు. యజ్ఞం పూర్తికావస్తున్నా రాక్షసుడు ఏమాత్రం కదలకుండా నిశ్చలంగా ఉంటాడు. ఇది గమనించిన పరమేశ్వరుడు కుక్కుట (కోడి) రూపంలో భూత కూస్తాడు. దీంతో సమయం ముగిసిందని భావించిన గయాసురుడు కదులుతాడు. నియమభంగం కావడంతో త్రిమూర్తులు అతడిని పాతాళానికి తొక్కేస్తారు. గయాసురుడి శిరస్సు నాభి, పాద ప్రాంతాలు మహాపుణ్యక్షేత్రాలుగా ఏర్పడతాయి. పరమేశ్వరుడు కుక్కుటేశ్వరుడిగా అవతరిస్తాడు. ఈ ప్రాంతమే పాదగయగా (ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంగా ప్రసిద్ధి పొందింది. రాక్షసుడి సంహారానికి, గొప్ప క్షేత్రం ఆవిర్భవించటానికి పక్షిజాతికి చెందిన కోడి సహాయం అపారమైంది.

మీ కోసం

శ్రావణమాసం...
ఆహ్లాదానికే కాదు ఆధ్యాత్మిక సౌరభాలనూ వెదజల్లే కాలమిది...
ఈ నెలలో ప్రతి రోజూ పుణ్యప్రదమైనా...
కొన్ని పర్వదినాలు మాత్రం మరింత విశేషమైనవి...

మంగళగౌరీ వ్రతం:

శ్రావణ మాసంలో వచ్చే ప్రతి మంగళవారం విశేషమే. ఆ రోజు మంగళగౌరీ దేవిని మహిళలు అర్చిస్తారు. తన భర్త ఆయన శివుడు కాలకూట విషం తాగినా... తన మాంగల్యానికి ఏ ప్రమాదం లేదని నిశ్చయంగా ప్రకటించిన దేవత మంగళగౌరి. ఆమెకే సర్వ మంగళ అని పేరు. ఈ మాసంలో ప్రతి మంగళవారం రోజు మహిళలు ఈ మంగళగౌరీ వ్రతం చేసుకుంటారు. ముఖ్యంగా నవ వధువులు ఈ వ్రతాన్ని తప్పనిసరిగా ఆచరిస్తారు. వ్రతం రోజు మహిళలు పూజావేదికపై మంగళగౌరిని ప్రతిష్ఠించి, చేతికి తోరాలు కట్టుకుంటారు. వ్రతకథను విని తోటి ముత్తయిదువులకు శెనగలు, చలిమిడి వాయనంగా ఇస్తారు.

శుక్రవారం... వరలక్ష్మి:

శ్రవణ నక్షత్రం శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రం. ఈ నక్షత్రంతో కూడిన పౌర్ణమి గల మాసమైన శ్రావణం చాలా శుభప్రదం. ఈ మాసంలో రెండో శుక్రవారం నాడు వరలక్ష్మీవ్రతం ఆచరించడం సంప్రదాయం. పౌర్ణమి ముందు వచ్చే ఈ శుక్రవారం విశేషమైందని చెబుతారు. పురాణాల ప్రకారం చారుమతికి కలలో కనిపించి వరలక్ష్మీదేవి ఈ వ్రతవిధానాన్ని ఉపదేశించింది. కొత్తకోడలికి అత్తవారు ఈ శ్రావణమాసంలో ఇచ్చే కానుకను 'శ్రావణపట్టే' అంటారు. అందులో లక్ష్మీదేవి ప్రతిమ(రూపు) ఉంటుంది. ఆ బంగారు ప్రతిమను పూజావేదికపై అమర్చుకొని, కలశం ఏర్పాటు చేసుకొని వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. చారుమతీ వృత్తాంతం ప్రధానాంశంగా గల వ్రతకథను విని, ముత్తయిదువలకు వాయినాలు ఇస్తారు.

ప్రతి ఇంటా లక్ష్మీ కళ!

రేపటి నుంచి శ్రావణమాసం

శ్రావణ పౌర్ణమి:

మహావిష్ణువు హయగ్రీవరూపంలో అవతరించిన పర్వదినం శ్రావణ పౌర్ణమి. ఆ సంవత్సరమే ఉపనయనం ఆయన పటువులకు ఈ పూర్ణిమనాడు ఉపాకర్మ నిర్వహిస్తారు. విద్యాభ్యాస శుభారంభ పర్వదినం ఇది. నూతన యజ్ఞోపవీతధారణ కూడా ఆ రోజే. లౌకిక విద్యలతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానం హయగ్రీవుని అనుగ్రహంతో కలుగుతుంది. అందుకే ఈ రోజు మహావిష్ణువును.. విశేషంగా హయగ్రీవ రూపంలో అర్చించే సంప్రదాయం ఉంది. వేదరూపుడైన దత్తాత్రేయుణ్ణి, వేదమాత గాయత్రీదేవిని అర్చించే విధానమూ ప్రచారంలో ఉంది. సోదరి సోదరుల ప్రేమకు సంకేతంగా నిర్వహించే రాఖీ పండగ కూడా ఇదే రోజు.

శ్రీకృష్ణాష్టమి :

శ్రావణ మాసం కృష్ణపక్ష అష్టమి నాడు దేవకీవసుదేవులకు శ్రీకృష్ణుడు పుత్రుడుగా జన్మించాడని భాగవతం చెబుతోంది. ఈ పర్వదినాన్ని కృష్ణాష్టమిగా చేసుకుంటారు. దీనినే గోకులాష్టమి, జన్మాష్టమిగా పిలుచుకుంటారు. ఈ రోజు శ్రీకృష్ణుణ్ణి భక్తిశ్రద్ధలతో పూజించి, పాలు, పెరుగు, వెన్న మొదలైనవి నివేదన చేస్తారు. మరో సంప్రదాయం ప్రకారం బాలింతలకు పెట్టే పదార్థాన్ని స్వామికి నివేదన చేస్తారు. వేయించిన మినపపిండిలో పంచదార కలిపి దీనిని తయారుచేస్తారు. కొన్ని ప్రాంతాల్లో శొంఠి, మిరియం కలిపి బాగా నూరి, బెల్లంతో పాకంపట్టి, తగినంత నెయ్యి కలిపి వైద్యంగా తయారు చేస్తారు. దీనిని 'కట్టి కారం', 'రాయం', 'శొంఠి ఉక్కిరి' ఇలా వేర్వేరు ప్రాంతాలలో రకరకాల పేర్లతో పిలుస్తారు. కొన్ని ప్రాంతాలలో ఉట్టికొట్టి వేడుకలను సంబరంగా నిర్వహిస్తారు.

– మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి

ఇస్లాం సందేశం

నిజమైన స్నేహం!

హితం కోరేవాడు స్నేహితుడంటారు. స్నేహితుడు కష్టాల్లో ఆదుకుంటాడు. ఆపదలో అండగా నిలబడతాడు. మంచి వారితో స్నేహం సన్మార్గానికి దారి చూపుతుంది. చెడ్డవారితో స్నేహం నరకాగ్నికి ఆహుతి చేస్తుంది. ఖుర్రాన్ అమ్మవారి సాంగత్యంలో గడిపితే ఆ సువాసనలు మనకూ అంటుకుంటాయి. ఆలాగే మంచి స్నేహం కూడా. వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలంటే స్నేహితులే కీలకమన్నది ప్రవక్త బోధన సారాంశం.

"అల్లాజులు అలా దీనిహా ఖలీలీహీ" అన్నారు. అంటే "ఒక వ్యక్తి తన స్నేహితుడి ధర్మంపై ఉంటాడు" అని అర్థం. అందుకే మిత్రుడిని ఎంపిక చేసుకునే ముందు అతనిలాంటిదేదో క్షుణ్ణంగా చదవండి... అతని గురించి పూర్తిగా తెలుసుకోండి అని సూచించారు ప్రవక్త మహనీయులు. ప్రళయం రోజున పరిస్థితి చాలా భయానకంగా ఉంటుంది. అప్పుడు ఏ నీడా కానరాదు. సూర్యుడు భూమికి దగ్గరగా వస్తాడు. ఆ సమయంలో సూర్యుని వేడితో మనిషి పీకల్లోతు చెమటలో మునిగిపోయి ఉంటాడు. ఆలాంటి సమయంలో ఏడు రకాల మనుషులకు మాత్రం ఎలాంటి భయమూ, ఆందోళన దరిచేరదు. ఆ ఏడు రకాల మనుషుల్లో... అల్లాహ్ కోసమే స్నేహం చేసిన వ్యక్తులకు అయిన తన సింహాసనం నీడన చోటు కల్పిస్తారు. మనసులో ఎలాంటి కల్మషం లేకుండా, ఏమీ ఆశించకుండా చేసేదే అల్లాహ్ కోసం చేసే స్నేహం.

– ఖైరున్నీసాబేగం

ఆగస్టు 4 స్నేహితుల దినోత్సవం

వేదం నాదం

చిరంజీవ... సుఖీభవ!

అపమృత్యు భయాన్ని పోగొట్టేది, ఆధ్యాత్మిక చింతనా దీపతిని పెంచేది మృత్యుంజయ మంత్రం. దీన్నే మహా మృత్యుంజయ మంత్రం, త్ర్యంబక మంత్రం, రుద్ర మంత్రం, మృత్యు సంజీవని మంత్రం అని కూడా అంటారు. జీవితంపైనే కాదు మృత్యువుపైనా అపారమైన విశ్వాసంపై మంత్రమిది.

'త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం
ఉర్వారుకమివ బంధనాత్ మృత్యోర్ ముక్షీయ మామృతాత్'

సుగంధ పరిమళం కలిగి పుష్టిని వృద్ధి చేసే మూడు కన్నులున్న ఓ పరమేశ్వరుడా నిన్ను నేను పూజిస్తున్నాను. ఈ పూజకి ప్రతిఫలంగా తొడిమ నుంచి దోసపండు విడిపోయినంత సులభంగా సంసార బంధనాల నుంచి విడిపోయేలా అనుగ్రహించు. అన్నది మంత్ర భావం. ఈ మంత్రంలో మోక్ష అనేమాట్ అమృతంతో సమానమైందిగా చెబుతారు. సంసార బంధనాల్లో పడి కొట్టుకుంటూ, కసింస దైవనామ స్మరణ చేయలేనివారు చాలా మంది ఉంటారు. వారంతా ఎలాంటి వారందే దీనుల అంటే పెట్టుకుని ఉన్న దోసకాయలాంటి వారు. పచ్చి దోసకాయ తీగకు వేలాడుతున్నప్పుడు దాన్ని తెంపడం అంత సులభం కాదు. పైగా దాన్ని తెంచే ప్రయత్నం చేస్తే కాయతోపాటు తీగంతా కదిలి అల్లకల్లోలం అవుతుంది. కానీ దోసకాయ బాగా పండినప్పుడు తీగ నుంచి తొడిమ సులభంగా విడివడుతుంది. నిజానికి నా కుటుంబం, నా వాళ్ళు, నా సంపద అనే భావన నుంచి బయటపడడం అంత సులభం కాదు. దీనికి ఏకైక మార్గం భగవంతుడిని ఆశ్రయించడమే. ప్రతిరోజూ ముక్తిసాధన కోసం భగవంతుడిని స్మరించాలి. ఆ ముక్తి అమృతం లాంటిదని, దాన్ని అనుగ్రహించమని పరమేశ్వరుడిని స్తుతిస్తున్నట్లు కనిపిస్తుంది మంత్రం.

శివుడు త్ర్యంబకుడు. త్రిగుణాతీతుడు. త్రిజన్న పాప సంహారుడు. అలాగే ఆ శివుడి కరుణ సుగంధం వ్యాపించినట్లు భక్త జనావళి అందరిపై వ్యాపిస్తుంది. ఆ స్వామి పుష్టిని పెంపొందిస్తుంటాడు. అలాంటి స్వామి దయతో అమృతత్వంలాంటి ముక్తి లభించాలని కోరుకోవడమే ఈ మంత్రంలోని విశేషం.

– యల్లాప్రగడ మల్లికార్జునరావు

ఇది రుగ్వేదం ఏడో మండలం యాభై తొమ్మిదో సూక్తంలో పన్నెండో మంత్రం. యజుర్వేదంలో, తైత్తిరీయోపనిషత్తులో నూ ఈ మంత్ర ప్రస్తావన ఉంది. మార్కండేయుడు ఈ మంత్రాన్ని జపించే శివుడి అనుగ్రహాన్ని, చిరంజీవత్వాన్ని పొందాడని, అందుకే ఈ మంత్ర ఆవిర్భావం మృత్యు దోషాన్ని నివారిస్తుందని నమ్ముతారు. ఈ మంత్రంలోని ప్రకరంచలేక అనేక రోగాలను నయం చేసే శక్తి ఉందని కొందరు భావిస్తారు.

ఈనాడు సినిమా

పూజా హెగ్డే

ఆ రెండూ గొప్పవే

"చిత్రసీమలో అనుభవం, అవకాశం... రెండూ గొప్పవే. వచ్చిన అవకాశాలే మనల్ని రాటు తేలేలా చేస్తుంటాయి" అంటోంది పూజా హెగ్డే. ప్రస్తుతం 'వాల్మీకి'లో కథానాయికగా నటిస్తోంది. వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకుడు. పూజా మాట్లాడుతూ "ఎవరి ప్రతిభ ఏంటన్నది తేలాలంటే ముందు అవకాశాలు రావాలి. నాలో ఎంత గొప్ప నటి ఉన్నా ఉండొచ్చు. తను బయటకు రాకపోతే... నాలో ఓ నటి ఉన్న సంగతి ఎవరికి తెలుస్తుంది? ఏ సినిమా బాగా ఆడుతుందో, ఏది ఆడదో లెక్క కట్టడం చాలా కష్టం. ఆ సినిమా వల్ల నేనేం నేర్చుకుంటాను? ఆ సినిమా చేస్తున్నప్పుడు, ఆ పాత్రతో ప్రయాణం చేస్తున్నప్పుడు నేనెంత ఆనందంగా ఉంటాను? అనేదే ఆలోచిస్తా. ఇక విజయం అంటారా? అది ఎప్పుడూ బోనస్‌గానే భావించాలి. అటు విజయం దక్కక, ఇటు పని చేసినందుకు సంతృప్తి లేకపోతే అలాంటి పాత్రలు చేయడంలో అర్థం ఉండదు" అంది.

ఒక ప్రశ్న ఒక జవాబు

ఇన్వేస్టియినా పనిచేయాలన్న తపన మీలో ఇంకా పోలేదు. సిట్టో ఇంకా కష్టపడదామనే స్ఫూర్తి ఎక్కడి నుంచి వస్తుంటుంది?



నాగార్జున

నాగార్జున: అభిమానులు, నన్ను ఇష్టపడే వాళ్ల కళ్లలో ఆనందానికి మించిన స్ఫూర్తి ఎక్కడుంటుంది? నా నుంచి ఓ మంచి సినిమా వచ్చినా, నేను మంచి పాత్ర చేసినా వాళ్లు చాలా సంతోషిస్తారు. అందుకోసమే ఇంకా కష్టపడుతున్నాను. పనిచేయడానికి మించిన ఆనందం మరెక్కడా ఉండదు. బాగోగా కూర్చోవాలంటే నాకు అస్సలు నచ్చదు. నాకు నేనే బోర్ కొట్టేస్తుంటాను. సెట్‌కి వెళ్లాలి, పని చేయాలి.. అనే తపన నన్ను నడిపిస్తుంటుంది. నటన ఒక్కటే కాదు, సినిమాకి సంబంధించిన ఏ వ్యవహారమైనా నాకు కిక్ ఇస్తుంటుంది. మా ఇంట్లో నాతో పాటు చైతూ, అఖిల్ హీరోలైపోయారు. ఇప్పుడు వాళ్లతో పోటీ పడి మరీ పనిచేయాల్సి వస్తోంది.

'రాక్షసుడు'తో నా ప్రయాణం మళ్లీ మొదలైంది

రమేష్ వర్మ, అనుపమ పరమేశ్వరన్, దువా కౌశల్, బెల్లంకొండ సాయిశ్రీనివాస్, కోనేరు సత్యనారాయణ, తలసాని సాయి యాదవ్, అభిషేక్ నామా

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'రాక్షసుడు'. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. రమేష్ వర్మ తెరకెక్కించారు. కోనేరు సత్యనారాయణ నిర్మాత. శుక్రవారం విడుదల అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ "వ్యక్తిగతంగా చాలా ఇష్టమైన చిత్రమిది. ఇంత మంచి కథ దొరకడం నా అదృష్టం. ప్రేక్షకుల ఆదరణ పొందడానికి ఎన్ని కష్టాలైనా నేను సిద్ధమే. చిన్న చిన్న తప్పులు చేశాను. వాటిని సరిదిద్దుకుంటున్నాను. 'రాక్షసుడు'తో నా ప్రయాణం మళ్లీ మొదలైందనిపిస్తోంది. ఇక నుంచి మరిన్ని మంచి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తా" అన్నారు. "బెల్లంకొండ శ్రీనివాస్ సెట్లో చాలా కష్టపడతారు. ఆతనికి ఈ సినిమా ఓ మలుపు కావాలన్నారు అనుపమ. "సాయికి ఇది ఎడవ చిత్రం. తొలి సినిమాకే ఇతర మాస్ కథానాయకులకు తీసిపోని విధంగా పేరు సంపాదించాడు. ఆ తరవాత కొన్ని తప్పులు జరిగాయి. ఇక మీదట సాయి మాస్, కమర్షియల్ చిత్రాల్లోనే నటిస్తాడన్నారు బెల్లంకొండ సురేష్. "ఈ చిత్రానికి బడ్జెట్ మూలం. ఇలాంటి కథ నాలుగేళ్లుగా దక్షిణాదిన రాలేదు. పేరున్న సాంకేతిక సిబ్బందిని ఎంచుకున్నాం. కొన్ని సన్నివేశాలు రీషూట్ కూడా చేశాం. ఎక్కడా రాజీ పడలేదన్నారు నిర్మాత. అనిల్ రావిపూడి మాట్లాడుతూ "ప్రతి సినిమాకీ ఎదగడానికి ప్రయత్నిస్తున్నాడు బెల్లంకొండ. ఈ చిత్రం తనకు మంచి విజయాన్ని అందివ్వాలి. తమిళంలో పెద్ద హిట్టయిన చిత్రమిది. తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుందన్నారు. మళ్లీ డైమన్షన్ వాసు మాట్లాడుతూ "ఈ సినిమా చాలా బాగుంది. ఈ ఏడాది విడుదలైన చిత్రాల్లో పెద్ద విజయం అందుకోబోతోంద"న్నారు. కార్యక్రమంలో తలసాని సాయి యాదవ్, సాగర్, దువా కౌశల్, రాజీవ్ కనకాల, బిక్షు వేణుగోపాల్, బుజ్జి, మాదాల రవి, వెంకట్, అమర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

"చిన్నప్పట్నుంచి నటుడ్ని కావాలని కలలు కనేవాడ్ని. అలాంటిది ఇప్పుడు నా సినిమాలు ఒకటి తర్వాత ఒకటి వరుసగా ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఇదో కలల ప్రయాణంలా ఉంది" అంటున్నారు కార్తికేయ. 'ఆర్ఎక్స్ 100'తో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న కథానాయకుడాయన. నటుడిగా కూడా అందరి దృష్టిని ఆకర్షించారు. తాజాగా అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'గుణ 369' చేశారు. ఆ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా కార్తికేయ హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

విజయం వాళ్లది... ఆస్వాదించేది మేము!

కార్తికేయ

'గుణ 369'... పామ్ముడి బయోపిక్ అని చెబుతోంది మీ చిత్రబృందం. మీరేమంటారు?

మనింట్లో అబ్బాయిలా కనిపించే కుర్రాడి కథ ఇది. ఒంగోలులో ఉండే ఓ మధ్య తరగతి కుర్రాడు బీటెక్‌లో గర్ల్‌ఫ్రెండుకు ప్రపోజ్ చేయడానికి ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తుంటాడు. కుటుంబానికి చెడ్డోడు వాడోడుగా ఉంటూ సంతోషంగా గడిపే అతను ఊహించని రీతిలో కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వస్తుంది. అవేమిటన్నదే ఆసక్తికరం. ఇందులో కథానాయకుడు సూపర్‌హీరోలా కనిపించడు. ఓ సామాన్యమైన కుర్రాడిగానే ఇందులో నేను కనిపిస్తా.

ఈ పేరు వెనక బలమైన ఉందా?

కథానాయకుడికి ఏదో ఒక పేరుండాలి. ఇందులో అతను గుణవంతుడు, మంచి అబ్బాయి. అందుకే గుణ అనే పేరు పెట్టాం. ఆ పేరులో ఒక శక్తి కూడా ఉంది. అయితే గుణ అంటే మళ్లీ కమల్‌హాసన్ సినిమానే గుర్తు చేసుకుంటారని, దానికి 369 జోడించాం. ఇందులో కథానాయకుడు ఓ సందర్భంలో జైలుకి వెళతాడు. అక్కడ అతని నెంబర్ 369 కాబట్టి రెండింటినీ కలిపి పేరుగా నిర్ణయించాం.

మీ గత సినిమా 'హిప్పీ'కి పరాజయాన్ని చవిచూశారు. ఈ సినిమా విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలేమైనా తీసుకొన్నారా?

'హిప్పీ'ని కూడా జాగ్రత్తలు తీసుకోకుండా చేయలేదు. 'ఆర్ఎక్స్ 100' కంటే ఎక్కువగా కష్టపడ్డా. సినిమా విషయంలో మనం ఒక్కరం జాగ్రత్తలు తీసుకొంటే సరిపోదు. ఆన్స్ క్రియేటివ్ సినిమా బాగుంటుంది. కథానాయకుడిని కాబట్టి మేం బయటకి కనిపిస్తుండొచ్చు కానీ, సినిమా వెనక వంద మంది పనిచేస్తుంటారు. ఇంతమందుండి సినిమా విజయవంతం అయ్యిందని, ఈసారి బాగోలేకపోతే ప్రేక్షకులు చూసేయరు.

ఒక సినిమా విజయంలో ఎవరెవరికి ఎంత వాటా దక్కుతుంది?

ఎలాంటి ఫలితమైనా అందులో చిత్రబృందం అంతటికీ సమంగా వాటా ఉంటుంది. కాకపోతే హిట్టయిన సినిమా హీరో చాలా అదృష్టవంతుడు. అతను చేసే తప్పుల పనికి ఎక్కువ వేరొస్తుంది. ఒక కథానాయకుడిగా నేను చేస్తుంది పదిశాతం పనే. ఒక కథపై నిర్ణయం తీసుకొంటాను, సెట్‌కి వెళ్లి దర్శకుడు చెప్పింది చేసి, ఆ తర్వాత ప్రచారం చేస్తాను. మిగతా 90 శాతం పనిని దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు చేస్తారు. ఆ లెక్కన విజయం వాళ్లదే, కానీ దాన్ని ఆస్వాదించేది మాత్రం హీరోలమే.

'ఆర్ఎక్స్ 100' తర్వాత మీ సినిమాల్ని మాస్ కోణం మరింది. హిప్పీలో మాత్రం ముద్దులతో పాటు సిక్స్‌ప్యాక్ చూపించారు.

ఇందులోనూ అలాంటి సన్నివేశాలున్నాయా?

'ఆర్ఎక్స్ 100'లో సిక్స్‌ప్యాక్, ముద్దు సన్నివేశాలున్నా కూడా ప్రేక్షకులు కనెక్ట్ అయ్యింది ఆ పాత్రలోని అమాయకత్వం, గాఢతని చూసే. 'గుణ 369'లోని పాత్రలోనూ ఆ లక్షణాలు కనిపిస్తాయి. కానీ ఈ చిత్రానికి ముద్దులు అవసరం లేదు.

దర్శకుడు అర్జున్ జంధ్యాలతో మళ్లీ సినిమా చేస్తున్నారు. అయనలో అంతగా నచ్చిన విషయాలేమిటి?

అయన నిజాయతీ నాకు నచ్చింది. తెర్పై నా నటనని చూశాక బాగా చేశాని అన్నా ఆనకపోయినా, వంద శాతం కష్టపడ్డాడనే మాట ప్రేక్షకుడి నోటి నుంచి రాబాలనుకుంటా. అర్జున్ జంధ్యాల కూడా అంతే. తాను ఎలాగైతే కథ చెప్పాలనుకొన్నాడో, అలా చెప్పడానికే ప్రయత్నిస్తాడు.

'గ్యాంగ్‌లీడర్'లో విలన్‌గా నటించడానికి కారణమేమిటి?

చాలా ప్రత్యేకమైన పాత్ర అది. ప్రతినాయకుడి పాత్ర అయినా... అందులో కూడా భావోద్వేగాలుంటాయి. కథానాయకుడిగా సినిమాలు చేస్తున్న ఈ దశలో అలాంటి పాత్ర చేయడం ఎందుకని చాలామంది అడుగుతున్నారు. ఇప్పుడు కాబట్టే ఆ సినిమా చేశాను. విలన్‌గా కనిపిస్తాను కాబట్టే నన్ను చూస్తున్నంత సేపూ ప్రేక్షకులు తిట్టుకోవచ్చు కానీ... బయటికొచ్చాక మాత్రం బాగా మాట్లాడుకొంటారు. నాని లాంటి స్టార్ హీరో సినిమా చూసినా నా గురించి మాట్లాడుకోకుండా ప్రేక్షకులు బయటికి రారనే నమ్మకం నాది.

కొత్తగా చెప్తున్న సినిమాల కబుర్లేంటి?

శేఖర్ అనే దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నా. యాభై శాతం చిత్రీకరణ పూర్తయింది. ఆక్టోబరులో ప్రేక్షకుల ముందుకొస్తుంది. శ్రీ అనే మరో కొత్త దర్శకుడితోనూ సినిమా చేయబోతున్నా. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

బాలీవుడ్ మనవైపే చూస్తోంది

జి.నితిన్

"దక్షిణాది సినిమాల స్థాయి పెరిగింది. మరీ ముఖ్యంగా బాలీవుడ్ కూడా మన తెలుగు చిత్రసీమ వైపే చూస్తోంది. తెలుగులో మరిన్ని గొప్ప చిత్రాలు రాబోతున్నాయ"న్నారు జి.నితిన్. ఆయన దర్శకత్వం వహించిన చిత్రం 'ఆశ్వమేధం'. ధృవ కరుణాకరన్ కథానాయకుడిగా నటించారు. ఈనెల 9న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో నితిన్ మాట్లాడుతూ "సైబర్ క్రైమ్ అంశాల నేపథ్యంలో సాగే చిత్రమిది. డిజిటల్ ఎకానమీ గురించి ప్రస్తావించాం. ప్రతి సన్నివేశం కొత్తగా కనిపిస్తుంది. ఎనిమిది యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటి కోసం ధృవ్ చాలా కష్టపడ్డాడు. షూటింగ్‌లో భాగంగా పద్నాలుగు సార్లు గాయపడ్డాడు. అందుకే చిత్రీకరణ ఆలస్యమైంది. దర్శకుడిగా మరాకీలో ఓ సినిమా తీశాను. దానికి అవార్డులు వచ్చాయి. మరో చిత్రం ఈ నెలలోనే విడుదల అవుతోంది" అన్నారు. తెలుగు చిత్రసీమ గురించి మాట్లాడుతూ "అల్లు అర్జున్, ఎన్టీఆర్, రవితేజ లాంటి మాస్ కథానాయకుల చిత్రాలకు డిజిటల్ రైట్స్ రూపంలో మంచి ధర పలుకుతోంది. దక్షిణాది చిత్రాల ప్రభావం బాలీవుడ్‌పై చాలా ఉంది. రాజమౌళి లాంటి దర్శకులు తెలుగు సినిమా ఖ్యాతిని పెంచార"న్నారు.

ఓ రైతు ఇంటికి అతిథిగా తాప్సి

తాప్సి, ప్రకాష్ తోమర్

తాప్సి ఉత్తరప్రదేశ్‌లోని జోహ్రీ అనే ఓ మారుమూల గ్రామానికి వెళ్లింది. అక్కడ ఓ రైతు కుటుంబం ఇంట్లో కొన్ని రోజులు అతిథిగా దిగింది. ఆ ఇంట్లో ఉండే ఇద్దరు ముసలమ్మలతో పాటు పొలానికి వెళ్లి నాట్లు వేయడం, ట్రాక్టర్‌తో దుక్కి దున్నడం నేర్చుకుంది. ఆ ముసలమ్మలు తుపాకీ పేల్చడంలో సిద్ధహస్తులు. వారి శిక్షణలో షూటింగ్ మెలకువలూ నేర్చుకుంది తాప్సి. పల్లెటూరి వాతావరణం, అక్కడి అనుబంధాలు, ఆ ముసలమ్మల జీవితాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని తిరిగొచ్చింది. ఆమె ఇదంతా చేసింది ఓ చిత్రంలో తను చేస్తున్న పాత్రకు సన్నద్ధం అవడం కోసం. ప్రపంచంలోనే వయోవృద్ధులైన షూటర్లుగా గుర్తింపు తెచ్చుకున్న 82 ఏళ్ల ప్రకాశి తోమర్, 87 ఏళ్ల చంద్రో తోమర్‌ల జీవితకథలో తెరకెక్కుతున్న చిత్రం 'సాండ్ కీ ఆంఖ్'. ప్రకాషిగా నటిస్తున్నారు తాప్సి తన పాత్ర గురించి అధ్యయనం కోసమే జోహ్రీ గ్రామానికి వెళ్లొచ్చినట్లు తెలిపింది. "ఆ పల్లెటూరిలో ప్రకాష్, చంద్రో లాంటి శక్తిమంతమైన మహిళలతో కలసి ఉండటం ఓ మంచి అనుభూతినిచ్చింద"ని చెప్పింది తాప్సి.

'సాఫ్ట్‌వేర్ సుధీర్'లో గద్దర్

గద్దర్

ప్రజా గాయకుడు గద్దర్ 'సాఫ్ట్‌వేర్ సుధీర్' చిత్రంలో తన ఆటా పాటతో సందడి చేయబోతున్నారు. "మేలుకో రైతన్నా... మేలుకో' అంటూ సందేశాత్మక గీతం రాసి, పాడటంతో పాటు నటించారు. సుడిగాలి సుధీర్, ధన్య బాలకృష్ణ జంటగా నటిస్తున్న చిత్రమిది. రాజశేఖర్‌రెడ్డి పులిచర్ల దర్శకుడు. కె.శేఖర్ రాజు నిర్మాత. దర్శకనిర్మాతలు మాట్లాడుతూ "ఇటుబంటి నేపథ్యంలో సాగే మిగిలాత్మక చిత్రమిది. సందేశం ఉంటుంది. యువతరంలో వైతన్యం నింపే పాటలో గద్దర్ నటించారు" అన్నారు. "నేను కథానాయకుడిగా నటిస్తున్న మొదటి సినిమాలో గద్దర్ పాడటం ఆనందంగా ఉంది" అన్నారు సుధీర్. గద్దర్ మాట్లాడుతూ "యువ తరాన్ని రైతాంగంతో కలిసి నడవమని చెప్పే పాట రాసే అవకాశం ఈ సినిమాతో లభించింది. ఈ సినిమా రైతాంగాన్ని కదిలిస్తుందని నమ్ముతున్నా" అన్నారు.

గీతోపదేశం

అడుగూ అడుగూ వెయ్యనిదే అంతరిక్షమే అందేనా
పడుతూ పడుతూ లేవనిదే పసి పాదం పరుగులు తీసేనా
మునిగీ మునిగీ తేలనిదే మహాసంద్రమే లొంగేనా
కలగీ కలగీ వెలగనిదే కొవ్వొత్తి చీకటిని తలమేనా
ముగింపే ఏమైనా మధ్యలో వదలొద్దురా ఈ సాధన

గీతం: ఓడిపోవడం అంటే అసలోడిపోవడం కాదే...
చిత్రం: చిత్రలహరి, రచన: చంద్రబోస్
– పంపినవారు: సి.నరసింహులు, తాడిపత్రి

వసుంధర

కాలేజీ చదువు పూర్తవడం అలస్యం ఉద్యోగాల్లో చేరిపోతోంది యువత. రంగం ఏదయినా అందులో రాణించాలనుకుంటే ముందునుంచీ పెంచుకోవాల్సిన నైపుణ్యాలు కొన్ని ఉన్నాయి. అవేంటో చూద్దామా...

● మీ బలాలపై ఇప్పటినుంచే దృష్టి పెట్టండి. బలహీనతల్ని తగ్గించుకునే ప్రయత్నం చేయండి. ఉద్యోగంలో చేరక సవాళ్లు ఎదుర్కోవడం కన్నా... ముందునుంచే నైపుణ్యాలు మెరుగుపరచుకోవడం వల్ల మిగిలినవారికంటే సులువుగా కెరీర్ నిచ్చెన ఎక్కగలుగుతారు.

గెలుపు మెట్లు ఎక్కేద్దామా

● పరీక్షల్లో తప్పితే... కానేపు బాధపడి మళ్లీ చదివేందుకు సిద్ధమవుతారు కదా.. చేయబోయే ఉద్యోగానికి ఇదే ఆన్వయించుకోవాలి. ముఖ్యంగా ఏ విషయంలోనైనా విఫలమైనా, పొరపాటు చేసినా కుంగిపోకుండా లోపాలు దిద్దుకునేలా చూసుకోవాలి.

● విధుల్లో సమస్యలు, సవాళ్లు, ఒత్తిళ్లు అనేవి సర్వసాధారణం. కొన్నిసార్లు నిరుత్సాహం ఆవరిస్తుంది. చాలామంది వీటన్నింటితో కుంగిపోయి లక్ష్యాన్ని వదిలేస్తారు. మీరు ఆ పని చేయకండి. ఉద్యోగంలో ఇవన్నీ మామూలేనని తెలుసుకోండి. వాటినుంచి ఎలా బయటపడాలో ఆలోచించుకోవాలే తప్ప ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు.

● ఇష్టంగా అడుగుపెట్టిన రంగంలో విజయం సాధించాలనుకోవడం మంచిదే. దాంతోపాటు వ్యక్తిగత జీవితమూ ముఖ్యమని మరవకండి. ఎంత తీరిక లేకపోయినా... మీకంటూ కొంత వ్యక్తిగత సమయం పెట్టుకోండి. అభిరుచులకు ప్రాధాన్యం ఇవ్వండి. వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం వంటివన్నీ మిమ్మల్ని ఎప్పుడూ చురుగ్గా ఉంచుతాయి.

పాలిచ్చే ప్రతి తల్లికీ బోలెడు సందేహాలు. పాపాయికి సరిపడా పాలు పడాలంటే... ఏం తినాలి, ఏం తినకూడదు... ఇలా ఎన్నో ఉంటాయి. ఈ సమయంలో ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే అదనంగా కెలొరీలు అందేలా చేసుకోవాలి. అదేలాగో తెలుసుకుందామా...

పాలివ్వాలంటే... ఇవి తినాలి

తల్లి పాల వారోత్సవం సందర్భంగా

బాలింతకు ప్రత్యేకించి ఇనుము, క్యాల్షియం, పొటాషియం, విటమిన్ ఎ, డి వంటి పోషకాలు అవసరం అవుతాయి. ఇవి తల్లిపాల ఉత్పత్తిని పెంచుతాయి. అదనంగా 600 కిలో కెలొరీలు అవసరం. అసలు ఏ పదార్థాలు తీసుకోవాలంటే...

● **ఓట్‌మీల్:** ఇందులో అధికమొత్తంలో ఇనుము లభిస్తుంది. ఇది ప్రసవం అయ్యాక వచ్చే రక్తహీనతను నిరోధించడానికి చాలా అవసరం. రక్తహీనత ఉంటే పాల ఉత్పత్తి తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇనుము రక్తంలోని ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది క్రమంగా తల్లిపాల ఉత్పత్తి ఆయ్యేలా చేస్తుంది. ఇనుము కోసం బెల్లం, ఖర్జూరాలూ తీసుకోవడం మంచిది.

● **వెల్లుల్లి:** బాలింతల్లో పాలు పెరిగేందుకు ఇది ఎంతో తోడ్పడుతుంది. దీంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోజనాలూ ఎక్కువే. సాధారణంగా పసిపిల్లల్లో గ్యాస్ సమస్య వల్ల కడుపు నొప్పి వస్తుంది. దీనిని నివారించడంలో వెల్లుల్లి కీలకంగా పని చేస్తుంది.

● **పచ్చి బొప్పాయి:** ఇది శరీరంలో ఆక్సిటోసిన్ ఉత్పత్తిని పెంచి పిల్లలకు సరిపడా పాలు వృద్ధి చెందేలా చేస్తుంది. దీన్ని ఉడికించి కూర రూపంలో తిన్నా, ఆలానే సలాడ్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. థాయ్ రెస్టారెంట్‌లలో దీన్ని ఎక్కువగా వాడతారు.

● **పండ్లు:** వీటిల్లో అధికమొత్తంలో పోషకాలు లభిస్తాయి. ఇవి మలబద్ధకాన్ని నిరోధిస్తాయి. రోజూ కనీసం రెండు కప్పుల పండ్ల ముక్కలను తినగలిగితే మంచిది. అరటి, మామిడి, తర్బూజా వంటి పండ్లను తీసుకోవడం వల్ల పొటాషియం, విటమిన్ ఎ అధికమోతాదులో లభిస్తాయి.

● **కూరగాయలు, ఆకుకూరలు:** బాలింత తన ఆహారంలో కూరగాయల మోతాదును పెంచాలి. వీటిల్లో కీలకమైన విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు...ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలకూర, ఇతర ఆకుకూరలు, క్యారెట్లు, చిలగడదుంప, గుమ్మడి, బొమ్మాడోలు, తృణ ధాన్యాల వంటివి పాల ఉత్పత్తిని పెంచుతాయి. పాలకూరలో ఎక్కువగా ఇనుము ఉంటుంది. దీన్ని ఉడికించి తినడం మంచిది. పాల ఉత్పత్తిని పెంచడంలో క్యారెట్ ఒకటి. దీనిలో ఎక్కువ మొత్తంలో లభించే విటమిన్ ఎ పాపాయి ఎదుగుదలలోనూ కీలకంగా పనిచేస్తుంది.

● **మొంతులు:** ఈ గింజల్ని వీటిలో మరిగించి టీలా తాగడం మంచిది.

● **నట్స్:** వీటిని తినడం వల్ల శరీరంలో సెరటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది తగినన్ని తల్లిపాలు తయారవడానికి సాయపడుతుంది.

● పాలిచ్చేటప్పుడు శరీరానికి అదనంగా ఖరైజవమ గ్రాములు వరకూ మాంసకృత్తులు ప్రతిరోజూ అవసరం అవుతాయి. అండుకోసం బీన్స్, బఠాణీలు, నట్స్, గింజలు, పాలు వంటివి తీసుకోవాలి. మాంసాహారులైతే చేపలు, కీమా వంటివి తినొచ్చు. సముద్ర ఆహారం తీసుకోవడం వల్ల పాపాయి మెదడు చక్కగా వృద్ధి చెందుతుంది. అందులోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు కీలకంగా పనిచేస్తాయి.

ఇవి వద్దు

పిల్లలకు పాలిచ్చే సమయంలో తీసుకోకూడని పదార్థాలు ఉన్నాయి. అవేంటంటే...!

✦ కృత్రిమ తీపిని అందించే పదార్థాలను, చాక్లెట్లను తినకూడదు. మసాలా దినుసులకు ఈ సమయంలో దూరంగా ఉండటమే మంచిది.

✦ పుల్లటి పండ్లను తీసుకోకూడదు.

✦ అధికమోతాదులో టీ, కాఫీలు తాగడం వల్ల వాటిల్లో ఉండే కెఫీన్ పాపాయి నిద్రకు భంగం కలిగిస్తుంది. సోడాలు, టీలకూ దూరంగా ఉండాలి.

వెతికేకొద్దీ ఎన్నో యాప్‌లు... ప్లేస్టోర్, ఐఓఎస్‌లలో కనిపిస్తున్నా... అందులో అందరినీ ఆకర్షించేవి కొన్నే! ప్రపంచ ప్రఖ్యాతి సంపాదించే వాటినైతే వేళ్లమీదే లెక్కేయొచ్చు. ఈ మహిళలు తయారు చేసిన యాప్‌లు ఆ అతికొద్ది వాటిలో ప్రముఖంగా ఉంటాయి. ఇంతకీ వాళ్లెవరూ... ఏం చేశారంటే...

తల్లులు చల్లగా ఉండాలని...

శివరీనా సరీక్ ఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ పూర్తి చేసింది. తరువాత వ్యవస్థీకోలో ఉద్యోగం సంపాదించింది. అక్కడ ఉద్యోగం చేసే సమయంలో ఆమె దగ్గరి బంధువుల్లో ఒకరికి కొన్ని కారణాల వల్ల గర్భస్రావం అయ్యింది. మరికొన్ని రోజుల్లో ఓ చిన్నారి తమ జీవితాల్లోకి రాబోతోందని ఆమె కుటుంబం పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. చాలా రోజుల పాటు వారిని కుంగిపోయేలా చేసిన ఈ సంఘటన సరీకనూ ఎంతో కలచివేసింది. తన బంధువు లాంటి చాలామంది మహిళలకు అండగా నిలవాలని అప్పుడే అనుకొంది. కొన్ని నెలల పాటు ఎందరో గర్భిణులు, తల్లులతో మాట్లాడింది. వారి అవసరాలను తెలుసుకుంది. తరువాత తన బృందంతో కలిసి ప్రెగ్నెబడ్డీ యాప్‌ను అభివృద్ధి చేయడం మొదలుపెట్టింది. ఇది గర్భిణులకు, పిల్లల పెంపకానికి ఎంతో ఉపయోగపడుతుంది. నివుణులు సందేహాలకు సలహాలు ఇస్తారు. గర్భిణి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి యాపిల్ వాచ్ ద్వారా అందుబాటులో ఉన్న ఏకైక మెటర్నల్ యాప్ ఇది. ఈ స్టార్టప్ ప్రారంభించిన ఏడాదిలోనే దీనికి మంచి స్పందన వచ్చింది. అప్పటికే దేశవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది దీన్ని వినియోగించడం మొదలుపెట్టారు. ఈ యాప్‌ను మార్కెటింగ్ చేయడంలో సరీక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రత్యేకంగా మహిళ కోసమే తయారు చేయడంతో దీని ప్రాముఖ్యాన్ని ఎవరూ గుర్తించలేదు. కొన్ని రోజుల తరువాత యాపిల్ సంస్థ మహిళా స్టార్టప్‌లను ప్రత్యేకంగా ప్రోత్సహించింది. అందులో భాగంగా ఈ యాప్‌నకు చేయూతనందించింది. ప్రెగ్నెబడ్డీకి ఇప్పటికే ఎన్నో పురస్కారాలు వచ్చాయి.

హిట్ వికెట్ కేరాఫ్ కీర్తి సింగ్

కీర్తి సింగ్‌కు చిన్నప్పటి నుంచే క్రికెట్ అంటే ఇష్టం. ఎప్పుడూ మ్యాచ్‌లు చూసేది. ఆటకు సంబంధించిన విషయాలను స్నేహం చర్చించేది. టీనేజ్ నుంచే ఫోన్లో ఆడేది. వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్)లో బీటెక్ చదివే రోజుల్లో ఆన్‌లైన్ గేమింగ్‌లో పాల్గొనేది. ఎంబీఏ చేసేప్పుడు ఎక్కువ సమయం ఇటువంటి గేమ్స్‌కే కేటాయించేది. గోల్ఫ్ క్లాష్, యూంగ్‌బర్ట్స్, క్యాండీ క్రష్ ఇలా ఏ ఆటనూ వదలకుండా ఆడేది. ఒత్తిడిని అధిగమించడానికి ఇవి ఆమెకు ఎంతో ఉపకరించాయట. ఎంబీఏ తరువాత మంచి వేతనంతో అమెజాన్‌లో ఉద్యోగం సంపాదించింది. కొన్ని రోజులు ఉద్యోగం చేసిన తరువాత హైదరాబాద్‌కు చెందిన మిత్రుడు కళ్యాణ్‌రెడ్డి తన స్టార్టప్ ఆలోచనను కీర్తితో పంచుకున్నాడు. అలా హైదరాబాద్‌లో 2015లో హిట్‌వికెట్ అనే క్రికెట్ గేమ్‌ను మిత్రులిరు కలిసి ప్రారంభించారు. దీనికోసం ఆమె అప్పటి వరకు పొదుపు చేసుకున్న డబ్బును పెట్టుబడిగా పెట్టింది. మంచి వేతనంతో ఉన్న ఉద్యోగాన్ని కీర్తి వదిలేస్తానంటే ఆమె తల్లిదండ్రులు వద్దని వారించారు. రిస్కు తీసుకోవడానికి ఇదే సరైన సమయమని వారికి నచ్చజెప్పింది. కొన్ని రోజుల తరువాత హిట్‌వికెట్ ఇండియా గేమింగ్ సెక్టార్‌లో ఎక్కువ మంది ఆడే ఆటగా అవతరించింది. దీన్ని మొత్తం వంద దేశాల్లో రెండు మిలియన్ల కంటే ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. వినియోగదారులు రోజులో 32 నిమిషాలు ఆట కోసం కేటాయిస్తున్నారు. 2018లో గూగుల్ గేమ్ యాక్సెలరేటర్ ఆసియా ప్రోగ్రాం దీన్ని 'హై గ్రోత్ పొటెన్షియల్' స్టార్టప్‌గా ఎంపిక చేసింది. ఈ సంస్థ నుంచి చివర సారిగా విడుదలైన 'హిట్‌వికెట్ సూపర్ స్టార్'ను రెండు రోజుల్లోనే లక్షా ముప్పై వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆస్ట్రేలియా, యూకే, యూఎస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ఈ ఆటకు ఆదరణ ఎక్కువ. 2020 వరకు దేశంలో ఎనిమిది మిలియన్ల వినియోగదారులను సంపాదించడమే లక్ష్యంగా ఇది పని చేస్తోంది. 'ఉద్యోగం వదిలేటప్పుడు నేను బాధపడలేదు. ఉద్యోగిగా ఉండటం వేరు. వ్యాపారవేత్తగా మారడం వేరు. నాకు నేనుగా ఏదైనా చేయడానికి ఎప్పుడూ ఇష్టపడతా. స్టార్టప్‌లో మనం ఎంత తొందరగా నిర్ణయాలు తీసుకుంటామనేదానిపైనే దాని అభివృద్ధి ఆధారపడుతుంద'ని అంటుంది కీర్తి సింగ్.

అతివలు దిద్దిన యాప్‌లు

వంట చేసే యాప్‌తో...

శిల్పా భట్ 16 ఏళ్ల వయసులోనే ఓపెన్‌జీఎల్ డెవలపర్‌గా తన జీవితాన్ని ప్రారంభించింది. మణిపాల్ యూనివర్సిటీలో చదువుకుంది. ఆమె అప్పటికే కర్ణాటక ఉడిపిలోని సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీ రోబోసాఫ్ట్‌తో కలిసి పని చేసింది. ఈ సంస్థ వ్యాపారాన్ని విస్తరించాలని భావించింది. అలా 2008లో 99గేమ్స్‌ను ప్రారంభించింది. ఆటను అభివృద్ధి చేయడంలో శిల్పకు ఉన్న ఆసక్తి, అనుభవం ఆమెను సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్‌ను చేశాయి. మొదట్లో పజిల్ గేమ్స్‌ను ఆ సంస్థ అభివృద్ధి చేసేది. ఇవి ప్రపంచ దృష్టిని ఆకర్షించలేవని, పోటీ ప్రపంచంలో ఎదగాలంటే వినూత్నంగా ఆలోచించాలని ఆమె గ్రహించింది. ఇలా స్టార్ చెఫ్ గేమ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇది కుకింగ్, రెస్టారంట్ మేనేజ్‌మెంట్ గేమ్. గరిటె తిప్పడంలో నేర్పరి అయిన శిల్ప దీన్ని రూపొందించడాన్ని ఎంతో ఆస్వాదించింది. స్టార్‌చెఫ్‌ను ప్రపంచవ్యాప్తంగా 20 మిలియన్ల కంటే ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. యూమ్3, సుల్తాన్ వంటి ఆటలను సైతం ఆమెనే రూపొందించింది. శిల్ప ప్రస్తుతం 99గేమ్స్ నుంచి వచ్చే ఆటల డిజైన్లు, అభివృద్ధిని పర్యవేక్షిస్తోంది. వాటిని కూలంకషంగా పరిశీలించి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తోంది. ఆమె గూగుల్ ఇండీ గేమ్ యాక్సెలరేటర్ అనే కార్యక్రమంలో స్నేహం పాల్గొంది.

దూరాలు చెరిపేయండి

చిన్నచిన్న సమస్యలే భార్యాభర్తల మధ్య దూరాన్ని పెంచుతాయి. అవేంటో వాటిని ఎలా సరిదిద్దుకోవాలో చూద్దామా...

● ఈ రోజుల్లో ఉద్యోగాలు చేసే జంటలే ఎక్కువ. ఇది మంచిదే కానీ.. ఉద్యోగం, ఇతర పనుల పేరుతో ఒకరికోసం మరొకరు సమయం కేటాయించుకోవట్లేదేమో గమనించుకోండి. ఈ నిర్లక్ష్యం ఇద్దరి మధ్యా దూరాన్ని పెంచుతుంది. ఆ పొరపాటు చేస్తుంటే వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడం మంచిది. ముఖ్యంగా మీరు కలిసి గడిపే సమయాన్ని పెంచుకోవాలి. రెండు నెలలకోసారి ఇద్దరు మాత్రమే కలిసి ఓ రోజు విహారయాత్రకు వెళ్లడం అలవాటు చేసుకుంటే ఆ దూరం తగ్గుతుంది.

● ఒకే విషయంపై ఇద్దరిమధ్యా వాదన జరిగి ఉండొచ్చు. ఆ వాదనను అక్కడితోనే వదిలేయాలి తప్ప పదే పదే దాన్నే చర్చించుకోవడం సరికాదు. ఒకవేళ ఆ విషయమే మీ ఇంటను ఇబ్బంది పెడుతోంటే కలిసి కూర్చుని పరిష్కరించుకోవడం మంచిది.

● ఇద్దరిమధ్యా భావవ్యక్తీకరణ లోపించినా, ఒకరి ప్రవర్తనను మరొకరు అపార్థం చేసుకున్నా దూరం పెరుగుతుంది. అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడం మంచిది. స్పష్టమైన అవగాహన పెరిగేందుకు అవకాశం వచ్చినప్పుడల్లా మాట్లాడుకోండి. ఒకరిగురించి మరొకరికి తెలుస్తుంది.

● భార్యాభర్తల మధ్య సమస్య తెచ్చిపెట్టే విషయాల్లో డబ్బు ఉంటుంది. ఒకరు ఎక్కువ ఖర్చుచేస్తున్నా, మరొకరు పొదుపుగా ఉన్నా... సమస్యే. దీన్ని అధిగమించాలంటే... ఖర్చుల విషయంలో మీకు ముందునుంచీ ఓ అవగాహన ఉండాలి. భవిష్యత్తుకోసం ఎంత ఆదా చేయాలి, వ్యక్తిగత ఖర్చులు, ఇంటి అవసరాలు... ఇలా అన్నీ కలిసి కూర్చుని మాట్లాడుకుని చూడండి.

బంగారం వెండి

3ఇన ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	36,050	35,900	34,850	36,020
ఆర్నమెంట్	33,680	33,550	32,300	33,350
వెండి (కిలో)	42,210	42,000	41,800	42,300
	ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం	
బంగారం(24క్యా)	34,850	34,800	36,050	36,100
ఆర్నమెంట్	32,220	32,200	33,280	33,330
వెండి (కిలో)	41,200	41,000	42,200	42,300
	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	35,890	35,740	-------	-------
ఆర్నమెంట్	33,380	33,240	3,336	3,333 (గ్ర
వెండి (కిలో)	42,500	42,500	44.80	44.70 (గ్ర

అదరహో అఫ్గాన్ జ్యూయలరీ

అఫ్గాన్ జ్యూయలరీ లేదా కశ్మీరీ బ్రైబల్ జ్యూయలరీ పేరేదైనా ఇప్పుడు ఈ నగలదే హవా. తక్కువ ధరల్లో వేర్వేరు డిజైన్లలో లభించే ఇవి అన్ని వర్ణాల్లో ఇట్టే అతుక్కుపోతున్నాయి. కుర్తీ మీదకు బ్రైడీగా, జీన్స్ టాప్‌ల మీదకు స్టైలిగా సరికొత్తగా కనిపించేలా చేస్తున్నాయి. ఇవి వైవిధ్యమైన రంగుల కలబోతతో చెండి నగల్ని తలపిస్తూ మురిపిస్తున్నాయి. అలాంటి డిజైన్లలో ఇవి కొన్ని...!

నజరానా

వర్షంలో తడవడం వల్ల జుట్టు జిడ్డుగా మారుతుంది. ఈ సమస్యను నివారించాలంటే... తలకు గోరువెచ్చని ఆలివ్‌నూనె రాసుకుని అరగంటయ్యాక షాంపూతో తలస్నానం చేసి చూడండి.

పాపాయి ఆరోగ్యమస్తు

'ఈనాడు వసుంధర కుటుంబం', 'ప్యాంపర్స్'

సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత అవగాహన కార్యక్రమం. ప్రసవానంతరం జిడ్డ ఆరోగ్య సంరక్షణకు సంబంధించి కొత్తగా తల్లైన మహిళలకు తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేయడమే 'పాపాయి ఆరోగ్యమస్తు' కార్యక్రమ లక్ష్యం. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో 10 వేల మందికి పైగా అమ్మలకు ఇది చేరువైంది. ఇప్పుడు మళ్లీ మీకోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సంబంధించి శిశు వైద్య నిపుణుల సలహాలు పొందండి.

తెలంగాణ కార్యక్రమ వివరాలు ఇవి:

నర్సంపేట - 9000598465 (3-8-2019)	పరకాల - 9000598465 (14-9-2019)
చొప్పదండి - 8008551057 (10-8-2019)	సిద్దిపేట - 9100024089 (21-9-2019)
సూర్యాపేట - 7032726179 (17-8-2019)	పాలకుర్తి - 8008551057 (28-9-2019)
నాగర్‌కర్నూల్ - 7032658305 (24-8-2019)	కరీంనగర్ - 8008551057 (5-10-2019)
మహబూబ్‌నగర్ - 7032658305 (31-8-2019)	హన్మకొండ - 9000598465 (12-10-2019)
మెదక్ - 9100024089 (7-9-2019)	వరంగల్ - 7032726179 (19-10-2019)

గమనిక:

● ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే! ప్రవేశం ఉచితం.

● ఇందులో పాల్గొనే వారందరికీ ప్యాంపర్స్ వారి ఉచిత బహుమతులు, లక్కీడ్రా, కంటెస్ట్ విజేతలకు ప్రత్యేక బహుమతులు.

● ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాల కోసం టోల్‌ఫ్రీలో పేర్కొన్న ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

చదువు
నైపుణ్య
10
ఈనాడు కరీంనగర్
గురువారం ఆగస్టు 1, 2019
e-mail: edc@eenadu.in

మెప్పించే.. మొదటి ముద్ర!

ఉద్యోగానికి ఇంటర్వ్యూ అనగానే అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడమే అనుకుంటారు అందరూ. అంతకంటే ముందు కొన్ని అంశాలు ఎంపికపై ప్రభావాన్ని చూపుతాయని గ్రహించరు. చిన్నవిగా కనిపించినా అవి కోరుకున్న కొలువును దక్కనీయకపోవచ్చు.. దగ్గరా చేయవచ్చు. అందుకే వాటిని తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించడం అన్నివిధాలా మంచిది.

ఉద్యోగ జీవితంలోకి అడుగు పెట్టడానికి అవకాశం కల్పించే ప్రధాన మార్గం- మౌఖిక పరీక్ష. దీని ద్వారానే అభ్యర్థులు తాము ఎంతవరకూ ఉద్యోగానికి సరిపోతారో నిర్ణయించుకోగలుగుతారు. ఈ ప్రక్రియకు నిమిషాల నుంచి గంటల వరకూ సమయం పట్టొచ్చు. కానీ ఎంపికవడానికి దోహదపడేది మాత్రం తొలి అభిప్రాయమే. ఆ ముద్ర సరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఇంటర్వ్యూ సన్నద్ధత అనగానే చాలామంది ఎలాంటి ప్రశ్నలు అడుగుతారూ? కష్టమైన, తెలియని ప్రశ్నలు అడిగినప్పుడు ఏం చేయాలీ? ఎలా ప్రవర్తించాలీ.. వంటివన్నీ ఆలోచిస్తుంటారు. సాధన చేస్తుంటారు. ఆ ప్రిపరేషన్ సరైనదే. కానీ అంతకంటే ముందే కొన్ని అంశాలు సెలక్షర్ల దృష్టికి చేరతాయి. వాటి ఆధారంగా అభ్యర్థి సంస్కారం, సంబంధిత ఉద్యోగానికి ఎంతవరకూ సరిపోతారో అనేవి వేస్తారు. కాబట్టి, మంచి అభిప్రాయాన్ని కలిగించడానికి అన్ని కోణాల్లోనూ అప్రమత్తంగా ఉండాలి.

సమయపాలన

చాలామంది ఇంటర్వ్యూ టైమ్‌కి వచ్చామా లేదా అనే చూసుకుంటారు. కానీ నిర్ణీత సమయానికంటే కనీసం 15 నిమిషాల ముందు చేరుకోవడం ఉత్తమం. దీని వల్ల సంస్థ విధానాలను పరిశీలించడానికీ, ఇంటర్వ్యూ తీరు తెలుసుకోవడానికీ వీలవుతుంది. ఉద్యోగం పట్ల అభ్యర్థికి ఉన్న ఆసక్తి ఆ సంస్థ ప్రతినిధులకు అర్థమవుతుంది. ఒక్కోసారి అనుకోని పరిస్థితుల వల్ల ఆలస్యం కావచ్చు. అలాంటప్పుడు ఆ విషయాన్ని ముందుగానే సంబంధిత వ్యక్తులకు తెలియజేయాలి. ఆలస్యానికి కారణం ఎంత బలమైనదైనా వచ్చిన తర్వాత చెబితే అంత సానుకూల ప్రభావం ఉండదు. ముందుగా చెప్పడం మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుంది.

చక్కటి వస్త్రధారణ

అనువైన, అనుకూలమైన వస్త్రధారణతో ఇంటర్వ్యూ గదిలోకి అడుగుపెడితే సెలక్షర్లకు సదభిప్రాయం ఏర్పడుతుంది. దుస్తులు దరిందిగా తీరును బట్టే ఒక్కోసారి వెంటనే నిర్ణయాలు తీసుకుంటుంటారు. కొంత అతిశయోక్తిలా అనిపించినప్పటికీ ఇది నిజమే. తొలి ముద్రకు (ఫస్ట్ ఇంప్రెషన్) ఇదే మొదటి అడుగని చెప్పవచ్చు. చిన్న చిన్న పొరపాట్లను కూడా సీరియస్‌గా తీసుకొని అభ్యర్థి ఉద్యోగం పట్ల ఆసక్తిగా లేరని, ముఖాముఖికి అంతగా ప్రాధాన్యం ఇవ్వడం లేదనే అభిప్రాయానికి వచ్చేస్తారు. దీంతో ప్రతికూల ఫలితాలు ఎదురవుతాయి. ఇంటర్వ్యూ అనగానే సంప్రదాయ దుస్తుల్లోనే వెళ్లాలని చాలామంది భావిస్తుంటారు. హుందాగా కనిపించే ఏ వస్త్రధారణ అయినా మంచిదే. అయితే అది ఉద్యోగానికీ, పరిశ్రమకీ తగినదై ఉండాలి. దుస్తులు నలిగిపోయి, జుట్టు చెదిరిపోయి ఉండకుండా జాగ్రత్త పడాలి.

అన్నీ అందుబాటులో!

పర్సనల్ ఇంటర్వ్యూల్లో చాలా వరకు అభ్యర్థిని నేరుగా ఇంటర్వ్యూ గదిలోకి పంపేయరు. ముందు కొంత మేనర్ వర్క్ ఉంటుంది. విద్యాభ్యాసం, అదనపు నైపుణ్యాలు, వ్యక్తిగత వివరాలు తదితర సమాచార మంతా తీసుకుంటారు. అందుకే రెజ్యూమె, ధ్రువపత్రాల ఔరిజినల్స్, కాపీలు, ఫొటోలు, ఐడెంటిటీ కార్డు వంటివి తప్పకుండా దగ్గరుంచుకోవాలి. రెజ్యూమె ఇదివరకే ఇచ్చినా మళ్లీ ఇవ్వాల్సి రావొచ్చు. కాబట్టి, అదనపు కాపీలు దగ్గర ఉండాలి. వీటితోపాటు ఇంటర్వ్యూ కోసం ఏం ఆడిగారో చెక్ చేసుకొని, వాటిని అందుబాటులో ఉంచుకోవాలి. అన్నింటినీ క్రమపద్ధతిలో ముందురోజే సర్ది పెట్టుకోవాలి. ఇంటర్వ్యూ మధ్యలో ఏదైనా మేనర్ అడిగినప్పుడు వెంటనే తీసి చూపించే విధంగా ఉండాలి. అనవసరమైన కాగితాలు, సెలఫోన్లు, చార్జర్లు, హెడ్‌ఫోన్ల వంటి వాటిని అక్కడ ప్రదర్శనకు పెట్టకూడదు. దాని వల్ల ఎదుటివారు అసహనానికి గురయ్యే అవకాశం ఉంది. పెన్‌ను తప్పకుండా దగ్గర పెట్టుకోవాలి.

ఫలితం నాలుగు నిమిషాల్లోనే!

ఒక సర్వే ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఇంటర్వ్యూ గదిలోకి అడుగుపెట్టిన నాలుగు నిమిషాల్లోపే జరిగిపోతుంటుంది! రిక్రూటర్లలో ఇలా వేగంగా నిర్ణయం తీసుకునేవారు 4.9% మంది ఉన్నారు. 69.9% మంది అభ్యర్థులతో ఎక్కువసేపు మాట్లాడి, ఇతర అంశాలనూ పరిగణనలోకి తీసుకుని నిర్ణయం ప్రకటిస్తారు. 22% మంది మాత్రమే పూర్తి ఇంటర్వ్యూ ముగిసిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తారు. ఇక్కడ ఎక్కువ సమయం తీసుకునే సెలక్షర్లు.. మొదట ఏర్పడిన అభిప్రాయాన్ని రుజువు చేసుకోవడానికే ఇంటర్వ్యూ కొనసాగిస్తారు.

అసహనం వద్దు

ఇంటర్వ్యూ అనగానే కొంత ఆత్రుత, ఆందోళన సహజమే. దాని ప్రభావం ఇంటర్వ్యూ వేదిక పరిసరాల్లో ఎదురయ్యే పరిస్థితులపై పడకుండా చూసుకోవాలి. అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు, రిసెప్షన్ లేదా ఇతర కౌంటర్ల నుంచి అవసరమైన సమాచారాన్ని పొందడానికి వేచి ఉండాల్సి వస్తుంది. అవుడు అనవసరమైన అసహనాన్ని అక్కడి ఉద్యోగులపై ప్రదర్శించకూడదు. ఇంటర్వ్యూ గదిలోకి ప్రవేశించే ముందు అభ్యర్థులు ఎలా ఉన్నారనే విషయాన్ని ఫ్రంట్ ఆఫీస్ సిబ్బంది నుంచి ముఖాముఖి వేసేవారు తెలుసుకుంటారు. ఇదీ ఎంపికపై ప్రభావాన్ని చూపుతుంది. అందుకే అందరితోనూ సానుకూల దోరణితో ఉండాలి. ఎలాంటి ఆందోళన లేనప్పుడు అభ్యర్థి ఎలా ప్రవర్తిస్తారనే దానికంటే... ఒత్తిడిలో ఏవిధంగా వ్యవహరిస్తారనేదే ప్రధానంగా సెలక్షర్ల దృష్టిని ఆకర్షిస్తుంది.

మొబైల్‌లో మునిగిపోకుండా..!

కాస్త సమయం దొరికితే చాలు.. దాదాపు అందరి చూపూ మొబైల్ వైపే పోతుంది. ఇది ఆసంకల్పితంగా జరిగిపోతుంది. కొందరికైతే అదో బలహీనతలా ఉంటుంది. ఇంటర్వ్యూ కోసం వేచే గదిలో మాత్రం అభ్యర్థి ఆసక్తిగా అప్రమత్తంగా ఉండాలి. ఏకాగ్రతతో వ్యవహరించాలి. ఏదైనా కారణాల వల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే వెంటనే ఫోన్ అందుకొని, అందులో మునిగిపోవడం మంచిది కాదు. ఇంటర్వ్యూకి సంబంధించిన వాటినే మరోసారి చూసుకోవడం వంటివి చేయాలి. అంటే రెజ్యూమె, ఇంటర్వ్యూ ప్రకటన, ఇతర పత్రాలను పరిశీలించుకోవాలి. సంస్థకు సంబంధించినవారు అటువైపుగా వచ్చినప్పుడు మొబైల్‌లో బిజీగా ఉంటే నెగెటివ్ అభిప్రాయం కలిగించే అవకాశం ఉంది.

చొరవ మంచిదే!

ఇంటర్వ్యూకి వెళ్లే అభ్యర్థికి అక్కడి వాతావరణం పరిచయం ఉండదు. ఎవరూ తెలియదు కదా అని ఏమీ తెలుసుకోకుండా వేచి ఉండకూడదు. ఇంటర్వ్యూకి పిలిచిన వాళ్లే వచ్చి వివరాలు అడుగుతారని ఎదురుచూడకూడదు. కొంత చొరవ తీసుకోవాలి. ఫలానా అని పరిచయం చేసుకోవచ్చు. దీని వల్ల అభ్యర్థి ఉత్సాహం, ఆసక్తి, ఆత్మవిశ్వాసం అక్కడి ప్రతినిధులకు అర్థమవుతుంది. అలా అని అనవసరమైన విషయాలను విచారిస్తూ అతి చొరవను ప్రదర్శించడం మంచిదికాదు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

చెన్నైలోని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ... స్పోర్ట్స్ కోటా పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: సీనియర్ క్లర్క్, జూనియర్ క్లర్క్, టెక్నీషియన్ గ్రేడ్ 3. **ఖాళీలు:** 10 క్రీడా విభాగాలు: బాస్కెట్‌బాల్, హాకీ, కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్.

అర్హత: పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణత. సంబంధిత క్రీడా ఈవెంట్లలో పాల్గొని ఉండాలి. **వయసు:** 18 - 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: విద్యార్హతలు, ట్రయల్స్, క్రీడా విజయాల మదింపు, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేదీ:** సెప్టెంబరు 9 **వెబ్‌సైట్:** https://icf.indianrailways.gov.in/

ఎయిర్ ఇండియా లిమిటెడ్

ఎయిర్ ఇండియా లిమిటెడ్... హైదరాబాద్, ముంబయి శిక్షణ కేంద్రాల్లో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: ట్రైనీ ఫ్లైట్ సిమ్యులేటర్ మెయింటెనెన్స్ ఇంజినీర్ **ఖాళీలు:** 26
అర్హత: సంబంధిత బ్రాంచుల్లో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణత.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: ఆగస్టు 20 www.airindia.in

ఎన్ఎండీఎఫ్‌సీ, దిల్లీ

దిల్లీలోని నేషనల్ మైనారిటీ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్ఎండీఎఫ్‌సీ)... కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు-ఖాళీలు: అసిస్టెంట్ మేనేజర్ (జనరల్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్)-03, ఆఫీస్ అసిస్టెంట్-06. **అర్హత:** గ్రాడ్యుయేషన్, మాస్టర్ డిగ్రీ/ బీఈ/ బీటెక్, సీఏ/ ఐసీడబ్ల్యుఏ/ ఎంబీఏ (ఫైనాన్స్)/ ఎంకాం ఉత్తీర్ణత.
వయసు: ఆఫీస్ అసిస్టెంట్-25 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్-28 ఏళ్ల మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: ఆగస్టు 21 www.nmdfc.org

వాక్-ఇన్స్

ఎన్‌బీఆర్‌సీ, మనేసర్

మనేసర్ (హరియాణా)లోని నేషనల్ బ్రెయిన్ రిసెర్చ్ సెంటర్ (ఎన్‌బీఆర్‌సీ) కాంట్రాక్టు పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.

పోస్టులు-ఖాళీలు: క్లాజువాలిటీ మెడికల్ ఆఫీసర్-01, నర్సింగ్ (ఆర్డర్లీ)-02, టెక్నీషియన్-02, ల్యాబ్ అటెండెంట్-01, టెక్నాలజిస్ట్-01.
అర్హత: ఎనిమిది, పదోతరగతి, ఎంబీబీఎస్, సంబంధిత సబ్జెక్టుల్లో బీటెక్, ఎంఎస్సీ, అనుభవం.
వాక్‌ఇన్ తేదీ: ఆగస్టు 13
వేదిక: నేషనల్ బ్రెయిన్ రిసెర్చ్ సెంటర్, ఎన్‌హెచ్-8, గుడ్‌గావ్, హరియాణా-122 052.
వెబ్‌సైట్: www.nbrc.ac.in

దరఖాస్తు చేశారా?

- **ఇండియన్ నేవీలో మెట్రిక్ రిక్రూట్ స్కియిలర్లు**
  అర్హత: పదోతరగతి ఉత్తీర్ణత, చివరితేదీ: ఆగస్టు 1
- **బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఐటీ స్పెషలిస్టు ఆఫీసర్లు**
  అర్హత: బీఈ/బీ, ఎంసీఏ, బీఈ/ బీటెక్, అనుభవం; చివరితేదీ: ఆగస్టు 2
- **ఎన్‌పీసీఐఎల్‌లో స్టైపెండరీ ట్రైనీలు**
  అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ; చివరితేదీ: ఆగస్టు 3
- **ఎయిమ్స్ బఠిండాలో గ్రూప్ బి, గ్రూప్ సి పోస్టులు**
  అర్హత: పదోతరగతి, జీఎన్‌ఎం సర్టిఫికెట్, అనుభవం, చివరితేదీ: ఆగస్టు 4
- **నవోదయ విద్యాలయ సమితిలో కౌన్సెలర్లు**
  అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, అనుభవం; చివరితేదీ: ఆగస్టు 5
- **ప్రసార భారతిలో మార్కెటింగ్ పోస్టులు**
  అర్హత: ఎంబీఏ, పీజీ డిప్లొమా, అనుభవం; చివరితేదీ: ఆగస్టు 6

Count On ... ఎలా వాడాలి?

ఇంగ్లిష్‌లో రాసేటప్పుడూ, మాట్లాడేటప్పుడూ సరైన PHRASAL VERBS ఉపయోగిస్తే... చెప్పదల్చుకున్న భావం మెరుగ్గా ఉంటుంది. ఇవ్వాళ్టి Count on, Let us down ల అర్థం, వాటి ప్రయోగం గురించి ఉదాహరణలతో తెలుసుకుందాం!

Lakshman: How goes life, my dear friend? Long time since we met. (జీవితం ఎలా సాగుతోంది మిత్రమా? మనం కలుసుకొని చాలా రోజులయింది)

ఎం. సురేశన్

Rajesh: How do you do? We have met three months ago, and we are meeting now. (నువ్వెలా ఉన్నావు? మనం మూడు నెలల క్రితం కలుసుకున్నాం. మళ్లీ ఇప్పుడు కలుసుకుంటున్నాం)

Lakshman: I found my friend Narasimham who I came across yesterday. I had to count on him for what he did to me. He is very reliable. (నరసింహాన్ని నిన్న నేను కలుసుకున్నాను. నేనతని మీద ఆధారపడాల్సి వచ్చింది, అతను నాకు చేసి పెట్టాడు. చాలా ఆధారపడతగ్గవాడతడు)

PHRASAL VERBS

Rajesh: Why did you go to him? He is really very friendly and can be depended upon. (ఎందుకు నువ్వు అతని దగ్గరికి వెళ్లావు? అతను చాలా మంచి స్నేహితుడు, ఆధారపడదగ్గ వాడు కూడా)

Lakshman: He very recently got over from his illness. He is still weak. But we can depend on him to help us a lot. (ఈమధ్యనే అతను తన జబ్బు నుంచి కోలుకున్నాడు. ఇంకా బలహీనంగా ఉన్నాడు. కానీ సాయం విషయంలో అతనిమీద మనం చాలా ఆధారపడవచ్చు.)

Rajesh: Our friend Kiran is totally unreliable. He often lies and cheats us a lot. He often lets us down and does not care about us. (మన స్నేహితుడు కిరణ్ అస్సలు ఆధారపడతగినవాడు కాదు. ఎప్పుడూ మనలను ఆధారపడనీకుండా వదిలేస్తాడు, మనం అంటే అతనికి లక్ష్యమే లేదు)

Lakshman: That is so. He is very undependable and often lies. He is very sure of what he does and does not care for us. (అవును అతనంతే. అతనేం ఆధారపడదగ్గవాడు కాదు, బాగా అబద్ధాలు చెప్తాడు. అతనెప్పుడూ మనలను లక్ష్యపెట్టడు)

Rajesh: He is so. He turns me off whenever he tries to tell us a story that is not at all worth listening. (అవును, అతనంతే. అతనెప్పుడూ మనలను వదిలేస్తుంటాడు, అతను చెప్పే కథలన్నీ చినదానికి ఇష్టపడం, ఆస్సీ అబద్ధాలే)

Lakshman: That is so. He is totally worthless. He does not know what he does . (అది నిజమే. అతనికి ఏ విలువా లేదు. అతను ఏం చెస్తాడో, అతనికే తెలీదు.)

2. Let us down = Fail to support or help.

Sekhar: Our friend Madhavarao is always unreliable. He cannot keep his word and often lets us down. (మన స్నేహితుడు మాధవరావు అంత ఆధారపడతగినవాడు కాదు. తన మాటను నిలుపుకోడు, మనలను ఎప్పుడూ వదిలేస్తుంటాడు)

Sankar: That is true. He is totally unreliable. He often lets us down in times of need and never helps us.
(అది నిజమే. అతనెప్పుడూ అంత ఆధారపడతగినవాడు కాదు. అతనెప్పుడూ మన అవసర విషయాలలో వదిలేస్తుంటాడు, ఎప్పుడూ సాయం చేయడు)

Look at the following words from the conversation

1. Count on = Depend on, Reliable = highly dependable.

Lakshmikanth: Our friend Krishna is someone who we can always rely upon. He is totally dependable. (మన స్నేహితుడు కృష్ణ, మనం బాగా ఆధారపడతగినవాడు. ఆతని మీద మనం ఆధారపడవచ్చు)

Ramarao: Yes, you can say that again and again. He is someone who we can always count on to help us. (అవును. నువ్వది మళ్ళీ, మళ్ళీ చెప్పవచ్చు. ఆతని మీద మనం ఆధారపడవచ్చు, మనకెప్పుడు సాయం అవసరమైనా)

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య పెంపు

ఈ సమావేశాల్లోనే బిల్లు • కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

ఈనాడు, దిల్లీ: సుప్రీంకోర్టులో పెరిగిపోతున్న పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తి కాకుండా 30 మంది (మొత్తం 31 మంది) న్యాయమూర్తులు ఉన్నారు. ఇకపై న్యాయమూర్తుల సంఖ్యను 33కి పెంచాలన్న ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. దీంతో ప్రధాన న్యాయమూర్తితో కలిసి మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 34కు పెరగనుంది. త్వరలో దీనిపై పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న మొత్తం 31 పదవుల్లో ఖాళీ ఉండటం లేదు.

- ★ ఓటీసీ వర్గీకరణ కోసం జస్టిస్ రోహిణి నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ గడువును మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది.
- ★ సూక్ష్మ పోషక ఎరువులపై రైతులకు రూ.22,875 కోట్ల మేర రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. కిందటాలు గంధకం (సల్ఫర్)పై రాయితీని రూ.350 (కిలోకి రూ.3.562)కి పెంచింది.
- ★ 16వ లోక్‌సభ కాలం ముగిసిన కారణంగా కాలం చెల్లిన చిట్‌ఫండ్ బిల్లును మళ్లీ ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే రిజిస్ట్రర్ చిట్‌ఫండ్ కంపెనీలు, ఇటు చందాదారుల ప్రయోజనాలను పరిరక్షించేలా ఈ బిల్లును రూపొందించారు.
- ★ ఇథోపియా మాస్కోలో టెక్నికల్ లైజన్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రష్యా, చుట్టుపక్కల దేశాలతో అంతరిక్ష సంబంధాలు పెంచుకోవడానికి ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.

క్యాన్సర్‌పై రాజ్యసభలో ప్రతిధ్వనించిన ఆవేదన

దిల్లీ: దేశంలో నానాటికీ పెరిగిపోతున్న క్యాన్సర్ వ్యాధి సమస్యపై బుధవారం రాజ్యసభ సభ్యులు గళమెత్తారు. క్యాన్సర్ బారిన పడి తల్లడిల్లుతున్న పేదలకు ఊరటనిచ్చేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లోనూ క్యాన్సర్ గుర్తింపు, చికిత్సా కేంద్రాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ఈ వ్యాధి గుర్తింపునకు మౌలిక వసతులు ఉండాలని స్వల్పకాలిక చర్యలో సభ్యులు సూచించారు. ఆరోగ్యసంరక్షణపై ప్రభుత్వ వ్యయం పెరగాలని గట్టిగా డిమాండ్ చేశారు. క్యాన్సర్ చికిత్స వ్యయం, మందుల ధరలు అందుబాటులో ఉండాలని సూచించారు.

లక్ష్యాధారిత వెల్‌నెస్ క్లినిక్‌లు: ఈ చర్చకు మంత్రి హర్షవర్ధన్ సమాధానమిస్తూ.. క్యాన్సర్ మహమ్మారిపై పోరాటానికి కేంద్రం సన్నద్ధమవుతోందని.. జాతీయ, అంతర్జాతీయ సహకారంతో పరిశోధనల దిశగా దృష్టి కేంద్రీకరించామని వెల్లడించారు. 2022 నాటికల్లా దేశ వ్యాప్తంగా లక్ష్య ఆధారిత వెల్‌నెస్ క్లినిక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

- ★ వివిధ రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి నిర్దిష్ట కాలవ్యవధిని నిర్దేశించేలా రూపొందించిన బిల్లును లోక్‌సభ బుధవారం ఆమోదించింది.

సాహసమే ఊపిరి

అతడిలోని ప్రతి అణువూ సాహసంతో మూర్తీభవించి ఉంటుంది. ప్రతి శ్వాసా.. అనితరసాధ్యమైన పనుల కోసం తపిస్తుంటుంది. అతడి గుండె చప్పుడూ.. భయమనే మాటను చెల్లాచెదురు చేస్తుంది. ఆయనే సాహసికుడు బేర్ గ్రిల్స్. ఆస్సు 12న డిస్కవరీ ఛానల్‌లో ప్రసారమయ్యే 'మ్యాన్ వర్సెస్ వైల్డ్' ప్రత్యేక ఎపిసోడ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో కలసి ఆయన హల్‌చల్‌చేసిన టీజర్లు ఇప్పుడు భారత్‌లో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి.

మ్యాన్ వర్సెస్ వైల్డ్

మోదీ పాల్గొనబోతున్న ఈ కార్యక్రమాన్ని గతంలో 'బోర్న్ సర్వైవర్ విత్ బేర్ గ్రిల్స్'గా పిలిచేవారు. 2006 నుంచి ప్రసారమవుతోంది. ప్రతి ఎపిసోడ్‌లోనూ బేర్.. తన సిబ్బందితో పాటు ఒక ప్రాంతంలో చిక్కుకుపోయి కనిపిస్తారు. అక్కడి ప్రతికూలతలను అధిగమించి, అక్కడ దొరికే పాములు, కీటకాలు, పచ్చి మాంసం తింటూ మనుగడ సాగిస్తారు. పారాచూటింగ్, కార్చిచ్చు గుండా పరుగులు తీయడం, జలప్రళయాల్లోకి దూకడం, హిమ పర్వతాలపైకి ఎక్కడం, మొసళ్లతో కుస్తీలు వంటి వాటితో ఆయన ఆకట్టుకుంటారు.

ఇది ప్రపంచంలో అత్యంత ప్రేక్షకాదరణ ఉన్న టీవీ కార్యక్రమాల్లో ఒకటి. దీన్ని 120 కోట్ల మంది వీక్షిస్తున్నట్లు అంచనా.

బేర్ గ్రిల్స్ 1974లో ఇంగ్లండ్‌లో జన్మించారు. ఆయన అసలు పేరు ఎడ్వర్డ్ మైఖేల్ గ్రిల్స్. 'బేర్' అనేది ఆయన ముద్దు పేరు. వారం రోజుల పసికందుగా ఉన్నప్పుడే గ్రిల్స్ అక్క ఈ ముద్దుపేరును తనకి అరువు ఇచ్చింది. చిన్ననాటి నుంచే ఆయనకు సాహసాలంటే ఎనలేని మక్కువ. తండ్రి మైక్ గ్రిల్స్ బ్రిటన్ నౌకాదళ కమాండోగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయ నాయకుడిగా స్థిరపడ్డారు. పర్వతారోహణ, ఈత వంటి విద్యలను చిన్నతనంలో తండ్రి నుంచి బేర్ నేర్చుకున్నాడు. పదవతరగతిలోనూ తర్వీదు పొందాడు. ఇవన్నీ చిన్నారి బేర్‌లో సాహసాలకు బీజాలు వేశాయి. 18 ఏళ్ల వచ్చే సరికి ఆయన పర్వతారోహణ, స్కైడైవింగ్, కరాటేలో నిష్ణాతుడయ్యాడు. 1994లో బేర్ బ్రిటన్ స్పెషల్ ఫోర్సెస్‌లో ప్రవేశానికి రిజర్వు దళంలో చేరాడు. ఆ సమయంలో ఆయన.. సమీపం నుంచే శత్రువుతో పోరాటం, ఒట్టి చేతులతో ప్రత్యర్థిని మట్టికరిపించడం, సంక్లిష్టమైన, ప్రమాదకరమైన ప్రాంతంలో చిక్కుకుపోయినప్పుడు మనుగడ సాగించడం, శీతల పరిస్థితుల్లో పోరు, పారాచూటింగ్, పేలుడు పదార్థాల నిర్వహణ వంటి సాహస విద్యల్లో వైవిధ్యం సంపాదించాడు. అనంతరం ఆయనను ఉత్తర ఆఫ్రికాలో స్పెషల్ శిక్షకుడిగా బ్రిటన్ స్పెషల్ పంపింది. కెన్యాలో పారాచూటింగ్ చేస్తూ బేర్ ప్రమాదంలో చిక్కుకున్నారు. పారాచూట్ విచ్చుకోకపోవడంతో పడిపోయారు. వెన్నెముకలో మూడు చోట్ల గాయాలయ్యాయి. దీంతో మూడేళ్లకే ఆయన స్పెషల్ కెరీర్ ముగిసింది. అయినా మొక్కవోని దీక్షతో తన సాహస ప్రస్థానాన్ని కొనసాగించారు.

- 1998లో ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించారు. ఆ మనిషి సాధించిన అత్యంత పిన్న వయస్కుడైన బ్రిటన్ జాబితాలో గుర్తింపు పొందారు.
- ఉత్తర అట్లాంటిక్‌లోని బ్రిటన్ దీవులను జెట్ స్కీయింగ్ ద్వారా చుట్టివచ్చారు.
- 2005లో ఆయన హాట్ ఎయిర్ బెలూన్‌కు వేలాడుతూ 25వేల అడుగుల ఎత్తులో విందును ఆరగించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఓపెన్ ఎయిర్ విందుగా గుర్తింపు పొందింది.
- 2008లో బేర్ నేతృత్వంలోని బృందం అంటార్కిటికాలోని మారుమూల పర్వతాన్ని అధిరోహించేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో ఆయన ముఖం ఎముక విరిగింది.
- ఆయన సాహసాలకు గుర్తింపుగా బ్రిటన్ నౌకాదళం గౌరవ లెఫ్టినెంట్ కమాండర్ హోదాను ఇచ్చింది.
- బేర్ భార్య పేరు షారా. ఈ జంటకు ముగ్గురు కుమారులు. వారికీ సాహసప్రేమలంటే ప్రాణం.

టీవీ కార్యక్రమాలు

బేర్ సత్తాను గమనించిన ఆనేక టీవీ ఛానళ్లు ఆయనతో సాహస టీవీ షోలను రూపొందించాయి.

బేర్‌తో ప్రముఖులు

ప్రపంచవ్యాప్తంగా ఆనేక మంది ప్రముఖులు బేర్‌కు అభిమానులుగా ఉన్నారు. పలువురు ఆయనతో కలసి సాహసోపేత టీవీ షోల్లో పాల్గొన్నారు. వారిలో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రఖ్యాత తారలు, ప్రముఖులు కేట్ విన్స్‌లెట్, చానింగ్ టాటమ్, జక్ ఎఫ్రాన్, జెన్ స్టైలర్, కేట్ హడ్సన్, మిషెల్ రోడ్రిగెజ్, జేమ్స్ మార్స్‌డెన్, మైఖేల్ జోర్డన్, జూలియా రాబర్ట్స్, రోజర్ ఫెదరర్, విల్ ఫెరెల్ తదితరులు ఉన్నారు.

'బేర్' మనాల్సిందే!

బేర్‌తో టీవీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపిన వారిలో..

- ఒక ఎపిసోడ్‌లో అమెరికా నటి మిషెల్ రోడ్రిగెజ్ చేత స్వీయ మూత్రంలో నానబెట్టిన ఒక బూటును తినిపించారు.
- నటుడు, రచయిత స్టీవెన్ క్రై చేత హెలికాప్టర్ కింద ఉండే స్కాండ్ మీద వేలాడుతూ గగనవిహారం చేయించారు. 150 మీటర్ల ఎత్తు నుంచి కిందకి దిగేలా చేశారు. ఒక దుప్పి కళేబర భాగాలను తినిపించారు.
- టైటానిక్ చిత్రంతో అంతర్జాతీయ ఖ్యాతి సాధించిన నటి కేట్ విన్స్‌లెట్ చేత చానపాములను వండి, తినిపించారు.

బేర్ రచనలు

- **రచనల్లోనూ దిట్టే:** 'మడ్ స్వెట్ అండ్ టియర్స్' పేరుతో బేర్ తన జీవిత చరిత్రను రాశారు. 15 వారాల పాటు అది సండే టైమ్స్ బెస్ట్ సెల్లర్ జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది. 85 పుస్తకాలు రాశారు. ప్రపంచవ్యాప్తంగా 1.5 కోట్ల ప్రతులు విక్రయమయ్యాయి.

బలాండ్ ఏ బేర్ గ్రిల్స్ కార్యక్రమం ఐదు సీజన్‌లలో 'బాఫ్టా' అవార్డులను గెల్చుకుంది. మ్యాన్ వర్సెస్ వైల్డ్ ఏడు సీజన్‌లలో ఎమ్మీ అవార్డుకు నామినేట్‌అయ్యింది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

బాలుడి నోటి నుంచి 526 దంతాల తొలగింపు

చెన్నై: ఏడేళ్ల బాలుడి నోట్లోంచి వైద్యులు 526 దంతాలను తొలగించారు. చెన్నైలోని సవీత దంత వైద్యకళాశాల, ఆస్పత్రిలో ఎడగురు సర్వన్న, ఏడుగురు పారాలజిస్టులు ఐదు గంటలు శ్రమించి ఈ కిందివవడ కుడిభాగం నుంచి ఈ దంతాలను తొలగించారు. ఒక్కదోటే ఇన్ని దంతాలు గుర్తించి, తొలగించడం ప్రపంచంలో ఇదే తొలిసారని వైద్యులు పేర్కొన్నారు. దవడలో వాపు రావడంతో బాలుడిని ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు వైద్యులు డా.ప్రతిభా రమణి తెలిపారు. చిన్నారికి మూడేళ్ల వయసు ఉన్నప్పుడే సమస్యను గుర్తించినా, సహకరించకపోవడంతో అప్పట్లో వదిలేశారని చెప్పారు. గతంలో ముంబయిలో ఓ యువకుడినుంచి బాలుడి నోటి నుంచి 232 దంతాలను తొలగించారని వెల్లడించారు.

'ఏఐ'డియా అతని జీవితాన్ని మార్చేసింది!

బెంగళూరు: ఆరిపోతున్న జీవితాలకు వెలుగునిచ్చే ఆలోచనతో 'మైక్రోసాఫ్ట్ ఏఐ ఫర్ గుడ్ ఐడియా ఛాలెంజ్'ను గెలుచుకున్నాడు.. కళ్లాటకకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ప్రతీక్ మహాపాత్ర. అవయవ దానం, స్వీకర్తలను అనుసంధానం చేసేలా... కృత్రిమ మేధ(ఏఐ), మైక్రోసాఫ్ట్ అజూర్ యంత్రభాషలను ఉపయోగించి 'ఆర్గాన్‌డోనర్ యాప్'ను తయారుచేశాడు. అవసరమున్నవారు అవయవాల కోసం ఈ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దాతలు లభించక అవయవమార్పిడి ఎప్పుడు చేసుకోవచ్చు, ఎంత ఖర్చవుతుందన్న వివరాలూ తెలుసుకోవచ్చు. పోలీసో నెలిచినందుకు రూ. 7 లక్షల విలువచేసే బహుమతులు ఇవ్వడంతో పాటు, తమ సంస్థలో ఉద్యోగాన్ని కూడా మైక్రోసాఫ్ట్ ఆఫర్ చేసింది.

3డీ కుండీలు! ప్రపంచంలోనే తొలిసారిగా 3డీ ముద్రిత పరిజ్ఞానంతో రూపొందించిన మొక్కల కుండీలు ఇవి. వీటిని పాత ప్లాస్టిక్ సీసాలను ఉపయోగించి తయారుచేశారు. ఓ మొక్కకు పోసిన నీరు ఇతర మొక్కలకు వెళ్లేలా ఈ కుండీలను తీర్చిదిద్దడం జర్మనీ రాజధాని బెర్లిన్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో బిగోడ్ కంపెనీ వీటిని ప్రదర్శించింది.

జస్టిస్ శుక్లాపై కేసు నమోదుకు సీజేఐ అనుమతి

- **హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిపై కేసు**
- **నమోదుకు అనుమతించడం ఇదే తొలిసారి**

దిల్లీ: దేశ న్యాయవ్యవస్థలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలీనీకి ఆరోపణలున్న అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ ఎస్.ఎన్.శుక్లాపై కేసు నమోదుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ రంజన్ గొగోయి సీబీఐకి అనుమతినిచ్చారు. ఎంబీబీఎస్ ప్రవేశాల విషయంలో ఓ ప్రైవేటు వైద్య కళాశాలకు అక్రమ పద్ధతిలో ప్రయోజనం చేకూర్చినట్లు జస్టిస్ శుక్లాపై ఆరోపణలున్నాయి. జస్టిస్ దీపక్ మిశ్ర సీజేఐగా ఉన్నప్పుడు ముందస్తు అనుమతితో జస్టిస్ శుక్లాతోపాటు మరికొందరిపై 'ప్రాథమిక దర్యాప్తు' నమోదుచేశామని, కేసు నమోదుకు అనుమతి ఇవ్వాలని జస్టిస్ గొగోయికి సీబీఐ లేఖరాసింది. కొన్ని వారాలుగా అత్యవసరంది. వాటిని పరిశీలించిన సీజేఐ.. జస్టిస్ శుక్లాపై కేసు నమోదుకు అనుమతి ఇవ్వడం ఇదే తొలిసారని ఓ అధికారి తెలిపారు.

పనిమంతులకు ఆస్ట్రేలియా పిలుపు!

మెల్‌బోర్న్: వ్యవసాయం తదితర రంగాల్లో మానవ వనరుల కొరతను అధిగమించేందుకు ఆస్ట్రేలియా చర్యలు చేపట్టింది. భారత్ సహా 13 దేశాలకు తమ 'వర్కింగ్ హాలిడే మేకర్ ప్రోగ్రాం'ను విస్తరించాలని యోచిస్తోంది. ఇమిగ్రేషన్ మంత్రి డేవిడ్ కోలెమన్ బుధవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమం కింద వర్కింగ్ హాలిడే, వర్క్ అండ్ హాలిడే వీసాలను మంజూరు చేస్తారు. కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం కింద జారీచేసే ఈ వీసాలతో యువ పర్యాటకులు ఆస్ట్రేలియాలో ఎక్కువ రోజులు ఉండొచ్చు. ఆ సమయంలో వారు వ్యవసాయం తదితర రంగాల్లో స్వల్పకాలిక ఉపాధి పొందవచ్చు. ఇలా వీసాలపై వచ్చేవారికి వ్యవసాయంపై కొన్ని అవగాహన, విద్యాభ్యాసం ఉండాలని చెబుతున్నారు.

చెల్లని చెక్కు కేసులపై స్పష్టత

దిల్లీ: చెల్లని చెక్కుల కేసులో మధ్యంతర పరిహారం పొందే విషయమై జస్టిస్ యు.యు.లలిత్, జస్టిస్ వినీత్ శరణ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టత ఇచ్చింది. ఈ వెసులుబాటు కల్పిస్తూ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టంలో 143-ఎ సెక్షన్‌ను పొందుపరుస్తూ జారీ చేసిన ఆదేశాలు 2018 సెప్టెంబరు నుంచి అమల్లోకి వచ్చాయి. అందువల్ల ఆ తేదీ తరువాత జారీ చేసిన చెక్కులకే ఈ నిబంధన వర్తిస్తుంది తప్ప, అంతకుముందువాటికి వర్తించదని స్పష్టం చేసింది.

మూడేళ్ల చిన్నారి తల నరికివేత!

అంతకుముందు దారుణంగా అత్యాచారం

జంషెడ్‌పుర్: ఎంత చోరం! ఝార్ఖండ్‌లోని టాటానగర్ రైల్వేస్టేషన్ నుంచి గత గురువారం అపహరణకు గురైన మూడేళ్ల బాలిక.. మంగళవారం రాత్రి తల లేని మొండెంతో మిగతజీవిగా దర్శనమిచ్చింది. టెల్కో ప్రాంతంలో మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల మాత్రం ఇంకా దొరకలేదు. స్థానికంగా తిరుగుతూ చిన్నారులను అపహరించి, హత్య చేసి అలవాటున్న పాత నేరగాడు రింకూయే... సదరు బాలికను అపహరించి తీసుకువెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజీల్లో తేలింది. బాలిక రహస్య భాగాల్లో గాయాలున్నాయని, హత్యకు ముందు అత్యాచారం జరిగిందని వైద్యులు ధ్రువీకరించారు. రింకూతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

సముద్రజలాల్లో తేలియాడే నీటిశుద్ధి ప్లాంట్లు

దిల్లీ: దేశంలో 7,500 కిలోమీటర్ల మేర వ్యాపించిన తీరప్రాంతం వెంబడి.. సముద్ర జలాల్లో తేలియాడే నీటిశుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను నీతిఆయోగ్ పరిశీలిస్తోంది. చెన్నై లాంటి పలు నగరాల్లో జటిల లోపు వర్షపాతం వల్ల తాగునీటి సంక్షోభం తీవ్రంగా ఏర్పడింది. సముద్ర జలాల్లోని ఉప్పును తీసి వాటిని మంచినీటిగా మార్చే ప్లాంట్లను తీరప్రాంతాల్లో ఏర్పాటుచేసి, ఇళ్లకు నీరు సరఫరా చేయాలన్నది ఈ ప్రతిపాదన సారాంశం. హైదరాబాద్, దిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి 21 నగరాల్లో 2020 నాటికి నీళ్ల ఫుర్తిగా ఎండిపోతాయని నీతి ఆయోగ్ అంచనా.

వడోదరాలో 26 సెంటీమీటర్ల వర్షపాతం

గాంధీనగర్: గుజరాత్‌లోని పలు జిల్లాల్లో బుధవారం భారీ, అతి భారీ వర్షాలు కురిశాయని, మరో నాలుగు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని భారత వాతావరణ విభాగం బుధవారం తెలిపింది. వడోదరలో రికార్డుస్థాయిలో 12 గంటల్లో 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య నాలుగు గంటల్లోనే 24 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

నున్నితంగా ఆరోగ్య పర్యవేక్షణ

వాషింగ్టన్: ఆరోగ్య పర్యవేక్షక ఉపకరణాల తయారీలో శాస్త్రవేత్తలు సరికొత్త ముందడుగు వేశారు. చర్మానికి హాని తలపెట్టకుండా హృదయ స్పందనలు, శ్వాసక్రియ వంటి కీలక జీవక్రియల రేటును ఎప్పటికప్పుడు నిశితంగా గమనించే సరికొత్త వైర్‌లెస్ సాధనాన్ని అభివృద్ధి చేశారు. ఆరోగ్య పర్యవేక్షణ కోసం ఉపయోగించే సంప్రదాయ సెన్సర్లతో కొందరికి చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ ప్రతికూలతను అధిగమించేలా దరించడానికి

వీటిని సరికొత్త వైర్‌లెస్ ఉపకరణాన్ని తాము రూపొందించామని అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్త హూన్-హాంగ్ యెహ్ తెలిపారు. సాగదీత(స్ట్రెచింగ్)ను అనుమతి ఎలక్ట్రానిక్ పరికరాన్ని అందుకు ఉపయోగించుకున్నట్లు చెప్పారు. మూడు బంగారు ఎలక్ట్రోడ్‌లు, ఎలక్ట్రానిక్ ప్రాసెసింగ్ వ్యవస్థతో కూడిన తమ పరికరం.. గుండె కొట్టుకునే వేగం, శ్వాసక్రియా రేటు, నడక వేగం వంటి సమాచారాన్ని పని గట్టి స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ వంటి సాధనాలకు చేరవేస్తుందని వెల్లడించారు.

తుప్పు నుంచి విద్యుత్తు

లాస్ ఏంజెలెస్: విద్యుదుత్పత్తి రంగంలో సరికొత్త సంచలనం తుప్పు(రస్ట్ ఆక్సైడ్)పై ఉప్పు నీటిని ప్రవహింపజేయడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చునని శాస్త్రవేత్తలు గుర్తించారు. రసాయనిక చర్యలు బోలు చేసుకోవడానే తుప్పు. ఉప్పునీటి ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయగల సరికొత్త విధానాన్ని అమెరికాలోని నార్త్‌వెస్ట్రర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులతో కూడిన బృందం ఆవిష్కరించింది. ప్రపంచంలో ఉప్పు నీటి గతిశక్తి తాజా విధానంలో విద్యుత్తుగా మారుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. తొలుత ఇనుము పై 10 నానోమీటర్ల మందం(మానవ వెంట్రుకతో పోలిస్తే 10 వేల రెట్లు సన్నగా) ఉండే తుప్పు పొరలను ఏర్పాటుచేసినట్లు వారు వెల్లడించారు. ఆ పొరలపై ఉప్పు నీటి ప్రవాహాలను ప్రవహింపజేయగా వేలాది మిల్లీ ఓల్టుల విద్యుత్తు జనించినట్లు చెప్పారు.

రోబోలకు నిర్ణయ శక్తి

మాస్కో: పరిశ్రమల రంగంలో రోబోల పరిణీయను మెరుగుపర్చే సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. అదేశాలపై ఆధారపడకుండా, పరిస్థితులకు అనుగుణంగా సొంతంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఇది రోబోలకు ఉపకరిస్తుంది. అత్యంత కచ్చితత్వంతో పనులు పూర్తిచేయడంలో దోహదపడుతుంది. సాంకేతిక దృష్టి వ్యవస్థను కలిగి ఉన్న క్షిత్రిమ మేధస్సు(ఏఐ) రోబోలు మని ప్రవేశాన్ని సులభంగా పరిశీలించి, ఏయే పనులకాలు ఎక్కువసాయం సృష్టంగా గుర్తిస్తాయని రష్యాలోని పాల్ తళ్లర్స్ వెడలర్ విశ్వవిద్యాలయం(ఎమ్‌టీయూ) ప్రొఫెసర్ వ్లాదిమిర్ పిలెరోవ్ తెలిపారు. స్వీయ నిర్ణయాలు తీసుకొని కచ్చితత్వంతో పనులు పూర్తి చేసేలా ఆ రోబోల కోసం తాము ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిచేసినని వెల్లడించారు.

అనాథ శవాలకు ఆత్మ బంధువులై..!

ఛత్తీస్‌గఢ్: అనారోగ్యంతోను.. వివిధ ఘటనల్లోనూ నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతుంటారు. వారిలో కొందరి మృతదేహాలను తీసుకెళ్లేందుకు ఎవరూ రారు. ఇలాంటి అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ చత్తీస్‌గఢ్‌లో కొందరు మహిళలు ప్రశంసలు అందుకుంటున్నారు. రాయ్‌పుర్‌కు చెందిన పలువురు మహిళలు 'బునియాద్ బేటీయాన్ ఆన్మోల్ పొండేషన్' అనే సచ్ఛంద సంస్థను స్థాపించారు. దీనిద్వారా అవసరాల్లో ఉన్న ఎందరికో సాయం చేస్తున్నారు. అనాథలుగా చనిపోయిన వారి అత్మకు శాంతి చేకూర్చాలన్న ఉద్దేశంతో ఆలాంటివారికి అంత్యక్రియలు కూడా జరిపిస్తున్నారు. కాగా ఇలాంటి మృతదేహాలను ఖననం మాత్రమే చేస్తారు. అయితే హిందూ సంప్రదాయం ప్రకారం జరిపే ఇతర అన్ని కార్యక్రమాలూ నిర్వహిస్తారు. మృతుల పేరిట 151 మంది పిల్లలకు ఆస్పదానం కూడా చేస్తున్నారు. అయితే ఆర్థిక సమస్యలతో కొన్నిసార్లు అంబులెన్స్‌కు, ఖనన ప్రక్రియకు ఖర్చులు ఎదురవుతున్నట్లు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ నిమ్మీ చౌబే తెలిపారు. ఇందుకు గాను ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ఇలాంటి సేవలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందని సంస్థ సభ్యులు చెప్పారు.

తప్పుడు ప్రచారం ఎంత పనిచేసింది!

మున్నార్: సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన ఓ తప్పుడు సమాచారం.. కేరళలోని మున్నార్ తహసీల్ కార్యాలయం ముందు ప్రజలను బాదులు తీరేలా చేసింది. గత కొద్ది రోజులుగా చాలా మంది పిల్లల పాపలతో పనులన్నీ మానుకొని కూలు కదుపుకొన్నారు. తహసీల్ కార్యాలయంలో కొత్తగా ఖాతా తెరిస్తే ప్రధాని ఖాతా నుంచి నేరుగా డబ్బులు జమవుతాయంటూ జరిగిన తప్పుడు ప్రచారాన్ని నిజమని నమ్మిన స్థానికులు తహసీల్ కార్యాలయానికి తరలివస్తున్నారు. తహసీల్ అధికారులు ఎంత నచ్చజెప్పినా వారు వినడం లేదు. వందలాదిగా జనం బారులు తీరడం వల్ల పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. దేవికులం రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. ప్రభుత్వం ఉచితంగా భూమి ఇస్తోందన్న తప్పుడు సమాచారంతో వాటిపో కార్యాలయం ఎదుట బారులు తీరుతున్నారు. ఇది తప్పుడు సమాచారమని సబ్‌కలెక్టర్ రేణూరాజ్ స్పష్టం చేశారు. అవాస్తవాలను ప్రచారం చేసి.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక భాజపా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

వృద్ధులకు ఈ హోటల్‌లో ఉచితం

కేరళ: నిరుపేదలైన మతిమాలిన వృద్ధులు ఈ హోటల్‌కు వెళితే ఆప్యాయంగా పలకరిస్తారు. ఉచితంగా కడుపు నిండా బోజనం పెట్టి పంపిస్తారు. కేరళలోని కోజికోడ్ జిల్లాలో మారుమూల గ్రామమైన కుట్టియాడిలో కండతిల్ అనే హోటలును నిర్వహిస్తున్న బాబు ఇలా ఆదర్శంగా నిలుస్తున్నారు. 75 ఏళ్ల వైపుడిన వృద్ధుల నుంచి పైసా కూడా తీసుకోరు. అంతేకాదు.. హోటలలో విశ్రాంయించే ఇతర తినుబండారాలు కూడా ఉచితంగా అందిస్తుంటారు. ఎవరైనా పైకం ఇవ్వడానికి ప్రయత్నించినా బాబు వాటిని తిరస్కరిస్తారు. మతిమాలిన వృద్ధులకు కడుపు నింపడంలోనే తనకు ఆనందమని చెబుతుంటారు. వచ్చే క్రితం గ్రామంలో హోటల్ ప్రారంభించిన నాటి నుంచి వృద్ధులకు ఉచితంగా బోజనం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు బాబు.

ఈ భారత్

యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

వేల ఏళ్ల నాటి బావి

తమిళనాడు: పురావస్తు శాఖ తవ్వకాల్లో శివగంగై జిల్లా కీలాడిలో వేల ఏళ్ల నాటిదిగా బావి స్తున్న బావి ఒకటి తాజాగా బయటపడింది. మధురై సమీపంలోని ఈ ప్రాంతంలో చేపట్టిన ఐదో దశ తవ్వకాల్లో 4 అడుగుల ఇటుక బావిని కనుగొన్నారు. కీలాడిలో జూన్ 13 నుంచి పురావస్తు శాఖ ఐదో దశ తవ్వకాలు చేపట్టింది. ఇంతవరకు ఇళ్లకు 7 వేలకు పైగా వస్తువులు బయటపడ్డాయి. ఇవన్నీ క్రీ.పూ. నాటి సంగం శకానికి చెందినవిగా భావిస్తున్నారు. తమిళనాడు సాంస్కృతిక, పురాతత్వ శాఖ మంత్రి కె.పాండియరాజన్ ఆదేశాలమేరకు ఈ తవ్వకాలు జరుగుతున్నాయి.

ఈనాడు బిజినెస్

సెన్సెక్స్	84	నిఫ్టీ	33
37481		11118	
డోజోన్స్	30	నాస్‌డాక్	08
27168		8282	

(మంగళ కాంబినేషన్ ప్రకారం బుధవారం ఉదయం 1.00కు) (ఫారక కాంబినేషన్ ప్రకారం రాత్రి 11.30 గంటలకు)

రూపాయి		ముడిచమురు	
68.79	06 పైసలు	65.18	
(ఒక అమెరికా డాలరుకు)		(బ్రెంట్ ధర డాలర్లలో)	

ఘనం (+)

నిఫ్టీ	31వ	మార్కుల
YES BANK	91.20	5.98
INDUSIND BANK	1412.85	5.65
INDIAN OIL CORP	139.30	4.34
HERO MOTOCORP	2356.10	4.31
TATA STEEL	432.05	4.10
SUN PHARMA	426.75	4.00

గ్రహణం (-)

నిఫ్టీ	31వ	మార్కుల
ZEE ENTERTAINMENT	361.60	-5.12
AXIS BANK	674.10	-4.73
BHARTI AIRTEL	337.60	-2.36
TITAN COMPANY	1056.35	-2.12
BHARTI INFRATEL	245.75	-1.52
RELIANCE IND	1166.25	-1.24

ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం(నష్టం)		మొత్తం ఆదాయం	
	2019-20	2018-19	2019-20	2018-19
ఐషర్ మోటార్స్	452	576	2,382	2,548
క్రెడిటాక్సెస్ గ్రామీణ్	95.8	72.20	376.70	286.07
ఫ్యూచర్ రిటైల్	159.24	152.13	5,206.46	4,593.12
ఐతఎక్స్	39.58	41.89	69.66	74.18
టాటా గ్లోబల్	141.68	128.14	1,927.66	1,831.11
అలహాబాద్ బ్యాంక్	128	(1944.37)	4747.49	4794.04
బ్లూడార్ట్	5.99	22.97	794.73	739.59
జాగరన్ ప్రకాశన్	65.75	88.35	588.28	607.46
ఆశోక్ లేలాండ్	247	443.32	6612.42	7193.79
ట్రెంట్	36.32	35.90	823.90	622.75
అపోలో టైర్స్	141.6	251.84	4,358.78	4,328.6

నేటి బోర్డు సమావేశాలు: భారతీ ఎయిర్‌టెల్, టాటా పవర్, మారికో, గోద్రేజ్ కన్జూమర్, జిఎండికే కన్జూమర్, సిఎంఐ, సెరా శానిటరీవేర్, దాల్మియా భారత్, ధాంపూర్ షుగర్, సెంచురీప్లై, ఇఫ్రా, జికే టైర్, జెఎండ్ ఇన్ఫ్రా హోల్డింగ్స్, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, రేమండ్, తంగమయిల్ జువెలరీ

31న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(రూపాయి దూపాయిలలో)

కోడిగుడ్లు	హైదరాబాద్	317	పరంగల్	320
	పిళ్లరగా(ఒక రుపు)	3.75	విశాఖపట్నం	350
	బెంగళూరు	345	చెన్నై	365
	1వ తేదీకి			
	విజయవాడ	328	చిత్తూరు	358
	గోదావరి	323	నమక్కల్	355

మార్కెట్ కబుర్లు

- ఆగస్టు 5న ప్రారంభమయ్యే పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.400 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.800 కోట్లు సమీకరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సూక్ష్మరుణ సంస్థ **స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్** ప్రకటించింది. ఇష్యూకు ధరల శ్రేణిని రూ.853-856గా నిర్ణయించారు.
- **జీ ఎంటర్‌టైన్‌మెంట్**లో అమెరికాకు చెందిన ఇన్వెస్కొ ఆపెన్‌హీమర్ మరో 11% వాటాను కొనుగోలు చేయనుంది. దీని విలువ రూ.4224 కోట్లు.
- మొబైల్ మార్కెటింగ్ కంపెనీ **ఆఫ్ ఇండియా** పబ్లిక్ ఇష్యూకు బారీ స్పందన లభించింది. రూ.459 కోట్ల సమీకరణ కోసం 38.78 లక్షల షేర్లు జారీ చేయనుండగా, 86.45 రెట్లు అధికంగా 29.20 కోట్ల షేర్లకు బిడ్ల దాఖలయ్యాయి.
- **టాటా మోటార్స్** డైరెక్టరుగా ఎన్.చంద్రశేఖరన్‌ను మరోసారి నియమించేందుకు వాటాదార్లు ఆమోదం తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఛైర్మన్‌గా ఆయన ఉన్నారు.
- అర్థత కలిగిన సంస్థాగత మదుపుదార్ల నుంచి వాటా మూలధనంగా రూ.2,000 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటన్నరంగా **అలహాబాద్ బ్యాంక్** వెల్లడించింది.

మన ఈవీ బ్యాటరీలు

- సెల్స్, ముడిపదార్థాల తయారీ సాంకేతికతను అభివృద్ధి చేసిన ఏఆర్‌సీఐ
- కంపెనీలు ముందుకొస్తే సాంకేతికత బదిలీకి సిద్ధమన్న డైరెక్టర్ డాక్టర్ జి.పద్మనాభం

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ వాహనాల్లో ఉపయోగించే లిథియం ఆయాన్ బ్యాటరీలకు అవసరమైన ముడిపదార్థాలను, సెల్స్ సాంకేతికతలను ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్(ఏఆర్‌సీఐ) అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఏఆర్‌సీఐ అభివృద్ధి చేసి పెడితెంట్లు సైతం పొందిన స్వదేశీ సాంకేతికతతో 20 శాతం వరకు తక్కువ ధరకే బ్యాటరీలను తయారు చేసే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు.. దీంతో విద్యుత్ వాహనాల ధర కూడా దిగివస్తుందంటున్నారు.

విద్యుత్ వాహనాలు(ఈవీ) సాధారణ పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే చాలా ఖరీదు. అందుకున్నరణం వాహన ధరలోనూ బ్యాటరీ ధరకే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి రావడమే. బ్యాటరీలో ఉపయోగించే సెల్స్ తయారీ సాంకేతిక విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం మినహా మన దగ్గర అందుబాటులో లేదు. దీనిపై ఏఆర్‌సీఐ దశాబ్దకాలంగా పరిశోధనలు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా దేశీయంగానే సెల్స్ ఉత్పత్తికి కావాల్సిన సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చెన్నై ల్యాబ్‌లో పరిశోధన చేపట్టింది. సెల్స్ తయారీకి కావాల్సిన ముడిపదార్థాలను హైదరాబాద్‌లోని ప్రయోగశాలలో చేయడం ప్రారంభించింది. ఈ రెండు చోట్లను పరిశోధనలు. ముడిపదార్థాల బదిలీలోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ బ్యాటరీల తయారీకి క్వాడ్ ఎలక్ట్రోడ్‌లో ఉపయోగిస్తున్న ఎల్‌ఎఫ్‌పీ, ఎన్‌ఎంసీ, ఎస్‌ఎస్‌ఎ, అనోడ్ ఎలక్ట్రోడ్‌లో ఉపయోగిస్తూ వివిధ పద్ధతిలో గ్రాఫైట్, ఎల్‌టీవో పదార్థాలతో తయారు చేసే సాంకేతికతను ఏఆర్‌సీఐ దేశీయంగా అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు.

మూడేళ్లు పట్టింది.. : దేశీయంగా సాంకేతికత ఉన్నా.. ఉపయోగించే ముడి పదార్థాల కోసం విదేశాలపై ఆధారపడక తప్పు లేదు. ఇప్పో అంతరిక్ష పరిశోధనల కోసంలో దృష్టి పెట్టగా.. విద్యుత్తు వాహనాల పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా స్థానిక ముడి పదార్థాలతో బ్యాటరీలోని సెల్స్ తయారీపై ఏఆర్‌సీఐ పరిశోధనలు కొనసాగించింది. కొత్త పదార్థాల పరిశోధన, నానో టెక్నాలజీ అనుభవం కలిగిన ఏఆర్‌సీఐ మూడేళ్లలోనే స్థానికంగా లభ్యమయ్యే రసాయనాలతోనే ఎల్‌ఎఫ్‌పీ, ఎన్‌ఎంసీ, ఎల్‌టీవో పదార్థాలను అభివృద్ధి చేసింది. దీంతో ముడి పదార్థాల వ్యయం 20 శాతం వరకు తగ్గించగలిగినామని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ సాంకేతికత దేశంలో ఏఆర్‌సీఐ వద్ద మాత్రమే ఉందని.. పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తే వ్యయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అంటున్నారు.

మన వాతావరణానికి తగ్గ సాంకేతికత ఇది..

కొలుపు రహిత రవాణాకు డిమాండ్ పెరుగుతున్న పరిస్థితుల్లో విద్యుత్ వాహనాలదే భవిష్యత్తు. సిటీలో వాహన కాలుష్యం నియంత్రించాలంటే ఈవీలపై ఆధారపడక తప్పదు. తక్కువ దూరం మాత్రమే తిరిగే ద్విచక్రవాహనాలు, ఆటోర్యిక్షాల విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాలు వస్తే మనలాంటి దేశానికి ఎక్కువ ఉపయోగకరం. ఇప్పటికే కొందరు లిథియం ఆయాన్ బ్యాటరీలతో ఈవీలను తయారు చేస్తున్నా విదేశాల నుంచి సెల్స్‌ను దిగుమతి చేసుకుంటుండటంతో ధరలు అధికంగా ఉన్నాయి. ఈ రెండింటికి పరిష్కారంగా ఏఆర్‌సీఐ స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసింది. మన వాతావరణానికి తగ్గట్టుగా ఎండాకాలంలో 40 డిగ్రీలపైన, కొన్నిచోట్ల చలికాలంలో తక్కువ ఉష్ణోగ్రతల పరిస్థితులకు సరిపోయేట్టుగా ముడి పదార్థాలతో బ్యాటరీ తయారీ సాంకేతికత ఏఆర్‌సీఐ వద్ద ఉంది. ముందుకొచ్చే సంస్థలకు సాంకేతికతను బదలాయించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇటీవలనే రెండు సంస్థలు తమను సంప్రదించాయి. టెక్నాలజీతో పాటూ బ్యాటరీ తయారీ పరిశ్రమ ఏర్పాటు యంత్రాల కాన్ఫిగరేషన్ ఎంపిక, సిబ్బందికి శైక్షణ్య శిక్షణ అందించడానికి ఏఆర్‌సీఐ సిద్ధంగా ఉంది.

– డాక్టర్ జి.పద్మనాభం, డైరెక్టర్, ఏఆర్‌సీఐ

47% తగ్గిన ఐఓసీ లాభం

దిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) లాభం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సంస్థ ఏకీకృత ప్రాతివదికన రూ. 3,737.50 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన రూ.7,092.42 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది 47 శాతం తక్కువ. రిఫైనరీ మార్జిన్లు, చమురు నిల్వలపై లాభాలు తగ్గడం ప్రతికూల ప్రభావం చూపిందని కంపెనీ తెలిపింది. షేరుపై లాభం రూ. 7.48 నుంచి రూ. 4.07కు తగ్గింది. చమురు నిల్వలపై లాభం రూ. 7,065 కోట్ల నుంచి రూ.2,362 కోట్లకు తగ్గింది. ఇక ఆదాయం రూ.1.53 లక్షల కోట్లుగా నమోదైంది. బ్యారెల్ ముడి చమురును ఇండనంగా మార్చడం ద్వారా ఐఓసీ 4.69 డాలర్లను

పొందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో బ్యారెల్‌పై స్థూల రిఫైనింగ్ మార్జిన్(జీఆర్‌ఎం) 10.21 డాలర్లుగా ఉంది. నిల్వల నుంచి జీఆర్ ఎంను మినహాయిస్తే 5.18 డాలర్ల నుంచి 2.27 డాలర్లకు తగ్గింది. మొదటి త్రైమాసికంలో రూ.91.75 కోట్ల విదేశీ మారకం (పారెక్స్) లాభం వచ్చిందని తెలిపింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో సంస్థకు రూ. 1804.85 కోట్ల పారెక్స్ నష్టం వచ్చింది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో కంపెనీ రిఫైనరీలు 17.28 మిలియన్ టన్నుల ముడిచమురును శుద్ధి చేశాయి. కంపెనీకి వంటగ్యాస్ కింద రూ. 3,997 కోట్లు, కిరోసిన్‌కు రూ.656 కోట్లు సబ్సిడీ రూపంలో వెనక్కి వచ్చాయి.

బీఎస్‌ఈలో షేరు 4.31% లాభంతో రూ.139.30 వద్ద ముగిసింది.

పర్యాటకానికి మోతే!

- విమాన టికెట్లు 5 శాతం;
- హోటల్ గది అద్దెలు 7 శాతం పెరుగుతాయ్
- వచ్చే ఏడాదిపై సీడబ్ల్యూటీ, జీబీటీఏ అంచనా

ముంబయి: దేశ ఆర్థిక వృద్ధి పడిపోవడాన్ని ఉన్నందున, వ్యాపార పర్యటనలు అధికంగా జరుగుతాయని.. వలితంగా 2020లో విమానచార్జీలు, హోటల్ గదుల అద్దెలు, ట్యాక్సీ వ్యయాలు పెరుగుతాయని ఒక సర్వే అంచనా వేసింది. రూపాయల్లో విమాన చార్జీలు 5 శాతం, దాల్ల పరంగా హోటల్ గదుల అద్దె 6.8 శాతం, రవాణా చార్జీలు 4.5 శాతం పెరుగుతాయని 'అంతర్జాతీయ పర్యాటక భవిష్యత్తు' అనే నివేదికలో ఉద్యోగుల పర్యటనల నిర్వహణ సంస్థ సీడబ్ల్యూటీ, జీబీటీఏ (గ్లోబల్ బిజినెస్ ట్రావెల్ అసోసియేషన్) పేర్కొన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో జెట్ ఎయిర్‌వేస్ విమానాలు నిలిచిపోయినందున, విమాన చార్జీలు ఇప్పటికే పెరిగాయని సీడబ్ల్యూటీ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి విశాల్ సిన్హా తెలిపారు. ఇతర విమానయాన సంస్థలు అదనపు విమానాలు నడుపుతున్నందున, సర్వీసులు పెంచుతున్నందున, టిక్కెట్ ధరలు మళ్లీ సాధారణ స్థాయికి వస్తున్నాయని, ఇదే పరిస్థితి వచ్చే ఏడాదీ కొనసాగుతుందని పేర్కొన్నారు. అయితే దాలర్‌తో పోలిస్తే, రూపాయి మారకపు విలువ క్షీణిస్తే, మళ్లీ విమాన టిక్కెట్లు పెరగక తప్పదని వివరించారు. చండీగఢ్, జయపుర, ఆహ్మదాబాద్ వంటి రెండో అంచె నగరాలలో గదుల సరఫరా కంటే, గిరాకీ అధికంగా ఉండే అవకాశాలున్నాయని, వలితంగా అద్దెలు పెరుగుతాయని విశ్లేషించారు. ఓయో వంటి సంస్థలు కూడా ఇంతకు దీనిని పరిగణనలోకి తీసుకున్నాయన్నారు.

అంతర్జాతీయంగా వృద్ధి మందగమనమే

అయితే అంతర్జాతీయంగా చూస్తే పర్యాటక ఖర్చుల పెరుగుదల నెమ్మదించవచ్చు. విమాన టిక్కెట్లు 1.2 శాతం, హోటల్ గదుల అద్దె 1.3 శాతం, కార్ల అద్దె 1 శాతం మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. వాణిజ్య యుద్ధాలు, బ్రెగ్జిట్ ప్రభావం, ఇంధన సరఫరాలో తీవ్ర ఒడుదొడుకులు ఇందుకు కారణమని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3.6 శాతం వృద్ధితో సాగొచ్చని అంచనా వేసింది.

ఒకే వ్యక్తి...జీఎస్‌టీ క్లెయిము రూ.6.45 లక్షల కోట్లు

- ఏపీలో వింత సంఘటన • బయటపెట్టిన కాగ్

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న జీఎస్‌టీలో ఓ వింత చోటుచేసుకొంది. ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన 2017 జులై 1 నుంచి 2018 ఆగస్టు 8 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా జీఎస్‌టీ మన్ను చెల్లింపుదారులంతా కలిసి రూ.8.19 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌కు దరఖాస్తు పెట్టుకోగా అందులో రూ. 6.49 లక్షల కోట్ల క్లెయిమ్‌లు కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచే వచ్చినట్లు కాగ్ గుర్తించింది. జీఎస్‌టీ ప్రారంభమైన తొలి ఏడాది (2017 జులై 1 నుంచి 2018 జులై 31వరకు) దేశవ్యాప్తంగా సీజీఎస్‌టీ, ఐజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ కలిసి ఉమ్మడిగా రూ.11.93 లక్షల కోట్లు వసూలుకాగా అందులోంచి రూ.8.19 లక్షల కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద తిరిగి ఇవ్వాలని వన్ను చెల్లింపుదారులు దరఖాస్తు చేసుకోవడం కాగ్‌ను ఆశ్చర్యపరిచింది. వసూలైన వన్నులో పోలిస్తే వన్ను చెల్లింపు దారులు క్లెయిమ్ చేసుకున్న మొత్తం నిష్పత్తి చాలా ఎక్కువగా ఉండటంపై కాగ్ పరిశీలన జరిపింది. ఈ విషయాన్ని కాగ్ 2018 ఆగస్టు 21వ తేదీన జీఎస్‌టీఎన్ దృష్టికి తీసుకెళ్లగా అందులో జరిగిన పొరపాటు గురించి జీఎస్‌టీఎన్ వివరణ ఇచ్చింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.6.49 లక్షల కోట్ల క్లెయిమ్‌లలో రూ.6.45 లక్షల కోట్ల క్లెయిమ్ ఒకే ట్యాక్స్ పేయర్ నుంచి జనరేట్ అయిందని తెలిపింది. 2018 జూన్‌లో జీఎస్‌టీఆర్-3బీ రూపాలు చేసే నమయంలో సదరు ట్యాక్స్ చెల్లింపుదారు తప్పుగా క్లెయిమ్ చేశారని, అదే ఏడాది ఆగస్టులో దాన్ని సరిదిద్దారని పేర్కొంది. జూన్ నెలలో వచ్చిన మొత్తం బకీస్ క్లెయిమ్‌లో ఇతను ఒక్కడే క్లెయిమ్ చేసిన మొత్తం 79% అని కాగ్ పేర్కొంది. ఇంత వాస్తవవరంగా క్లెయిమ్ చేసినప్పటికీ దాన్ని వట్టించుకోకుండా ఆనుమతించడం వ్యవస్థ పరిపాలతకు అధంవర్తనమ్ము కాగ్ ఆక్షేపించింది. దీన్ని బట్టి మానవారితమైన బకీనలను నిష్పం ఆనుమతిన్నట్లు తెలిందని పేర్కొంది.

హెరిటేజ్ ఫుడ్స్‌కు రూ.18.1 కోట్ల లాభం

ఈనాడు, హైదరాబాద్: డెయిరీ ఉత్పత్తుల సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.18.1 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. ఆదాయం రూ.721.2 కోట్లు ఉంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.641.6 కోట్లు, నికరలాభం రూ.21.3 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ప్రస్తుత మొదటి త్రైమాసికంలో ఆదాయం 12.4 శాతం పెరిగినట్లు స్పష్టమవుతోంది. కానీ అదే సమయంలో నికరలాభంలో స్వల్పంగా క్షీణత కొనిస్తోంది. కొన్ని ఉత్పత్తుల విక్రయాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు, ఆ ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయని అదాయాల్లో పెరుగుదల స్పష్టం చేస్తోందని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా వివరించారు. దానికి తగ్గట్టుగా లాభాలు పెంచుకోవటంపై దృష్టి సారించినట్లు తెలిపారు. వేసవి ఎండల కారణంగా సాధారణ మొదటి త్రైమాసికంలో ముడిపదార్థాల వ్యయాలు, ఇతర ఖర్చులు అధికంగా ఉంటాయని, ఆ వ్యయాల భారాన్ని తాము పూర్తిగా వినియోగదార్లపై మోపలేదని పేర్కొన్నారు.

చిన్న రుణ బ్యాంకుగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్

దిల్లీ: ఇండియాపోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ)ను చిన్న రుణ బ్యాంకుగా మార్చాలని తపాలా విభాగం నిర్ణయించింది. ఇందువల్ల వ్యక్తులతో పాటు చిన్న, మధ్యతరహా సంస్థలకూ తక్కువ మొత్తం రుణాలను వారి ఇళ్లు, కార్యాలయాల వద్దే ఇవ్వడం వీలవుతుంది. 100 రోజుల్లో ఐపీపీబీలో కోటి ఖాతాలు ఆరంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈనెల 29 నుంచి బుధవారం వరకు శ్రీనగర్‌లో నిర్వహించిన సర్కిల్ అధికారుల సమావేశాల్లో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. అయిదేళ్ల ప్రణాళికతో పాటు 100 రోజుల కార్యాచరణ మార్గసూచీని నిర్ణయించుకుని, ప్రధానమంత్రి 'సూతన భారత్' కార్యక్రమంలో భాగంగా సాగాలని నిర్ణయించుకున్నారు. బ్యాంకింగ్, నిధుల బదిలీ, బీమా, నేరుగా రాయితీల సరఫరా, బిల్లుల-పన్నుల చెల్లింపుల వంటి కార్యకలాపాలు కూడా నిర్వహిస్తామని తపాలా విభాగం పేర్కొంది.

నెమ్మదించిన మౌలికం

దిల్లీ: ఎనిమిది కీలక మౌలిక రంగాలు నిరాశపరిచాయి. ఏప్రిల్‌లో 0.2 శాతానికి నెమ్మదించాయి. ముడిచమురు ఆధారిత రంగాలు, సిమెంటు ఉత్పత్తి తగ్గడం ప్రతికూల ప్రభావం చూపింది. ఎనిమిది కీలక రంగాలు (బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంటు, విద్యుత్తు) వృద్ధి గతేడాది జూన్‌లో 7.8 శాతంగా నమోదు కావడం విశేషం. ముడిచమురు 6.8 శాతం, రిఫైనరీ విభాగం 9.3 శాతం ప్రతికూల వృద్ధి నమోదు చేశాయి. సిమెంటు ఉత్పత్తి 1.5 శాతం తగ్గింది. రెండు నెలల క్షీణతకు అడ్డుకట్ట వేస్తూ.. ఎరువులు మాత్రం 1.5 శాతం వృద్ధి చెందాయి.

కింది స్థాయిలో కొనుగోళ్లు

- రాణించిన బ్యాంకింగ్, వాహన షేర్లు • ఫెడ్ రేట్ల కోతపై ఆశలు

రెండు రోజుల నష్టాలకు అడ్డుకట్ట పడింది. బ్యాంకింగ్, వాహన షేర్లకు దిగువ స్థాయిలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు ఆరంభ నష్టాల నుంచి కోలుకున్నాయి. దశాబ్దకాలంలో తొలిసారిగా అమెరికా పెడ్ వడ్డీ రేట్లు తగ్గించొచ్చన్న అంచనాలు సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. షార్ట్ కవరింగ్ సైతం కలిసొచ్చింది. దాలర్‌తో పోలిస్తే రూపాయి 6 పైసలు పెరిగి 68.79 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా చూస్తే.. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగియగా, ఐరోపా షేర్లు ఆచే దోరణిలో ట్రేడయ్యాయి.

సమీక్ష

సెన్సెక్స్ ఉదయం 37,257.55 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. అమ్మకాలు కొనసాగడంతో ఇంట్రాడేలో 37,128.26 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. అనంతరం కొనుగోళ్ల మద్దతుతో బలంగా పుంజుకున్న సూచీ.. ఇంట్రాడేలో 37,576.37 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరింది. చివరకు 83.88 పాయింట్ల లాభంతో 37,481.12 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 32.60 పాయింట్లు పెరిగి 11,118 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 10,999.40- 11,145.30 మధ్య కదలాడింది.

- జూన్‌లో ముగిసిన త్రైమాసికంలో లాభం 36 శాతం పెరగడంతో హీరో మోటో కార్ప్ షేరు రాణించింది. ఇంట్రాడేలో 4.85 శాతం వరకూ షేరు.. రూ.2369 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 4.29 శాతం లాభంతో రూ.2356.20 వద్ద ముగిసింది.
- త్రైమాసిక ఫలితాలు మదుపర్లను మెప్పించకపోవడంతో యాక్సిస్ బ్యాంక్ షేరు డీలాపడింది. ఒకానొకదశలో 6.92 శాతం కోల్పోయిన షేరు.. రూ.657.65 వద్ద కనిష్ఠాన్ని పడిపోయింది. చివరకు 4.55 శాతం నష్టంతో రూ.674.40 దగ్గర స్థిరపడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 21 లాభాలతో ముగిశాయి. యెస్ బ్యాంక్ 6.04%, ఇండస్ ఇండ్ బ్యాంక్ 5.69%, హీరో మోటోకార్ప్ 4.29%, టాటా స్టీల్ 4.15%, సన్‌ఫార్మా 3.96%, వేదాంతా 2.39%, బజాజ్ ఆటో 2.31%, టాటా మోటార్స్ 1.61%, కోటక్ బ్యాంక్ 1.41%, ఎస్‌బీఐ 1.39%, పవర్‌గ్రిడ్ 1.27%, టీసీఎస్ 1.21% చొప్పున రాణించి నిన చాటిలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ, మారుతీ, టెక్ మహీంద్రా 4.55% వరకు నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో లోహ, వాహన, చమురు- గ్యాస్, ఆరోగ్య సంరక్షణ, పరిశ్రమలు, యంత్ర పరికరాలు, విద్యుత్, ఐటీ, యుటిలిటీస్, ఎఫ్‌ఎమ్‌సీజీ, బ్యాంకింగ్ 2.43 శాతం వరకు రాణించాయి. టెలికాం, మన్నికైన వినియోగ వస్తువులు, ఇంధన, స్థిరాస్తి 1.63% మేర డీలాపడ్డాయి. బీఎస్‌ఈలో 1120 షేర్లు లాభాల్లోనూ, 1385 షేర్లు నష్టాలతోనూ ముగిశాయి. 128 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

బుధవారం నిఫ్టీ కదలికలు



హైదరాబాద్‌లో మ్యాజిక్‌పిన్

ఈనాడు, హైదరాబాద్: రిటైల్ దుకాణాలకు వెళ్లి నేరుగా కొనుగోలు చేసి నవుదు రివార్డు పాయింట్లను అందించే మ్యాజిక్‌పిన్ వచ్చే ఏడాది చివరికల్లా నెలకు రూ.2,000 కోట్ల స్థూల వ్యాపార విలువ (జీఎంవీ) సాధించాలని లక్ష్యంగా విధించుకుంది. ప్రస్తుతం ఈ సంస్థ నెలకు రూ.250 కోట్ల జీఎంవీని సాధిస్తోంది. దేశవ్యాప్తంగా 50కి పైగా నగరాల్లో మ్యాజిక్‌పిన్ సేవలనం దిస్తోంది. దాదాపు 8లక్షల రిటైల్ వ్యాపార సంస్థలు తమ వద్ద నమోదయ్యాయని సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అన్ను శర్మ వెల్లడించారు. 2020 డిసెంబరునాటికి 20లక్షల మంది రిటైల్ వ్యాపారులను తమ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తమ యాప్‌ను వినియోగిస్తున్న వినియోగదారులు దుకాణంలో కొన్న తర్వాత బిల్లుతోపాటు, అక్కడ తీసుకున్న ఒక సెల్ఫీని అప్‌లోడ్ చేయడం ద్వారా రివార్డు పాయింట్లు పొందుతారని పేర్కొన్నారు. ఆరు నెలల్లో వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులకు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

విపణిలోకి కొమిన్ నీటి సీసాలు

ఈనాడు, హైదరాబాద్: సహజ వనరుల నుంచి నీటిని సేకరించి, శుద్ధి చేసిన నీటిని విక్రయించే కొమిన్ సేచరల్ మినరల్ వాటర్ హైదరాబాద్ మార్కెట్లోకి ప్రవేశించింది. సహ్యాద్రి పర్వతాల నుంచి సేకరించిన నీటిని తాము సేకరించి అందిస్తున్నట్లు ఈ బ్రాండును అందిస్తున్న సంకేశ్వర్ వెంచర్స్ డైరెక్టర్ విజయ్ మాగే తెలిపారు. ప్రస్తుతం కొన్ని నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నప్పటికీ ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా దేశవ్యాప్తంగా తమ ఉత్పత్తి అందుబాటులో ఉండని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ గురించి శ్రద్ధ తీసుకునే వారిని లక్ష్యంగా చేసుకొని, ఈ నీటిని అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రోజుకు లక్ష లీటర్ల బాట్లిళ్ల సామర్థ్యంతో ప్లాంటును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్యాకేజింగ్ తాగునీటి వ్యాపారం దేశంలో రూ.25,000 కోట్ల వరకూ ఉందని, ఇందులో ఆర్గానిక్ నీటి వ్యాపారం 3-4% వరకూ ఉందన్నారు.

బొత్తిపొకులు ఎవరైనా ఆర్థిక వైఫల్యాలతో ఆత్మన్యూనతకు లోనవ్వద్దు. సిద్ధార్థతో నాకు పరిచయం లేదు. ఆయన ఆర్థిక పరిస్థితులపై అవగాహన లేదు. నేను పారిశ్రామికవేత్తకు చెప్పేది ఒక్కటే.. ఆర్థిక వైఫల్యం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దు. అదే జరిగితే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న ఆకాంక్ష ప్రమాదంలో పడుతుంది.

– మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా

ప్రభుత్వ ఏజెన్సీల వేధింపుల వల్లే సిద్ధార్థ మానసికంగా నలిగిపోయారు. ఆయన మరణవార్త విని తీవ్రంగా కలత చెందాను. ఇది ఎంతో విషాదకరం. ఇలా జరిగి ఉండాల్సింది కాదు. ఆయన రాసిన లేఖను పరిశీలిస్తే, వేధింపు ప్రభుత్వ సంస్థలు ఎంతగా ఒత్తిడి తెచ్చాయో అర్థమవుతుంది. ప్రతాంత వాతావరణంలో, వ్యాపారాన్ని నడపలేని స్థితికి ఆయన వచ్చినట్లు తెలుస్తోంది. వేధింపు వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, ప్రభుత్వ వేధింపుల వల్ల వ్యాపార వేత్తలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.

– మమతా బెనర్జీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి

"ఆస్తులను ఆటాచ్‌మెంట్ నుంచి బయటకు తీసుకురావటానికే సిద్ధార్థ న్యాయస్థానాలను ఆశ్రయించాల్సింది. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాల ద్వారా కొంత పరిష్కారం లభిస్తుంది. అయితే పన్ను వివాదాలు పట్ల తరుబడి పరిష్కారం అనేది లేకుండా కొనసాగటం మనదేశంలో ఉన్న అతి పెద్ద సమస్య. ఈ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్‌లను వెంటనే ఏర్పాటు చేయాలి.

– వీవీ రావు, సంయుక్త ఎండీ, సెన్నార్ ఇండస్ట్రీస్

అప్పులు మింగేస్తున్నాయా?

"షేర్లను తిరిగి కొనుగోలు చేయాల్సిందిగా ఒక ప్రైవేట్ ఈక్విటీ సంస్థ విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చింది. అప్పటికీ ఒక స్నేహితుడి నుంచి అప్పు తెచ్చి కొన్ని షేర్లు కొనుగోలు చేశా.... ఇతర రుణదాతలు కూడా భలంచలేనంత ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఆదాయపు పన్ను విభాగం మాజీ డీజీ ఒకరు విపరీతంగా వేధించారు... మా షేర్లు జప్తు చేశారు..."

- కేఫ్ కాఫీడే వ్యవస్థాపకుడు వీజీ సిద్ధార్థ రాసినట్లుగా భావిస్తున్న లేఖలోని కొన్ని ముఖ్యాంశాలు ఇవి.

సిద్ధార్థ ఉదంతం కావాలి మేలుకొలుపు

ఈనాడు - హైదరాబాద్

ప్రస్తుతం దేశంలో వలు కార్పొరేట్ సంస్థలు, వాటి ప్రమోటర్లు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ ఉదంతం అద్దం పడుతోంది. విస్తరణ అవసరాలకు అప్పులు చేసి, అనుకున్నట్లుగా ఆదాయాలు సమకూ చేయలేక, చేసిన అప్పులు తీర్చలేక నానా అగచాట్లు పడలసిన పరిస్థితి దని కొన్ని తాజా ఉదాహరణలు స్పష్టం చేస్తున్నాయి. కేఫే కాఫీడే వ్యవస్థాపకుడైన సిద్ధార్థ రూ.6,000 కోట్లకు పైగా అప్పులు చేసి, ఆది తీర్చలేక... అదే సమయంలో ఇతర ఋణదుబులు ఎదుర్కొ తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనుకావటమే వచ్చిందని తెలుస్తోంది. జటిలి కాలంలో అప్పులు తీసుకొని ఎగవేసిన, లేక సకాలంలో చెల్లించలే కపోయిన వారిపై బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు పలు రకాలుగా ఒత్తిడి తీసుకువస్తున్నాయి. అదే సమయంలో కొత్తగా రుణాలు లభించటం తగ్గిపోయింది. వివిధ కారణాల వల్ల పలు వ్యాపార విభాగాల్లో వృద్ధి కనిపించటం లేదు. దీంతో ఆదిక ఆదాయాలు నమోదు చేసే అవకాశం కానీ, చేసిన అప్పులు తీర్చేందుకు అవసరమైన సొమ్ము కానీ పారిశ్రామికవేత్తలకు లభించటం లేదు. దీంతో తాహసుకు మించి అప్పులు చేసిన వారు ఇరకాటంలో పడిపోతున్నారు. రిలయన్స్ ఏడీఏ గ్రూపు అధినేత అనిల్ అంబానీ, జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుయ నరేశ్ గోయల్, డీహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రమోటర్ కపిల్ వాధ్వాన్ కష్టాలకు ఈ పరిస్థితులే కారణం. ఒత్తిళ్లు తట్టుకోలేక ఆస్తులను, వివిధ వ్యాపారాల్లో వాటాలను విక్రయించటానికి సిద్ధవడినా కుదరని పరిస్థితి ఏర్పడుతోంది. కొంతకాలం క్రితం ఒక అంతర్జాతీయ సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం మనదేశంలో అప్పులు చేసిన కార్పొరేట్ సంస్థల్లో 40 శాతం ఆ అప్పుల వడ్డీ ఆయినా చెల్లించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. బ్యాంకులకు మొండిబాకీల భారం అధికం కావటానికి ఇదే ప్రధాన కారణం. మనదేశంలో గత ఆయిదు దశాబ్దాల కాలంలో జీడీపీ (స్థూల జాతీయోత్పత్తి) లో కార్పొరేట్ సంస్థల రుణ వాటా ఏటేటా పెరుగుతూ వస్తోంది. 2008 తర్వాత ఇది ఇంకా వేగంగా పెరిగిన విషయం కనిపిస్తుంది.

ఎన్నో ప్రతికూలతలు

మనదేశంలో కొందరు పారిశ్రామికవేత్తలు ఎంతోకాలంగా బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ సంస్థుతికి అడ్డుకట్ట వేయటానికి ప్రస్తుత ప్రభుత్వం కఠినమైన నిబంధనలను అమలు చేయటం ప్రారంభించింది. కొన్ని చట్టాలు, చట్ట సవరణలు తీసుకు వచ్చింది. అదే సమయంలో జీఎస్‌టీ అమలు వల్ల గతంలో మాదిరిగా పరోక్ష పన్నులను ఎగవేయటం వీలు కావటం లేదు. ఎవరైనా వీనామీ లావాదేవీలకు పాల్పడితే తప్పించుకోలేని పరిస్థితి ఉంది. బోగస్ కంపెనీల నిగ్గు తేల్చేందుకు దర్యాప్తు సంస్థలు మూకుమ్మడిగా రంగంలోకి దిగుతున్నాయి. బ్యాంకులు ఇచ్చిన రుణాలు వసూలు కాకపోవటంతో గతంలో మాదిరిగా అవి కంపెనీల చుట్టూ తిరగటం లేదు. రుణం తీసుకునేందుకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తెలిస్తే సీబీఐకి ఫిర్యాదు చేస్తున్నాయి. లేకపోతే అప్పు వసూలు చేసుకోవటానికి ఎసెసీఎల్‌టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్) లో పిటిషన్లు దాఖలు చేస్తున్నాయి. సమూలమైన మార్పులకు ఈ పరిస్థితులు తావిస్తున్నాయి. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిళ్లను పారిశ్రామికవేత్తలు తట్టుకోలేకపోతున్నారు. దీనికి తోడు ఏడాది క్రితం చెలుగులోకి వచ్చిన ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ కుంభకోణం దేశ ఆర్థిక రంగం మూలాలను దెబ్బతీసింది. ఎసెబీఐసీలు, ఇతర ఆర్థిక సంస్థలు అప్పులు ఇవ్వటం నిలుపు చేసి తమ ఖాతా పుస్తకాలను సరిచేసుకోవటంతో దృష్టి సారించిదగ్గా చేసింది. గృహ రుణాలు ఇచ్చే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, వాటికి అప్పులు ఇచ్చిన మ్యూచువల్ పండ్లు సైతం కష్టాల్లో చిక్కుకు పోవటానికి కూడా ఐఎల్‌అండ్ ఎఫ్‌ఎస్ కుంభకోణమే కారణం. ఇదంతా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

స్టాక్‌మార్కెట్ పతనావస్థకైనా, పబ్లిక్ ఇష్యూలు కనుమరుగు కావటానికి అయినా, పారిశ్రామికవేత్తలు వ్యాపార విస్తరణ మాటే ఎత్తకపోవటానికైనా ఈ పరిస్థితులే కారణం. గత రెండు వారాలుగా దేశీయ స్టాక్‌మార్కెట్లు రోజూ పతనాన్ని నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కొద్దిరోజుల్లోనే దాదాపు రూ.15 లక్షల కోట్లకు పైగా మదుపరుల సంపద హారతి కర్పూరం అయిపోయింది. పెరిగిన పన్ను భారానికి తోడు తీవ్ర ఆర్థిక పరిస్థితులు, కార్పొరేట్ సంస్థల స్థితిగతులు ఆశాజనకంగా లేవనే కారణంతో విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్‌పీఐ) స్టాక్ మార్కెట్లో పెద్దఎత్తున తట్టిబీ పెట్టుబడులను విక్రయిస్తున్నారు. స్టాక్ మార్కెట్ పతనానికి ఇదొక ముఖ్యమైన కారణం. అదే సమయంలో కంపెనీలు ప్రకటిస్తున్న త్రైమాసిక ఆర్థిక ఫలితాలు కానీ, వాటి భవిష్యత్తు అంచనాలు కానీ ఏమాత్రం ఆశాజనకంగా కనిపించటం లేదు. పైగా ఎక్కడా విస్తరణ, కొత్త యూనిట్ల నిర్మాణం, అదనపు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటనలు కనిపించటం లేదు. దీంతో స్టాక్ మార్కెట్లో పూర్తి నిరుత్సాహకర వాతావరణం నెలకొని ఉంది. వ్యాపారవేత్తలకు నిరుల లభ్యతను పెంపొందించటంలో స్టాక్ మార్కెట్ క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతానికి ఆ సానుకూలత కూడా కనిపించటం లేదు. ఎటుచూసినా ఇబ్బందులు చుట్టుముట్టి వేరే దారిలేక వేచులెత్తేయటమో... లేక ఏదైతే అది అవుతుందని మొండికేయటమో చేయాల్సి వస్తోంది. ఆటు ప్రభుత్వం, ఇటు పారిశ్రామిక రంగ ప్రతినిధులు ప్రస్తుత పరిస్థితికి ఉమ్మడిగా పరిష్కార మార్గాన్ని వెతకటం ముఖ్యం. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఉందని సంబంధిత వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

తాత్కాలిక ఛైర్మన్‌గా రంగనాథ్

కేఫే డే ఎంటర్‌ప్రైజెస్ తాత్కాలిక ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా ఎస్.వి. రంగనాథ్ నియమితులయ్యారు. సోమవారం సాయంత్రం అధ్యక్షుడు కొసేని వ్యవస్థాపకుడు, సీఎండీ వి.జి.సిద్ధార్థ దిగతవడిగా తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యాజమాన్య వ్యవస్థాగత నిర్మాణంలో చేయాల్సిన మార్పులేర్పులపై బుధవారం డైరెక్టర్ల బోర్డు సమావేశమయ్యింది. 'ఎస్.వి.రంగనాథ్‌ను తాత్కాలిక ఛైర్మన్‌గా, నితిన్ బాగ్మానేను తాత్కాలిక సీఓఓగా డైరెక్టర్ల బోర్డు నియమించింద'ని ఎక్స్చేంజీలకు కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది. అలాగే 2015లో ఏర్పాటు చేసిన ఆడ్మినిస్ట్రేటివ్ కమిటీ, అంతకుముందు సీఈఓ పద్ద ఉన్న అధికారాలను ఉపయోగించేందుకు ఓ ఎగ్జిక్యూటివ్ కమిటీని కూడా బోర్డు ఏర్పాటు చేసింది. ఈ ఎగ్జిక్యూటివ్ కమిటీలో రంగనాథ్, నితిన్ బాగ్మానేతో పాటు సీఏఫ్ఓ ఆర్.రామ్‌మోహన్ ఉంటున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ చేతిలో ఉండే అధికారల వివరాలను బోర్డు తర్వలోనే వివరణాత్మతంగా వెల్లడిస్తుందని కంపెనీ పేర్కొంది. సిద్ధార్థ కుటుంబ సభ్యులకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు ప్రగాఢ సంతాపం తెలియజేసింది. వారికి ఎటువంటి సహకారమైన అందించేందుకు సిద్ధంగా ఉండని పేర్కొంది. ఆలాగే ప్రస్తుత యాజమాన్య బృందంపై పూర్తి విశ్వాసాన్ని కూడా డైరెక్టర్ల బోర్డు వ్యక్తం చేసింది. సిద్ధార్థ రాసినట్లుగా చెబుతున్న లేఖ ఆయన రాశారా లేదా అనే విషయం ఇంకా ధ్రువీకరణ కానందున.. అందులో పేర్కొన్న అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిగాలని సూచించింది.

ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తోంది: మాల్యా

లండన్: భారత ప్రభుత్వ వ్యవహార తీరుపై మరోమారు విజయ్‌మాల్యా దురుసు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం నిర్దయగా, క్రూరంగా వ్యవహరిస్తోందని ఆన్నారు. కాఫీడే అధినేత సిద్ధార్థ మృతి చెందడంపై స్పందిస్తూ ట్విటర్ చేశారు. 'వి.జి.సిద్ధార్థ నాకు దూరపు బంధువు అవుతారు. ఆయనో గొప్ప మానవతావాది. అద్భుతమైన వ్యాపారవేత్త. లేఖలో ఆయన రాసిన వివరాలు హృదయాన్ని ద్రవింపజేశాయి. ప్రభుత్వం, బ్యాంకుల నుంచి సాయం అందుతుందనే ఆశ అడుగంటిపోవడం వల్లే ఇది జరిగింది. నా విషయానికే రండి. నేను పూర్తిగా బకాయిలు చెల్లిస్తామని చెబుతున్నా వాళ్లు ఎలా వ్యవహరిస్తున్నారో మీరు చూస్తున్నారు కదా. క్రూరంగా, కఠినంగా ఉంది వారి వ్యవహార శైలి. అదే పశ్చిమదేశాల్లో అయితే రుణాలు తిరిగి చెల్లించేందుకు బ్యాంకులు, ప్రభుత్వం ఏదో రూపేణా సహకారం అందిస్తుంటాయి. ఇక్కడ మాత్రం నేను రుణాలు చెల్లించేందుకు చేస్తున్న ప్రతి ప్రయత్నాన్ని అడ్డుకుంటున్నాయి. అప్పుల విలువకు మించి ఆస్తులున్నప్పటికీ ఏ ప్రక్రియను ముందుకు సాగనివ్వడం లేదు' అని మాల్యా ట్వీట్‌లో అన్నారు.

ఒత్తిడిని తగ్గించే దివ్యౌషధం అంటూ కాఫీని.. అలాంటి ఆ కాఫీకి ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన వ్యక్తి ఆయన..

కానీ, విధి వెక్కిరించింది..
ఒత్తిడ్లు చుట్టుముట్టాయి.. బయటపడేందుకు ఆయనముత్తం కాఫీని ఆశ్రయించలేదు.
మరో మార్గాన్ని ఎంచుకున్నారు..

పోరాడినా విజయం దక్కలేదని.. ఇక పోరాడే ఓపిక లేదని
కార్పొరేట్ ప్రపంచాన్ని వదిలి..
కానరాని లోకాలకు వెళ్లిపోయారు

అయను.. వంద మందిలో ఎప్పుడైనా గెలిచేది ఒకడే..
ప్రయత్నించి ఓడేవాళ్లు మాత్రం 99 మంది..
విజయం దక్కకుంటే.. ప్రాణాలు అర్పించుకోవల్సిందేనా..
ఆ ఓడిన 99 మంది అలా చేసుకుంటే
లోకంలో మిగిలేది కొందరే..?

ఓడిపోయానని పదేపదే తల్చుకుని కుంగిపోయే బదులు..
ఫరేదు. ప్రయత్నించి ఓడానని
ఒక్కసారైనా అనుకుంటే ఆ కఠిన నిర్ణయం ఉసైనా
దరి చేరేది కాదేమో..!

'ఉంటున్నాయ' నుంచి 'ఉండేవారు'గా
మారడానికి ఒక్క క్షణం చాలు

జీవితం క్షణభంగురం అనేందుకు..
విజయమే జీవితం కాదని చెప్పేందుకు..
కేఫే కాఫీడే అధిపతి, కాఫీ కింగ్ వి.జి.సిద్ధార్థ
విషాద ముగింపే ఓ ప్రబల ఉదాహరణ.

వీజీ సిద్ధార్థ

ఏమా ఒత్తిడి.. ఎందుకా ఒత్తిడి?

ప్రయత్నించి విఫలమై..

సిద్ధార్థ తీవ్ర మనోవేదనకు గురికావడానికి ప్రధానంగా కొన్ని పరిణామాలు దోహదం చేసినట్లు తెలుస్తోంది. ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం ఆ వివరాలు ఇలా..

- వ్యాపార విస్తరణ కోసం గత 12 నెలల్లో వెంటనే తీర్చేస్తానని చెబుతూ (స్వల్పకాలిక) అప్పుడ ఇప్పుడ చాలానే రుణాలు సిద్ధార్థ తీసుకున్నారు. ఏడాదికాలంలో ఇవి ఏకు రెట్టు పెరిగి రూ.3,890 కోట్లకు చేరాయి. వీటిపై వడ్డీ చెల్లింపులు ఆయనకై మరింత ఒత్తిడిని పెంచాయి.
- పోసీ ఏమైనా దీర్ఘకాలిక రుణాలు పొందుతామంటే.. ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ సంక్షోభం ఉదంతం తర్వాత ఆయనకు అప్పు పుట్టడం కష్టమయ్యింది.
- అప్పులు దొరకకపోవడంతో స్థిరాస్తులు అమ్మేందుకు సిద్ధార్థ ప్రయత్నించారు. అయితే ఇది విఫలమైంది. ఈ లావాదేవీలు పూర్తి అయి ఉంటే ఆయన ఆర్థిక పరిస్థితి కాస్త యినా కోలుకునేది.
- నిధుల సమస్య నుంచి ఎలాగైనా బయటపడాలనే ఉద్దేశంతో అధ్యయనమైన రోజు ముందు వరకు ఒక ప్రముఖ రుణ సంస్థ నుంచి దాదాపు రూ.1,000 కోట్ల రుణాన్ని పొందేందుకు సిద్ధార్థ చాలానే ప్రయత్నించారు. ఆ ప్రయత్నమూ విఫలమవడంతో ఆయన మరింత ఒత్తిడిలోపడ్డారు. కనీసం ఈ రుణం వచ్చినా.. ఆయన ఆర్థిక పరిస్థితి మరింత మెరుగయ్యేదే.
- అప్పుటికైనా రుణాల భారాన్ని తగ్గించుకునేందుకు మైండ్‌ట్రీలో 20 శాత వాటా అమ్మేశారు. ఈ లావాదేవీ ద్వారా రూ.3,200 కోట్లు వచ్చినప్పటికీ.. పన్నులు, ఇతరత్రా వ్యయాలు పోగా నికరంగా రూ.2,100 కోట్లు మిగిలాయి. ఈ డబ్బులతో ఆ మేరకు రుణ భారం తగ్గింది.
- మైండ్‌ట్రీ తర్వాత మరికొన్నింటిని విక్రయించేందుకు సిద్ధార్థ ప్రయత్నించారు. బెంగళూరులో 120 ఏకరాల్లో విస్తరించి ఉన్న గ్లోబల్ టెక్ విలేజ్‌ను అమ్మకానికి పెట్టారు. దీనిని రూ.2,800 కోట్లకు విక్రయించే ప్రక్రియ ప్రస్తుతం నడుస్తోంది. ఫ్లాక్‌స్టోన్, సారాంష్ రియా సత్వా లాంటి సంస్థలు దీనిని కొనేందుకు రేసులో ఉన్నాయి. ఇవే కాకుండా కేఫే కాఫీ డేలో మెజార్టీ వాటాను విక్రయించేందుకు కోకాకోలా సంస్థతో సంప్రదింపులు కూడా నడిచాయి.

అయితే ఈ రెండు లావాదేవీల ప్రక్రియలపై ఏకకాలంలో పనిచేయాల్సి రావడంతో ఆయన ఎప్పుడూ ఏదో పరధ్యానంలోనే ఉండేవారు. ఈ రెండు లావాదేవీలు పూర్తయి ఉంటే పరిస్థితి ఇంత దూరం వరకు వచ్చేది కాదేమో.

కేఫే కాఫీ డే యజమాని వీజీ సిద్ధార్థ మరణం కనీసం మరో దశాబ్దం పాటు మాట్లాడుకునేలా చేసింది. నేత్రావతి నదిలో బయట పడిన ఆయన మృతదేహం చాలా ప్రశ్నలను సంధించేలా చేసింది. భారత్‌లో ఆ స్థాయి వ్యక్తికి అలాంటి పరిస్థితులు ఎదురుకావడం తక్కువే అయినా.. అంతర్జాతీయ స్థాయిలో అయితే జటాంటి సంఘటనలు చాలానే ఉన్నాయి. పై స్థాయి వ్యక్తులకూ ఒత్తిడి ఉంటుందని అవి నిరూపించాయి.

ఇక కంపెనీని శాసించే స్థాయిలో ఉన్న వారు.. స్వయంగా తమ మరణ శాసనాలు రాసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇది జరుగుతోంది. ఉదాహరణకు ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా సీఓఓ రెండేళ్ల కిందట తన ఐటి పైసుంచి దూకి ప్రాణం తీసుకున్నారు. తను స్థాపించిన మెసెంజింగ్ యాప్ విజయ వంతం కాకపోవడంతో 2016 ఏప్రిల్‌లో కేకేంగ్‌డమ్ ఐట్ సీఈఓ, వ్యవస్థాపకుడు నైట్లోజన్ వాయువును పీల్చి తనువు చాలించారు. భారత సంతతికి చెందిన బ్రిటన్ వ్యాపారి సుగాత్ పాల్ తనయుడు అంగద్‌పాల్ 2015లో తన పెంట్ హౌస్ నుంచి దూకి చనిపోయారు. కపారో ఇంటర్నెట్స్ సీఈఓ అయిన అంగద్ కంపెనీ కష్టాల్లో పడడంతో మరణం దారి పట్టారు. బూరిస్ ఇన్స్ రెన్స్ సీఎఫ్ఓ పియర్ ఫాబర్ 2013లో బలవన్మరణానికి పాల్పడ్డారు. అదే కంపెనీ మాజీ సీఓఓ మార్టిన్ సెన్ కూడా 2016లో తనకు తానుగా చనిపోయారు. ఇక వాల్‌స్ట్రీట్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ ఆత్మహత్యల గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. అంతెందుకు 2008 సంక్షోభం తర్వాత భారత్‌లోనూ పలువురు స్టాక్ బ్రోకరు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషయం గుర్తుండే ఉంటుంది.

వీరంతా కూడా నగరాల్లోనే నివసిస్తున్నారు. అలాంటి ఆలోచనలు వచ్చిన వుడు వైద్య సహాయం మాత్రం తీసుకోకుండానే తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. వారు అలా ప్రవర్తించడానికి కారణాలేమిటన్నది మానసిక నిపుణులు వివరిస్తున్నారు.

ఇవీ కారణాలు..

- **అంత త్వరగా ఒప్పుకోరు**

ఆత్మహత్య వెనక కారణాలు చాలా సంక్లిష్టంగా ఉంటాయి. అవి వ్యక్తిగతం కావొచ్చు. వృత్తిగతం కావొచ్చు. పై స్థాయిలో ఉన్నవారు తమకు సమస్య ఉందని అంత త్వరగా ఒప్పుకోరు. గుండెకు సంబంధమైన వ్యాధులు వస్తే ఎంత ప్రమాదకరమో.. చిత్తిత్ చేయని ఒత్తిడి కూడా అంతే ప్రమాదం.

- **ప్రతీ వేగమే**

ఇప్పటి తరం ప్రతిదీ చాలా వేగంగా జరగాలనుకుంటారు. ఓటమిని ఒప్పుకోవడం లేదు. వేతనం కానీ, పదోన్నతి కానీ లేదా వృత్తిలో ఏదైనా ప్రతికూల వ్యాఖ్యలు కానీ.. అంతత్రీవత తరంతో పోలిస్తే చాలా సున్నితంగా తీసుకుంటున్నారు.

- **వయసు తక్కువ.. భారం ఎక్కువ**

గతంతో పోలిస్తే ఇప్పటి సీఓఓల వయసు తక్కువగా ఉంటోంది. 2000 ఏడాది తర్వాత కంపెనీలను స్థాపించిన వారి వయసు సగటున 36గా ఉంటోంది. అంతత్రీవత ఆ సగటు వయసు 39గా ఉంది. వీరంతా పెద్ద స్థాయి హోదాలను చాలా తక్కువ వయసులో పొందుతున్నారు. కానీ ఒక కార్పొరేట్ నాయకత్వ హోదాలో ఉన్నపుడు ఎదురయ్యే సెచ్చుతగ్గులకు అంతగా సిద్ధపడి ఉండడం లేదు.

- **పంచుకోవడం లేదు**

వని ప్రపంచంలో జరిగే కొన్ని సంఘటనలు, ఒత్తిళ్లను స్నేహితులతో, కుటుంబ సభ్యులతో పంచుకోవడానికి పై స్థాయిలో ఉన్న చాలా మంది వివిధ కారణాల వల్ల వెనకడుగు వేస్తున్నారు. పై స్థాయికి వెళ్లినవారంత ఒక విధమైన ధోరణితో ఉంటారు. తమతో పోలిస్తే మిగతా వారంతా చిన్నగా కనిపించడంతో వారితో ఆ బాధలను పంచుకోవడానికి ఇష్టపడరు. ఇక సమాన స్థాయిలో లేదా పై స్థాయిలో ఉన్నవారితో పంచుకుందామంటే.. తన స్థానానికి ఏదైనా ఎసరు కలగుతుందేమోనన్న ఆనుమానం.

పరిష్కారం ఏమిటంటే..

- **కుటుంబమే అండగా ఉండాలి**

ఈ తరహా ఒత్తిళ్ల వచ్చినపుడు వారికి కుటుంబం నుంచి తోటుత మద్దతు లభించడం చాలా కీలకమని మానసిక విశ్లేషకులు అంటున్నారు. చాలా మంది విజయవంతమైన సీఓఓ్‌లకు బయటి ప్రపంచం నుంచి తక్కువ సమస్యలే ఉంటాయి. కానీ.. కుటుంబ బంధాలను నెరపడంలో చాలా బలహీనంగా ఉంటారు. బయట ప్రపంచంలో సమస్యలు వచ్చినపుడు.. కుటుంబంతో చెప్పుకోవడానికి ఆ పలచటి బంధాలు ఉపయోగపడవు. ఎవరితోనూ చెప్పుకోలేక ఆత్మహత్యల వైపు అడుగులు వేస్తుంటారు. కాబట్టి వొక్షాపిక పారిశ్రామికవేత్తలైనా.. స్టాక్ బ్రోకర్లయినా.. సీఈఓలైనా.. కుటుంబ బంధాలను చాలా బలంగా ఉంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

- **అవసరమైతే చదే వదులుకోవాలి**

పిఓ్‌ కోసం సీఈఓ మహ్మమద్ ఎల్ ఎరియన్ తన ఉద్యోగానికి 2014లో రాజీనామా చేశారు. ఎందుకో తెలుసా.. తన పదేళ్ల కూతురు తన జీవితంలో తన తండ్రి కోల్పోయిన 22 మదుర క్షణాలను జాబితాగా చేసి ఆయన ముందు పెట్టింది. దీంతో ఆ పెట్టె బదులు నిధి సంస్థకు దూరంగా జరిగి.. కుటుంబానికి దగ్గరయ్యారు.

- **డాక్టరును కలవాలి**

చిన్న పొమునైనా.. పెద్ద కర్రతో కొట్టాలి. లేదంటే అది పెరిగి పెద్దవి కర్రతో కొట్టినా దాని విధంగా మారుతుంది. ఒత్తిడి సమస్యను అలా వదిలేయకుండా, స్థాయిని చూసుకోకుండా, హోదాను మరచి డాక్టర దగ్గరకు వెళ్లడం చాలా ఉత్తమమని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.

- ఈనాడు వాణిజ్య విభాగం



సైనిక బాధ్యతల్లో

దేశం కోసం ఆడతా!

శ్రీనగర్: టీమ్‌ఇండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోని సైన్యంలో బాధ్యతలు చేపట్టాడు. గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్న అతను దక్షిణ కశ్మీర్‌లోని సైనిక బృందాలతో బుధవారం కలిశాడు. మిగతా సైనికులాగే అతను పారాట్రూపింగ్, గార్డ్ విధులను నిర్వర్తించనున్నాడు. ఈ నెల 15 వరకు అతను 106 టీఏ బెటాలియన్ (పారా)తో కలిసి బాధ్యతలు నిర్వర్తిస్తాడని అధికారులు తెలిపారు. "లెఫ్టినెంట్ కల్నల్ ధోని సైనిక శిబిరంలో చేరాడు" అని ఓ అధికారి పేర్కొన్నారు.

ముంబయి: కోహ్లితో రోహిత్ విభేదాల గురించి రెండు మూడు వారాలుగా గట్టిగా చర్చ సాగుతోంది. అయితే తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవంటూ రెండు రోజుల కిందట వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ కోసం అమెరికా బయల్దేరే ముందు కోహ్లి విలేకరుల సమావేశంలో స్పష్టం చేశాడు. ఈ విషయమై రోహిత్ ఏమంటాడన్నది ఆసక్తికరం. అయితే అతను దీనిపై ఏం స్పందించలేదు గానీ.. ట్విటర్లో పెద్దిన సందేశం చర్చనీయాంశంగా మారింది. పెవిలియన్ నుంచి మైదానంలోకి వెళ్తున్న ఫొటోను షేర్ చేసిన రోహిత్.. "నేను ప్రతి సారీ కేవలం జట్టు కోసం కాదు.. దేశం కోసం బరిలోకి దిగుతాను" అనే వ్యాఖ్య జోడించాడు. వెస్టిండీస్ పర్యటనలో భాగంగా భారత్ మొదట 3 టీ20లు సిరీస్ ఆడనుంది. తొలి రెండు మ్యాచ్‌లకు ఫ్లోరిడా (అమెరికా) ఆతిథ్యమివ్వనుంది. శనివారం తొలి మ్యాచ్ జరగనుంది.

సాత్విక్ జోడీ సంచలనం

సైనా, శ్రీకాంత్ శుభారంభం

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, అశ్విని పొన్నప్ప జోడీ సంచలనం సృష్టించింది. తొలి పోరులో రియో ఒలింపిక్స్ రజత పతక విజేత జంటను చిత్తుచేసింది. బుధవారం జరిగిన తొలి రౌండ్లో సాత్విక్-అశ్విని జోడీ 21-18, 18-21, 21-17తో చాంగ్ పెంగ్- యూ యింగ్ (మలేసియా) జంటపై విజయం సాధించింది. మరోవైపు స్టార్ క్రీడాకారులు సైనా నెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఏడో సీడ్ సైనా 21-17, 21-19తో పీతయాపోర్న్ చైవాన్ (థాయ్‌లాండ్)పై గెలిచింది. సాయి ఉత్తేజితారావు 17-21, 7-21తో చెన్ సావో (చైనా) చేతిలో పరాజయం చవిచూసింది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో నాలుగో సీడ్ శ్రీకాంత్ 21-13, 17-21, 21-19తో లెక్ యెంగ్ (చైనా)పై నెగ్గాడు. సాయిప్రణీత్ 17-21, 21-17, 21-15తో కాంటాఫాన్ (థాయ్‌లాండ్)పై, ప్రణయ్ 21-16, 22-20తో చాంగ్ వింగ్ (హాంకాంగ్)పై, కశ్యప్ 18-21, 21-8, 21-14తో జిల్బర్‌మన్ (ఇజ్రాయెల్)పై విజయం సాధించారు. శుభంకర్ డేవ్‌కు వాకోవర్ లభించగా.. సౌరభ్‌వర్మ 21-23, 21-19, 5-21తో సునెయామా (జపాన్) చేతిలో ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్లో ప్రణవ్‌చోప్రా- సిక్కిరెడ్డి 21-16, 21-13తో కోహ్ గోండీ- అయానె కురిహర (జపాన్)పై గెలిచారు.

సింధు 5.. సైనా 8 : బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు 5వ.. సైనా నెహ్వాల్ 8వ స్థానాల్లో కొనసాగుతున్నారు. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 10వ, సమీర్‌వర్మ 13వ, సాయిప్రణీత్ 20వ ర్యాంకుల్లో ఉన్నారు.

ఇక యాషెస్ మజా!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నేడే ఆరంభం

ICC WORLD TEST CHAMPIONSHIP

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్
ఆరంభం: 2019 ఆగస్టు 1 (బర్మింగ్‌హామ్)
ముగింపు: 2021 జూన్ 10-14 (లార్డ్స్)

ఎన్ని జట్ల మధ్య: 9

★ 2018 మార్చి 31 నాటికి తొలి తొమ్మిది స్థానాల్లో నిలిచిన జట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత పొందాయి. టెస్టు హోదా గల జింబాబ్వే, అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ మినహా అన్ని జట్లు పోటీలో ఉన్నాయి.

పోటీ: రెండేళ్ల కాలంలో అన్ని జట్లు కలిసి 27 సిరీస్‌లు, 72 టెస్టులు ఆడతాయి. ప్రతి జట్టు ఇంట, బయట కనీసం మూడు సిరీస్‌ల్లో పోటీపడుతుంది.

ఫైనల్: పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు 2021 జూన్‌లో జరిగే ఫైటల్ పోరులో తలపడతాయి.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్. ఏన్నేళ్ల ప్రణాళికో..! ఎప్పుడో 2013లో ఆరంభమవ్వాల్సింది. 2017లో మొదలవుతుందనుకుంటే అనుకోని కారణాలతో అప్పుడూ వాయిదా పడింది. ఎట్టకేలకు ఈ మెగా ఛాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధమైంది. బర్మింగ్‌హామ్ వేదికగా గురువారం ఆరంభమయ్యే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌తో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు తెరలేవనుంది.

- ప్రతిష్టాత్మక సిరీస్‌కు రంగం సిద్ధం
- నేటి నుంచే ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా పోరు

మధ్యాహ్నం 3.30 నుంచి సోనీనెట్‌వర్క్‌లో

బర్మింగ్‌హామ్

ప్రపంచ క్రికెట్ అత్యంత పోటాపోటీగా సాగే టెస్టు సమరం యాషెస్. దీన్ని కేవలం ఒక మ్యాచ్ లాగా కాకుండా ఒక యుద్ధంలా చూస్తారు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా అభిమానులు. ఏసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే తొలి సిరీస్ ఇదే కావడంతో యాషెస్‌కు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. నెలన్నర పాటు ప్రపంచకప్‌లో మునిగి తేలి కాస్త సేదదీరిన అభిమానుల్లో.. మళ్లీ పతాక స్థాయి క్రికెట్ మినీ దండలో ముంచెత్తడానికి యాషెస్ సమరం వచ్చేసింది. ఈ ప్రతిష్టాత్మక పోరుకు గురువారమే శ్రీకారం. బలమైన జట్లు.. ప్రపంచకప్ గెలిచిన ఉత్సాహం.. పైగా సిరీస్ జరుగుతోంది సొంతగడ్డపై.. ఇంగ్లండ్ ఆత్మవిశ్వాసం ఏ స్థాయిలో ఉంటుందో చెప్పేదేముంది! బాల్ టాంపరింగ్ సంక్షోభం నుంచి బయటపడి గత కొన్ని నెలల్లో చక్కటి విజయాలు సాధించిన ఊపు.. స్మిత్, వార్నర్‌ల పునరాగమనం.. అన్ని విభాగాల్లో టీకరంగా కనిపిస్తున్న జట్టు.. సిరీస్‌పై ఆస్ట్రేలియాకూ ఆశలు భారీగానే ఉన్నాయి. కాబట్టి సమవుజ్జీల పోరు హోరాహోరీగా సాగడం, అభిమానులకు కావాల్సినంత మజానివ్వడం ఖాయం.

బలాబలాలు, ఫామ్: ఏ రకంగా చూసినా రెండు జట్లూ సమవుజ్జీలుగా కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియాకు బ్యాటింగ్‌లో వార్నర్, స్మిత్, ఖవాజా, హెడ్ లాంటి ఆటగాళ్లుంటే.. ఇంగ్లండ్‌కు రూట్, బట్లర్, స్టోక్స్, బెయిర్‌స్టో ఉన్నారు. బౌలింగ్‌లో ఆస్ట్రేలియాకు స్టార్క్, కమ్మిన్స్, హేజిల్‌వుడ్, లైయన్ బలమైతే.. ఇంగ్లిష్ జట్టుకు అండర్సన్, బ్రాడ్, వోక్స్, మొయిన్ అలీ అండ ఉంది. చివరగా ఆడిన టెస్టు సిరీస్‌లో ఆస్ట్రేలియా.. శ్రీలంకను చిత్తు చేసింది. ఇంగ్లిష్ జట్టు తాజాగా.. ఐర్లాండ్‌పై నెగ్గింది. వన్డేల్లో ప్రపంచ కప్ గెలిచిన ఊపులో ఇంగ్లాండ్ ఉండగా.. ఆ బోర్డులో ఆస్ట్రేలియా కూడా సెమీస్ వరకు చక్కటి ప్రదర్శన చేసింది.

చరిత్ర: ఇప్పటిదాకా 70 యాషెస్ సిరీసులు జరిగితే 33 సార్లు ఆస్ట్రేలియా, 32 సార్లు ఇంగ్లండ్ విజయం సాధించాయి. ఐదు డ్రా అయ్యాయి. చివరగా 2017లో ఆస్ట్రేలియాలో జరిగిన సిరీస్‌లో ఆతిథ్య జట్టే నెగ్గింది.

పిచ్, వాతావరణం: ఎడ్జ్‌బాస్టన్‌లో కొన్ని రోజులుగా వర్షం కురుస్తోంది. మ్యాచ్‌కు కూడా అంతరాయం తప్పకపోవచ్చు. ప్రస్తుత వాతావరణం, పిచ్ పరిస్థితి ప్రకారం.. ఆట సారాంశమైతే ఆరంభంలో పేస్‌బౌలర్ల హవా సాగొచ్చు. వర్ష ప్రభావం లేదంటే మ్యాచ్ సాగేకొద్దీ పరిస్థితులు బ్యాట్స్‌మెన్‌కు అనుకూలంగా మారుతాయి.

ఇంగ్లండ్ తుది జట్టు: (అంచనా): వార్నర్, బాన్‌క్రాఫ్ట్, ఖవాజా, స్మిత్, హెడ్, వేడ్, లైయన్, పైన్ (కెప్టెన్, వికెట్‌కీపర్), కమిన్స్, పాటిన్సన్, హేజిల్‌వుడ్/సిడిల్.

వీళ్లు కీలకం

సొంతగడ్డపై యాషెస్ సిరీస్ చేజిక్కించుకోవాలనుకుంటున్న ఇంగ్లాండ్‌కు రూట్ ప్రధాన బలం. ప్రపంచకప్‌లో బ్యాట్స్‌మన్‌గా మెరుగైన ప్రదర్శన చేసిన అతను.. యాషెస్‌లో బ్యాట్స్‌మన్‌గా, కెప్టెన్‌గా సత్తా చాటి జట్టుకు ట్రోఫీ అందించి దిగ్గజాల సరసన చేరాలనుకుంటున్నాడు. జట్టుకు వన్నే ప్రపంచకప్‌ను అందించిన బెన్ స్టోక్స్ ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. వివాదం కారణంగా గత యాషెస్‌కు ఆతడు దూరమవడంతో అది జట్టు అవకాశాల్నే దెబ్బ తీసింది. ఇక ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ ఆత్మవిశ్వాసం తారస్థాయిలో ఉన్న ఆస్ట్రేలియా టెస్టు అనుభవం (148 మ్యాచ్‌లు) ఉన్న ఆటగాడు అందర్నీనే. ఇంగ్లండ్ జట్టులో చాలా మంది బౌలర్లున్నా.. ఆసీస్ బ్యాట్స్‌మెన్‌కు ప్రధాన ముప్పు అందర్నీనే నుంచే. మరోవైపు పదైనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో యాషెస్ గెలవాలని పట్టుదలగా ఉన్న ఆస్ట్రేలియా స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్‌లపై ఆధారపడుతోంది. బాల్ టాంపరింగ్ ఉదంతం తర్వాత వార్నర్ కని మామూలుగా లేదు. కెరీర్లో ఎన్నడూ లేనంత నిలకడగా ఆడుతున్నాడు. ఇంకా చూస్తే స్థాయిలో హామీ అందుకోని స్మిత్ తనేంటో చాటడానికి యాషెస్ కంటే మంచి వేదిక మరొకటి ఉండదు. బౌలింగ్‌లో కమిన్స్‌తో ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు.

"పరుగుగా పదహారు టెస్టులు గెలిచిన ఆస్ట్రేలియా జట్టు(1999-2001)కు నేను సారథిని. అదీ అద్భుత మనత. ఆ సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఉంటే బాగుండేది. 2001లో ప్రపంచ నం.1 టెస్టు జట్టు మాదే అని అంతా అనేవారు. కానీ అందుకు సాక్ష్యం లేదు. ఇప్పటిలా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఉండి.. మైనల్లో గెలిచివుంటే అదో మధుర జ్ఞాపకమయ్యేది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ టెస్టు క్రికెట్‌కు గొప్ప మేలు చేసింది.
– స్టీవ్ వా, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్

పింక్ పాంథర్స్ హ్యాట్రిక్

స్టీలర్స్‌పై విజయం

ముంబయి

ప్రొ కబడ్డీ ఏడో సీజన్‌లో జైపుర్ పింక్ పాంథర్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. అద్భుత ఆటతీరుతో దూసుకెళ్తోన్న ఆ జట్టు వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో జైపుర్ 37-21 తేడాతో హరియాణా స్టీలర్స్‌పై విజయం సాధించింది. ఆరంభంలో జైపుర్ దూకుడు ప్రదర్శించింది. దీపక్ హుడా మెరవడంతో తొలి మూడు నిమిషాలు ముగిసేసరికి 5-1తో జైపుర్ అధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత హరియాణా ఆటగాళ్లు ప్రతిదాడిచేయడంతో పోరు హోరాహోరీగా సాగింది. రెండు జట్లు ఆటగాళ్లు పాయింట్ల కోసం తీవ్రంగా పోటీపడటంతో ఆది పత్యం చేతులు మారుతూ వచ్చింది. తొలి అర్ధ భాగాన్ని జైపుర్ 13-8తో ముగించింది. విరామం ముగిసిన వెంటనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన జైపుర్ 17-8తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆదే జోరు కొనసాగించి మరో ఐదు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా హరియాణాను మరోసారి ఆలౌట్ చేసి 34-16తో విజయాన్ని ఖాయం చేసుకుంది. ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం లేకుండా చివరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. హరియాణా జట్టులో వినయ్ (6), సునీల్ (6) ఆకట్టుకున్నారు.

యూపీ బోణీ: పీకేఎల్ ఏడో సీజన్‌లో యూపీ యోధ బోణీ కొట్టింది. హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో యూపీ 27-23తో పటిష్ఠమైన యు ముంబాను ఓడించింది. ట్రెడింగ్‌లో మోను గోయత్ (6), సుమిత్ (6) మెరవడంతో యూపీ తొలి విజయాన్ని అందుకుంది. ముంబా తరపున రోహిత్ బలియాన్ (6), సురిందర్ సింగ్ (4) రాణించారు. మ్యాచ్ ఆరంభంలో రెండు జట్లు పోటాపోటీగా తలపడడంతో స్కోరు సమమవుతూ వచ్చాయి. ఆఖరి నిమిషాల్లో మోను సత్తాచాటి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

ప్రొ కబడ్డీలో ఈనాడు
గుజరాత్ × దిల్లీ
(రా. 7.30 నుంచి)
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం

మూడేళ్ల తర్వాత లంక 'క్లీన్‌స్వీప్'

కొలంబో: శ్రీలంక మూడేళ్ల తర్వాత ఓ వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను ఆ జట్టు 3-0తో సొంతం చేసుకుంది. బుధవారం మూడో వన్డేలో లంక 122 పరుగుల తేడాతో బంగ్లాను చిత్తు చేసింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఏంజెలో మాథ్యూస్ (87; 90 బంతుల్లో 8-4, 1-6)తో పాటు కుశల్ మెండిస్ (54), కరుణరత్నె (46), కుశల్ పెరీరా (42) రాణించడంతో మొదట లంక.. 8 వికెట్లకు 294 పరుగులు చేసింది. అనంతరం శనక (3/27), రజిత (2/17), కుమార (2/26)ల ధాటికి బంగ్లా 36 ఓవర్లలో 172 పరుగులకే కుప్పకూలింది. సౌమ్య సర్కార్ (69), తైజుల్ (39 నాటౌట్) మాత్రమే పోరాడారు. లంక చివరగా 2016లో ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌ను 2-0తో స్వీప్ చేసింది.

కోహ్లి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోం

కోల్‌కతా: కోచ్ ఎంపికలో కెప్టెన్ విరాట్ కోహ్లి సహా ఎవరి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోమని క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) సభ్యురాలు అన్షుమన్ గైక్వాడ్ తెలిపారు. "కోహ్లి సహా ఎవరేమన్నా మాకు ఆనవసరం. మహిళా జట్టు కోచ్ ఎంపిక సమయంలో పెద్దఎత్తున వివాదం చెలరేగింది. అయినా మేం పట్టించుకోలేదు. కోహ్లి, రవిశాస్త్రి ఏమైనా అనుకొండ్లు. కానీ మేం టీసీసీఐకి జవాబుదారీ. విలేకరుల సమావేశంలో తన ప్రాధాన్యత ఏంటని విరాట్‌ను అడిగారు. అతను రవిశాస్త్రి పేరు చెప్పాడు. అతడి అభిప్రాయంతో మాకు సంబంధం లేదు. మేం తటస్థంగా ఉంటాం" అని గైక్వాడ్ చెప్పాడు.

రవిశాస్త్రికి టామ్ మూడీ సవాల్!

దిల్లీ: భారత క్రికెట్ జట్టు కోచ్ పదవి కోసం పోటీ తక్కువేమీ ఉండేలా లేదు. ఇప్పటికే భారత మాజీ ఆటగాళ్లు, కోచింగ్ అనుభవం ఉన్న రాబిన్ సింగ్, లాల్‌సింగ్ రాజ్‌పుత్ కోచ్ పదవికి దరఖాస్తు చేశారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో పేరున్న వ్యక్తి రవిశాస్త్రికి పోటీ కాబోతున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ కోచ్‌గా గొప్ప పేరు సంపాదించిన టామ్ మూడీ నుంచి రవిశాస్త్రికి సవాల్ తప్పదని అంచనా. న్యూజిలాండ్ మాజీ కోచ్ మైక్ హెసన్, శ్రీలంక దిగ్గజ ఆటగాడు మహేల జయవర్ధనె సైతం భారత ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేయడం గమనార్హం. కోచ్ పదవులకు దరఖాస్తుల గడువు ఇప్పటికే ముగిసింది. జులైడేవ్, గైక్వాడ్, శాంత రంగస్వామిలతో కూడిన కమిటీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

ఇప్పటికీ ధోనీనే అత్యుత్తమం

దిల్లీ: పరిమిత ఓవర్ల క్రికెట్ టీమ్‌ఇండియా తరపున ఇప్పటికీ ధోనీనే అత్యుత్తమ వికెట్ కీపర్ అని సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నాడు. "నిలకడతో, నిబద్ధత, సమగ్రత, గొప్పతన ఉన్నప్పుడే సెలెక్షన్ కమిటీకి మంచి పేరొస్తుంది. ప్రస్తుత కమిటీ మాదికి నూరుశాతం ఈ నాలుగు సూత్రాల్ని పాటించింది. సెలెక్షన్ కమిటీకి దూరదృష్టి లేకుంటే బుమ్రా టెస్టు క్రికెట్ ఆడేవాడా? టీ20 ఫార్మాటే పనికొస్తాడని భావించిన హార్దిక్ పాండ్య మూడు ఫార్మాట్లలో టీమ్‌ఇండియాకు ఆడేవాడా అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలర్లున్నా కుల్‌దీప్ యాదవ్, చాహల్‌లను పరిమిత ఓవర్ల జట్టుకు ఎంపిక చేసిన మనత మాదే. పరిమిత ఓవర్ల క్రికెట్లో ఇప్పటికీ అత్యుత్తమ వికెట్ కీపర్ ధోనీనే. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇక రిషభ్ పంత్‌కు వీలైనన్ని ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించాం" అని ఎమ్మెస్కే తెలిపాడు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Aluginoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00